# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

**విలేకరులు కావలెను**

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక 10, | పేజీలు -12 | శనివారం - 08 - నవంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## ఈ ఏడాది తిరుమల వైకుంఠ ద్వార దర్శనంపై టీటీడీ ప్రకటన



- తిరుమలలో డిసెంబర్ 30 నుంచి వైకుంఠ ద్వార దర్శనం
- అంగ ప్రదక్షిణ టోకెన్ల జారీలో డిప్ విధానం రద్దు
- వచ్చే ఫిబ్రవరి నుంచి ఆన్‌లైన్‌లో అంగ ప్రదక్షిణ టోకెన్లు
- దర్శన టోకెన్ల విధానంపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ
- శ్రీవాణి నిధులతో 5 వేల భజన మందిరాల నిర్మాణం
- నవంబర్ 17 నుంచి తిరుచానూరు పద్మావతి అమ్మవారి

## రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలో వీధికుక్కలు ఉండకూడదు: సుప్రీంకోర్టు



పెరుగుతున్న కుక్కకాటు ఘటనలపై సుప్రీంకోర్టు ఆందోళన

వీధికుక్కలను పట్టుకునేందుకు జాయింట్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశం

జాతీయ, రాష్ట్ర రహదారుల నుంచి పశువులను తొలగించాలన్న సుప్రీం

## అత్యంత కీలకం, మీదే బాధ్యత - తేల్చేసిన రేవంత్..!!

### మూడు రోజుల ప్రచారం.. గెలుపు వ్యూహాల పైన దిశా నిర్దేశం

- ప్రతి ఓటరును నేరుగా కలవాలని, ఈ మూడు రోజులు పూర్తిగా క్షేత్ర స్థాయిలో పని చేయాలి
- తర్వాత ఒక్కో మంత్రితో విడివిడిగా కూడా మాట్లాడారు
- దుష్ప్రచారాలను సమర్థంగా తిప్పికొట్టే వ్యూహ, ప్రతి వ్యూహాల గురించి చర్చించారు.
- డివిజన్లు, పోలింగ్ బూత్‌ల వారీగా సర్వే నివేదిక ను ముఖ్యమంత్రులకు మంత్రులకు అందజేశారు
- ప్రచార గడువు ఈ నెల 9తో ముగియనుండటంతో ఈ మూడు రోజులు అత్యంత కీలకమని సీఎం



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఉత్కంఠ పెంచుతోంది. మరో మూడు రోజుల్లో ప్రచారం ముగియనుంది. మూడు ప్రధాన పార్టీల మధ్య హోరా హోరీ పోరు సాగుతోంది. ఇక్కడ గెలుపు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న పార్టీలు.. కొత్త వ్యూహాలతో బరిలోకి దిగుతున్నాయి. సీఎం రేవంత్ ఈ ఎన్నికను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు.

## కేంద్రమంత్రికి మళ్ళీ షాక్.. మళ్ళీ మీటింగ్ అనుమతి నిరాకరణ!



బండి సంజయ్ సభలకు అనుమతి ఇవ్వని పోలీసులు

రహమత్ నగర్ సభకు బండి సంజయ్ కు అనుమతి నిరాకరణ

పోలీసుల తీరుపై బండి సంజయ్ మండిపాటు

కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమన్న కేంద్రమంత్రి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు అన్ని ప్రధాన పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారటంతో అందరూ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.

## వీళ్లేం సెలబ్రిటీలు? : రైనా, శిఖర్ ధావన్‌లపై సజ్జనార్ తీవ్ర ఆగ్రహం



- క్రికెటర్లకు చెందిన రూ.11 కోట్ల ఆస్తులను జప్తు చేసిన ఈడీ
- ఇందుకు సంబంధించిన పేపర్ క్లిప్పింగ్‌ను సామాజిక మాధ్యమంలో పంచుకున్న సజ్జనార్
- అభిమానాన్ని సొమ్ము చేసుకునే వీళ్లు ఆదర్శనీయమైన ఆటగాళ్లు ఎలా అవుతారని ప్రశ్న

ప్రముఖ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌పై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అసహనం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో వీరికి చెందిన రూ. 11 కోట్ల ఆస్తులను మిగతా..2లో

## అత్యంత శక్తిమంతమైన క్షిపణిని పరీక్షించిన అమెరికా..



- ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేసే శక్తి తమకుందన్న ట్రంప్
- అత్యంత శక్తిమంతమైన మినిట్‌మ్యాన్-3 క్షిపణిని పరీక్షించిన అమెరికా
- రష్యా, చైనాల అణు కార్యకలాపాల నేపథ్యంలో ట్రంప్ ఆదేశాలతో ప్రయోగం
- ఈ ప్రయోగం ప్రచ్ఛన్నయుద్ధ కాలం నాటి అణు పోటీని గుర్తుచేస్తోందంటున్న నిపుణులు

అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ, అమెరికా తన అణు సామర్థ్యాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. కాలిఫోర్నియాలోని వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి నవంబర్ 5న 'మినిట్‌మ్యాన్-3' అనే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. మిగతా..2లో

## వందేమాతరం ఒక మంత్రం.. తరతరాలకు స్ఫూర్తి: ప్రధాని మోదీ

- వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలను ప్రారంభించిన ప్రధాని మోదీ
- ఈ సందర్భంగా స్మారక నాణెం, పోస్టల్ స్టాంపును ఆవిష్కరించిన ప్రధాని
- వందేమాతరం దేశ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని వ్యాఖ్య
- దేశవ్యాప్తంగా ఏడాది పాటు కొనసాగనున్న వేడుకలు
- పౌరులు తమ గళంతో వందేమాతరం పాడి పంపేందుకు డిజిటల్ పోర్టల్ ప్రారంభం




భారత జాతీయ గీతం 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏడాది పాటు జరిగే ఉత్సవాలను ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు ఘనంగా ప్రారంభించారు. ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన వందేమాతరం స్మారక నాణెం, మిగతా..2లో

## 8 నెలల క్రితం ఏనుగు దాడి నుంచి తప్పించుకున్నాడు.. ఇప్పుడు పులికి చిక్కాడు!



కర్ణాటక మైసూరు జిల్లాలో పులి దాడిలో రైతు మృతి

పొలానికి వెళుతుండగా దాడి.. మృతదేహంలోని కొన్ని భాగాలను తిన్న పులి

ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో ఇది మూడో మరణం

8 నెలల క్రితం ఏనుగు దాడి నుంచి తప్పించుకున్న బాధితుడు

అధికారుల నిర్లక్ష్యంపై తీవ్రంగా ఆగ్రహిస్తున్న స్థానికులు

కర్ణాటకలోని మైసూరు జిల్లాలో మరో దారుణం చోటుచేసుకుంది. అటవీ ప్రాంతంలో పులి దాడి చేయడంతో ఓ రైతు ప్రాణాలు కోల్పోయాడు. శుక్రవారం జరిగిన ఈ ఘటనతో మిగతా..2లో



## జై షా జోక్యంతో... ప్రతీక రావల్ కు అందిన వరల్డ్ కప్ విన్నర్ మెడల్

- భారత క్రికెటర్ ప్రతీక రావల్‌కు 2025 వన్డే ప్రపంచకప్ పతకం
- గాయం కారణంగా ఫైనల్ మ్యాచ్‌కు దూరమైన ప్రతీక
- ఐసీసీ నిబంధనల ప్రకారం ఫైనల్ స్క్వాడ్‌కు మాత్రమే పతకాలు
- ఐసీసీ ఛైర్మన్ జై షా ప్రత్యేక చొరవతో అదనపు పతకం
- టోర్నీలో భారత్ తరపున రెండో టాప్ స్కోరర్‌గా నిలిచిన ప్రతీక
- ప్రపంచకప్ గెలిచిన అనుభూతి మాటల్లో చెప్పలేనిదన్న క్రికెటర్

## శ్రీచరణికి ఏపీ సర్కార్ భారీ నజరానా... రూ. 2.5 కోట్లు, గ్రూప్-1 ఉద్యోగం



వివరాలు 2లో..

**మహిళల ప్రపంచకప్ విజేత శ్రీచరణిపై ఏపీ ప్రభుత్వం వరాల జల్లు**

**రూ. 2.5 కోట్ల నగదు, గ్రూప్-1 ఉద్యోగం, కడపలో ఇంటి స్థలం ప్రకటన**

**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌తో భేటీ అయిన శ్రీచరణి, మిథాలీ రాజ్**

**గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన మంత్రులు, ఏసీఏ పెద్దలు**

**నేడు కడపలో శ్రీచరణికి ఘన సన్మానం.. భారీ ర్యాలీకి ఏర్పాట్లు**

మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శనతో టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించిన తెలుగమ్మాయి, క్రికెటర్ శ్రీచరణిపై ఏపీ ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. ఆమెకు రూ. 2.5 కోట్ల నగదు బహుమతి, గ్రూప్-1 స్థాయి ప్రభుత్వ ఉద్యోగం, సొంత జిల్లా కడపలో 1,000 చదరపు గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తున్నట్లు ప్రకటించింది.

# అమరావతికి మైక్రోసాఫ్ట్..

### రూ.1,772 కోట్ల భారీ పెట్టుబడితో క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రం

- అమరావతి క్వాంటమ్ వ్యాలీలో 1,200 క్యూబిట్ కంప్యూటర్ ఏర్పాటుకు ప్రతిపాదన
- ఈ ప్రాజెక్టు కోసం 50 ఎకరాలు కేటాయించిన సీఆర్‌డీఏ
- ఇప్పటికే ఐబీఎం, ఫుజిట్సు వంటి సంస్థలు క్వాంటమ్ కేంద్రాల ఏర్పాటుకు సిద్ధం
- భారత్‌లో తొలి క్వాంటమ్ వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ ప్రణాళిక
- 2029 నాటికి ఈ రంగంలో బిలియన్ డాలర్ల పెట్టుబడులే లక్ష్యం




ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీ రంగం కొత్త శిఖరాలకు చేరనుంది. ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు శ్రీకారం చుట్టింది. ఏకంగా రూ. 1,772.08 కోట్ల విలువైన పెట్టుబడితో అమరావతిలో అత్యాధునిక క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించింది.

## సీబీఐ కోర్టులో జగన్ పిటిషన్..! డెడ్ లైన్ దగ్గరపడుతున్న వేళ..!



ఈనెల 14న వ్యక్తిగతంగా హాజరు కావాలని సీబీఐ కోర్టు గతంలో ఆదేశించింది

ఈ లోపే తనకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ జగన్ కోర్టులో పిటిషన్ దాఖలు

సీబీఐ కోర్టుకు తాను హాజరు కావాలంటే అధికార యంత్రాంగం ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది

మరోవైపు కోర్టు వీడియో కాన్ఫరెన్స్ కు అనుమతి ఇచ్చినా హాజరయ్యేందుకు సిద్ధంగా

ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ హైదరాబాద్ సీబీఐ కోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేశారు. అక్రమాస్తుల కేసులో విచారణ ఎదు ర్కొంటున్న ఆయన్ను మిగతా..2లో

## ఈ ఏడాది తిరుమల వైకుంఠ ద్వార దర్శనంపై టీటీడీ ప్రకటన

శ్రీవారి భక్తులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే వైకుంఠ ద్వార దర్శనం తేదీలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రకటించింది. ఈ ఏడాది డిసెంబర్ 30వ తేదీ నుంచి 2026 జనవరి 8వ తేదీ వరకు పది రోజుల పాటు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించనున్నట్లు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ వెల్లడించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో శుక్రవారం జరిగిన 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. దర్శనానికి సంబంధించిన ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ టోకెన్ల జారీ విధివిధానాలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.భక్తుల సౌకర్యార్థం అంగ ప్రదక్షిణ టోకెన్ల జారీ విధానంలోనూ కీలక మార్పు చేసినట్లు ఈవో ప్రకటించారు. ఇప్పటివరకు అమలులో ఉన్న డిప్ విధానాన్ని రద్దు చేసి, 'ముందు వచ్చిన వారికి ముందు' ప్రాతిపదికన టోకెన్లు కేటాయించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కొత్త విధానం వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి ఆన్‌లైన్ ద్వారా అమల్లోకి వస్తుందని ఆయన వివరించారు. భక్తుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు శ్రీవాణి, ఇతర దర్శన టోకెన్ల జారీ విధానాన్ని సమీక్షించేందుకు టీటీడీ బోర్డు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిందని అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. ఈ కమిటీ సమర్పించే నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు.

### ఇతర కీలక నిర్ణయాలు

తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి కార్తిక బ్రహ్మోత్సవాలను నవంబర్ 17 నుంచి 25వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఈవో ప్రకటించారు. మరోవైపు, శ్రీవాణి ట్రస్టుకు అందిన రూ.750 కోట్ల నిధులతో రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో 5 వేల భజన మందిరాలను నిర్మించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా, అమరావతి రాజధాని పరిధిలోని వెంకటపాలెంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రాకారం, కల్యాణ మండపం, రాజగోపురం వంటి అభివృద్ధి పనులను ఈ నెల 27న ప్రారంభించనున్నట్లు తెలిపారు. తిరుమల అటవీ ప్రాంతంలో జీవ వైవిధ్యాన్ని కాపాడి, పచ్చదనాన్ని పెంచేందుకు పదేళ్ల ప్రణాళికను బోర్డు సిద్ధం చేసిందని పేర్కొన్నారు. టీటీడీ పరిధిలోని అన్ని ఆలయాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా అన్నప్రసాదాలు అందేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని ఈవో అనిల్ కుమార్ సింఘాల్ వివరించారు.

## రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలో వీధికుక్కలు ఉండకూడదు: సుప్రీంకోర్టు

దేశవ్యాప్తంగా వీధికుక్కలు, రహదారులపై తిరిగే పశువుల నియంత్రణపై సుప్రీంకోర్టు తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఆసుపత్రులు వంటి ప్రజా ప్రాంగణాల్లో కుక్కకాటు ఘటనలు ఆందోళనకరంగా పెరుగుతున్నాయని పేర్కొంటూ, ఆయా ప్రాంతాలను వీధికుక్కల రహితంగా మార్చాలని అధికారులను ఆదేశించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై విచారణ చేపట్టింది. సంస్థాగత ప్రాంతాల్లో కుక్కకాటు కేసులు పెరిగిపోతుండటాన్ని తీవ్రంగా పరిగణించింది. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత అధికారులు సమన్వయంతో ఒక జాయింట్ డ్రైవ్ నిర్వహించి, ఈ ప్రాంతాల్లోని వీధికుక్కలను పట్టుకోవాలని స్పష్టం చేసింది. అదేవిధంగా, జాతీయ, రాష్ట్ర రహదారులతో పాటు ఇతర రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న పశువుల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. తక్షణమే చర్యలు చేపట్టి, రోడ్లపై ఉన్న పశువులను పట్టుకుని, వాటిని షెల్టర్ హోమ్‌లకు తరలించాలని ఆదేశించింది. వాటికి అవసరమైన సంరక్షణ, వసతులు కల్పించాలని సూచించింది. ఈ ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వాలు, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) కచ్చితంగా అమలు చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## సీబీఐ కోర్టులో జగన్ పిటిషన్..! డెడ్ లైన్ దగ్గరపడుతున్న వేళ..!

మొదటి పేజి తరువాయి

ఈనెల 14న వ్యక్తిగతంగా హాజరు కావాలని సీబీఐ కోర్టు గతంలో ఆదేశించింది. దీంతో జగన్ సీబీఐ కోర్టులో హాజరుపై ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో జగన్ సీబీఐ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ ప్రాధాన్యం సంతరించుకుంది. దశాబ్దానికి పైగా సుదీర్ఘంగా సాగుతున్న జగన్ అక్రమాస్తుల కేసు విచారణపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక ఆదేశాలు ఇచ్చింది. విచారణలు త్వరగా పూర్తి చేసి తీర్పులు ఇవ్వాలని ట్రయల్ కోర్టుల్ని ఆదేశించింది. దీంతో హైదరాబాద్ సీబీఐ కోర్టు అక్రమాస్తుల కేసులో విచారణను వేగవంతం చేసింది. అయితే ఈ మధ్యే జగన్ యూరప్ టూర్ కు వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతి కోరారు. ఈ సమయంలో యూరప్ టూర్ నుంచి రాగానే ఈ నెల 14న వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలని జగన్ కు సీబీఐ కోర్టు ఆదేశాలు ఇచ్చింది. సీబీఐ కోర్టు ఆదేశాల నేపథ్యంలో జగన్ ఈ నెల 14న స్వయంగా విచారణకు హాజరు కావాల్సి ఉంది. ఈ లోపే తనకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ జగన్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ కోర్టుకు తాను హాజరు కావాలంటే అధికార యంత్రాంగం ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇది ప్రభుత్వ యంత్రాంగానికి భారమని తెలిపారు. కాబట్టి తప్పనిసరిగా విచారణకు హాజరుకోవాలని కోర్టు భావిస్తే మాత్రం హాజరయ్యేందుకు ఇబ్బంది లేదని జగన్ తెలిపారు. మరోవైపు కోర్టు వీడియో కాన్ఫరెన్స్ కు అనుమతి ఇచ్చినా హాజరయ్యేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే జగన్ అక్రమాస్తుల కేసులో విచారణ అంతకంతకూ ఆలస్యమవుతోంది. సీబీఐ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు ఇప్పటివరకూ తమ దర్యాప్తును పూర్తి చేయలేదు. ఈ కేసుల్లో నిందితులుగా ఉన్న వారు దాఖలు చేస్తున్న డిశ్చార్జ్ పిటిషన్లు ఇందుకు ఆటంకంగా మారాయని గతంలో దర్యాప్తు సంస్థలు సుప్రీంకోర్టుకు తెలిపాయి. అయితే ఇప్పటికీ అదే పరిస్థితి కొనసాగుతోంది. ఇలాంటి సమయంలో జగన్ కోర్టుకు హాజరైతే ఈ కేసులు ఓ కొలిక్కి వచ్చే అవకాశముందని భావిస్తున్నారు.

## వీళ్లేం సెలబ్రిటీలు? : రైనా, శిఖర్ ధావన్‌లపై సజ్జనార్ తీవ్ర ఆగ్రహం

మొదటి పేజి తరువాయి

ఈడీ జప్తు చేసింది. ఈ మేరకు వార్తా కథనాన్ని తన సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా పంచుకున్న సజ్జనార్, "వీళ్ళేం సెలబ్రిటీలు?" అంటూ వ్యాఖ్యానించారు. అభిమానాన్ని కూడా సొమ్ము చేసుకునే వీరు ఆదర్శనీయమైన ఆటగాళ్లు ఎలా అవుతారని ఆయన ప్రశ్నించారు.ఆన్‌లైన్ బెట్టింగ్ మహమ్మారికి బానిసలై ఎంతోమంది యువకులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని సజ్జనార్ ఆవేదన వ్యక్తం చేశారు. వేలాదిమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. సమాజాన్ని ఛిద్రం చేస్తోన్న బెట్టింగ్ భూతాన్ని ప్రోత్సహించిన ఈ క్రికెటర్లు కూడా బాధ్యులేనని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజానికి మేలు చేయడానికి, యువత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి సెలబ్రిటీలు మంచి మాటలు చెప్పాలని హితవు పలికారు. అభిమానించే వారిని తప్పుదోవ పట్టించి, వారి ప్రాణాలను తీయడానికి కారణం కావొద్దని సూచించారు.

## కేంద్రమంత్రికి మళ్ళీ షాక్.. మళ్ళీ మీటింగ్ అనుమతి నిరాకరణ!

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలోని అన్ని పార్టీల ముఖ్య నాయకులు జూబ్లీహిల్స్ లో ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. ఇక బీజేపీ నుండి లంకల దీపక్ రెడ్డి కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా కేంద్రమంత్రి బండి సంజయ్ కు మరో షాక్ తగిలింది. తెలంగాణ రాష్ట్ర పోలీసులు ఆయన సభలకు అనుమతులు నిరాకరించడంతో బండి సంజయ్ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిన్నటికి నిన్న బోరబండ సభకు అనుమతి లేదని బండి సంజయ్ ను అడ్డుకోవడానికి పోలీసులు ప్రయత్నించారు. అయినప్పటికీ బోరబండ సభ నిర్వహించిన బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి పైన మండిపడ్డారు. ఈ మీటింగ్ లో ఆయన చాలా ఆవేశపూరితంగా మాట్లాడారు. ముఖ్యంగా కాంగ్రెస్ ను, బీఆర్ఎస్ ను టార్గెట్ చేసి బండి సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇక తాజాగా నేడు రహమత్ నగర్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మీటింగ్ కు పోలీసులు అనుమతి నిరాకరించారు. రహమత్ నగర్ లో మీటింగ్ నిర్వహించుకోవడానికి మాజీమంత్రి కేటీఆర్ కు అనుమతి ఇచ్చిన పోలీసులు, కొద్దిసేపటి క్రితం బీజేపీ నేతలకు అనుమతి ఇవ్వడం లేదని సమాచారమిచ్చారు. దీంతో పోలీసులు తీరుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకున్నాక అనుమతి ఇవ్వడం లేదని ఇప్పుడు చెప్పడమేంటని మండిపడ్డారు. ఈనెల 4న అప్లై చేసుకుంటే.... ఇప్పటిదాకా నాన్చడం వెనుక మతలబు ఏమిటని ప్రశ్నించిన బండిసంజయ్ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే అంటూ విమర్శలు గుప్పించారు. అందుకే బీఆర్ఎస్ సభలకు పర్మిషన్ ఇస్తున్నారన్నారు. మా సభలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. బిజెపి సభలకు పర్మిషన్ ఇస్తే ఒక వర్గం ఓట్లు పోతాయని భయం కాంగ్రెస్ పార్టీకి పట్టుకుందని ఆయన విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు అన్ని గమనిస్తున్నారని, కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని బండి సంజయ్ అన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం: పైలట్‌ను నిందించలేం: సుప్రీంకోర్టు

అహ్మదాబాద్‌లో 260 మంది ప్రాణాలను బలిగొన్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనలో పైలట్-ఇన్-కమాండ్‌ను నిందించలేమని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ఘటనకు సంబంధించి పైలట్ తండ్రి దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం, కేంద్ర ప్రభుత్వం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ)లకు నోటీసులు జారీ చేసింది. ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానానికి పైలట్-ఇన్-కమాండ్‌గా పనిచేసిన సుమీత్ సబర్వాల్ ఈ ప్రమాదంలో మరణించారు. ఆయన తండ్రి పుష్కరాజ్ సబర్వాల్, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ (ఎఫ్ఐపీ) ఈ ఘటనపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ఏఏఐబీ) ఈ ఏడాది జులైలో విడుదల చేసిన ప్రాథమిక నివేదికను వారు తమ పిటిషన్‌లో సవాల్ చేశారు. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే రెండు ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచిపోయిందని ఏఏఐబీ తన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. రెండు ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు ఒకదాని తర్వాత ఒకటి వేగంగా "కటాఫ్" పొజిషన్‌లోకి వెళ్లాయని తెలిపింది. సుమారు 10 సెకన్ల తర్వాత స్విచ్‌లను తిరిగి ఆన్ చేసినప్పటికీ, అప్పటికే ఇంజిన్లు ఆగిపోయి (ఫ్లేమ్డ్ అవుట్) విమానం కుప్పకూలిందని నివేదికలో వివరించింది. అయితే, ఈ నివేదికతో విభేదిస్తూ పైలట్ తండ్రి, పైలట్ల సంఘం దాఖలు చేసిన పిటిషన్లను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు, పైలట్‌ను నిందించలేమని వ్యాఖ్యానిస్తూ కేంద్రం, డీజీసీఏల నుంచి వివరణ కోరింది. ఈ కేసులో తదుపరి విచారణ జరగనుంది.

## అమరావతికి మైక్రోసాఫ్ట్.. రూ.1,772 కోట్ల భారీ పెట్టుబడితో క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రం

మొదటి పేజి తరువాయి




ఈ పరిణామం అమరావతిని దేశంలోనే తొలి క్వాంటమ్ వ్యాలీగా నిలపాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఊతమిచ్చినట్లయింది. ఈ ప్రతిపాదనలో భాగంగా, అమరావతి క్వాంటమ్ వ్యాలీలో 1,200 క్యూబిట్ సామర్థ్యంతో (50 లాజికల్ క్యూబిట్స్) ఓ భారీ క్వాంటమ్ కంప్యూటర్‌ను మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం క్వాంటమ్ వ్యాలీ భవనానికి ఆనుకుని ఉన్న 4 వేల చదరపు అడుగుల ప్రత్యేక భవనాన్ని వినియోగించనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (%జ=ణూ%) ఇప్పటికే 50 ఎకరాల భూమిని కేటాయించింది. మైక్రోసాఫ్ట్ రాకతో అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు మరింత వేగం పుంజుకోనుంది. ఇప్పటికే మరో టెక్ దిగ్గజం ఐబీఎం 133 క్యూబిట్ సామర్థ్యంతో క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటుకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఐబీఎం సంస్థ టీసీఎస్, ఎల్%డ%టీలతో కలిసి దేశంలోనే మొట్టమొదటి ఫుల్ స్టాక్ క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్ ఏర్పాటుకు సహకారం అందిస్తోంది. మరోవైపు, జపాన్‌కు చెందిన ఫుజిట్సు కూడా 64 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌తో పాటు, ఒక ఫ్యాబ్రికేషన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించింది.

### ప్రభుత్వ దీర్ఘకాలిక ప్రణాళిక

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 'అమరావతి క్వాంటం వ్యాలీ డిక్లరేషన్'ను రూపొందించింది. దీని ద్వారా 2029 జనవరి 1 నాటికి ఈ రంగంలో 1 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. సిలికాన్ వ్యాలీ తరహాలో అత్యాధునిక ఆవిష్కరణల కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దడమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశం. ప్రభుత్వ ప్రకటన ప్రకారం, క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్ 2026 జనవరి 1 నాటికి కార్యకలాపాలు ప్రారంభించనుంది. భవిష్యత్తులో ఇక్కడ పరిశోధనల కోసం దశలవారీగా 90 లక్షల చదరపు అడుగుల మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. క్వాంటమ్ టెక్నాలజీ ప్రాముఖ్యతను గుర్తిస్తూ ఐక్యరాజ్యసమితి 2025ను 'అంతర్జాతీయ క్వాంటమ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంవత్సరం'గా ప్రకటించింది. రాబోయే రోజుల్లో ప్రపంచ గతిని మార్చే గేమ్-ఛేంజింగ్ టెక్నాలజీగా క్వాంటమ్ కంప్యూటింగ్ నిలుస్తుందని, 2030 నాటికి ఇది అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## అత్యంత శక్తిమంతమైన క్షిపణిని పరీక్షించిన అమెరికా..

మొదటి పేజి తరువాయి



ఇది కేవలం ఆయుధ వ్యవస్థల విశ్వసనీయతను అంచనా వేయడానికి చేపట్టిన రొటీన్ పరీక్ష అని అధికారులు ప్రకటించినప్పటికీ, దీని వెనుక బలమైన వ్యూహాత్మక కారణాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. యూఎస్ ఎయిర్ ఫోర్స్ గ్లోబల్ స్ట్రైక్ కమాండ్ ఈ ప్రయోగాన్ని ధ్రువీకరించింది. ఈ క్షిపణి సుమారు 7,500 కిలోమీటర్లు ప్రయాణించి, పసిఫిక్ మహాసముద్రంలోని మార్షల్ దీవుల సమీపంలో ఉన్న రోనాల్డ్ రీగన్ బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ టెస్ట్ సైట్‌లోని లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించిందని అధికారులు తెలిపారు. ఇది కేవలం వ్యవస్థల పనితీరు, వేగం, కచ్చితత్వాన్ని అంచనా వేయడానికి చేపట్టిన రొటీన్ పరీక్ష అని, ఇందులో ఎలాంటి అణు వార్‌హెడ్‌లు ఉపయోగించలేదని పెంటగాన్ స్పష్టం చేసింది.

### ట్రంప్ ఆదేశాలతోనే ఈ పరీక్ష

రష్యా, చైనా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలు నిర్వహిస్తున్నాయని, ఈ పోటీలో అమెరికా వెనుకబడకూడదన్న ఉద్దేశంతో అధ్యక్షుడు ట్రంప్ ఈ పరీక్షలకు ఆదేశించినట్లు తెలుస్తోంది. ఎలాంటి పేలుడు పదార్థాలతో కూడిన అణు పరీక్షలు నిర్వహించబోమని అమెరికా ఇంధన శాఖ స్పష్టం చేసినప్పటికీ, ఈ ప్రయోగం ప్రచ్ఛన్నయుద్ధ కాలం నాటి అణు పోటీని గుర్తుచేస్తోందని నిపుణులు అంటున్నారు.

### మినిట్‌మ్యాన్-3 ప్రత్యేకతలు:

మినిట్‌మ్యాన్-3 అమెరికా అమ్ములపొదిలో అత్యంత పురాతనమైన, భూమి నుంచి ప్రయోగించే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి. 1970ల నుంచి ఇది సేవలో ఉంది. నిమిషం వ్యవధిలోనే ప్రయోగించగలదు కాబట్టే దీనికి ఆ పేరు వచ్చింది. ఇది సుమారు 13,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగలదు. ప్రస్తుతం అమెరికా వద్ద ఇలాంటివి 400 క్షిపణులు ఉన్నాయి. 2030 నాటికి వీటి స్థానంలో కొత్త క్షిపణులను ప్రవేశపెట్టాలని అమెరికా యోచిస్తోంది.

### భయపెడుతున్న అణ్వాయుధాల విధ్వంసం

ఈ ప్రయోగం అణ్వాయుధాల భయానక విధ్వంసాన్ని మరోసారి గుర్తుచేస్తోంది. ప్రస్తుతం అమెరికా వద్ద ఉన్న అత్యంత శక్తిమంతమైన %దీ%83 అణు బాంబు సామర్థ్యం 1.2 మెగాటన్నులు. అంటే హిరోషిమా బాంబు కంటే 80 రెట్లు ఎక్కువ.

ఇది ఒక నగరంపై పడితే 10-15 కిలోమీటర్ల పరిధిలోని ప్రతిదీ బూడిదైపోతుంది. ఇటీవల, ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేయగల అణ్వాయుధాలు తమ వద్ద ఉన్నాయని అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. నిపుణుల అంచనా ప్రకారం, నాగరికతను నాశనం చేయడానికి 100-400 అణు వార్‌హెడ్‌లు చాలు. ఈ నేపథ్యంలో, మినిట్‌మ్యాన్-3 వంటి పరీక్షలు ఒకవైపు అమెరికా సైనిక సన్నద్ధతను చాటుకోవడానికే కాకుండా, ప్రత్యర్థి దేశాలకు ఒక హెచ్చరికగా కూడా ఉపయోగపడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## జై షా జోక్యంతో... ప్రతీక రావల్ కు అందిన వరల్డ్ కప్ విన్నర్ మెడల్

భారత మహిళా క్రికెట్ జట్టు బ్యాటర్ ప్రతీక రావల్ ఎట్టకేలకు తన 2025 వన్డే ప్రపంచకప్ విన్నర్ మెడల్ ను అందుకుంది. టోర్నమెంట్ ఫైనల్‌కు ముందు గాయపడి జట్టుకు దూరమైనప్పటికీ, ఐసీసీ ఛైర్మన్ జై షా ప్రత్యేక చొరవతో ఆమెకు ఈ పతకం లభించింది. ఈ విషయాన్ని ప్రతీక స్వయంగా వెల్లడించింది. ప్రపంచకప్ టోర్నీలో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ప్రతీక రావల్ కాలికి గాయమైంది. దీంతో ఆమె టోర్నీలోని చివరి దశకు దూరమైంది. ఫైనల్లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఆమె స్థానంలో షఫాలీ వర్మ ఆడింది. ఐసీసీ నిబంధనల ప్రకారం, ఫైనల్ మ్యాచ్‌కు ఎంపికైన 15 మంది సభ్యుల స్క్వాడ్‌కు మాత్రమే పతకాలు అందజేస్తారు. ఈ కారణంగా, నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన విజయోత్సవాల్లో వీల్‌చైర్‌లో కనిపించిన ప్రతిక మెడలో పతకం లేదు. ఈ విషయంపై ఐఏఎన్ఎస్‌తో ప్రత్యేకంగా మాట్లాడిన ప్రతీక, "నాకు ఇప్పుడు నా సొంత పతకం ఉంది. ఐసీసీ ఛైర్మన్ జై షా గారు నా కోసం కూడా ఒక పతకం పంపమని ఐసీసీని అభ్యర్థించారు. ఆయన చొరవతో నాకు ఈ మెడల్ వచ్చింది. ఆయనకు, నా సహాయక సిబ్బందికి, మా జట్టు మొత్తానికి నా ధన్యవాదాలు. నేను జట్టులో భాగం కాబట్టి నా కోసం వారు ఒక పతకాన్ని ఏర్పాటు చేశారు" అని వివరించింది. గాయపడటానికి ముందు ఈ టోర్నీలో ప్రతీక అద్భుతంగా రాణించింది. ఆరు ఇన్నింగ్స్‌లలో 308 పరుగులు చేసి, జట్టులో రెండో అత్యధిక స్కోరర్‌గా నిలిచింది. ప్రపంచకప్ గెలిచిన తర్వాత జీవితం అద్భుతంగా, మాటలకు అందని విధంగా ఉందని ఆమె అభివర్ణించింది. "ప్రపంచకప్ గెలిచిన తర్వాత ప్రధాని, రాష్ట్రపతి వంటి ప్రముఖులను కలిశాం. అదొక మ్యాజికల్ ఫీలింగ్. ఆ ట్రోఫీని చూసినప్పుడల్లా దాంతో ఫోటోలు దిగుతూనే ఉన్నాం. మేం దాన్ని అంత సులభంగా వదిలిపెట్టడం లేదు. కొందరైతే ట్రోఫీని పక్కన పెట్టుకుని నిద్రిస్తున్న ఫోటోలను కూడా పోస్ట్ చేశారు" అని ప్రతీక తన సంతోషాన్ని పంచుకుంది.

### 8 నెలల క్రితం ఏనుగు దాడి నుంచి తప్పించుకున్నాడు.. ఇప్పుడు పులికి చిక్కాడు!

మొదటి పేజి తరువాయి

స్థానిక గ్రామాల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. ఇటీవలి కాలంలో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతుండటంతో అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అసలేం జరిగిందంటే..! మైసూరు జిల్లా సరగూరు తాలూకాలోని హళేహెగ్గోడిలు గ్రామానికి చెందిన దండా నాయక అలియాస్ స్వామి (58) అనే రైతు పొలానికి వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. నాగు వన్యప్రాణి సంరక్షణ కేంద్రం పరిధిలో పులి అతడిపై దాడి చేసి చంపేసింది. అనంతరం మృతుడి తల, తొడ భాగాలను తినేసినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. కాగా, మృతుడు సుమారు 8 నెలల క్రితం ఏనుగు దాడి నుంచి త్రుటిలో ప్రాణాలతో బయటపడటం గమనార్హం. ఇప్పుడు పులి దాడిలో మరణించడంతో అతడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.ఈ ప్రాంతంలో పులుల దాడుల్లో రైతులు మరణించడం గత కొన్ని నెలల్లో ఇది మూడోసారి కావడంతో స్థానికుల్లో ఆందోళన పెరిగిపోయింది. అక్టోబర్ 26న సరగూరు తాలూకాలోని ముల్లూరు గ్రామ సమీపంలో రాజశేఖర (54) అనే రైతు పశువులను మేపుతుండగా పులి దాడిలో మరణించాడు. ఆ ఘటన జరిగినప్పుడు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వచ్చిన అటవీశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేను గ్రామస్థులు అడ్డుకుని నిరసన తెలిపారు. పులి కదలికలను గుర్తించినా, అధికారులు బోను ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని వారు ఆరోపించారు. వరుస ఘటనలపై ప్రభుత్వం స్పందించకపోవడంపై రైతు సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే రైతులు ప్రాణాలు కోల్పోతున్నారని, అవసరమైతే వారిపై కేసులు పెడతామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య స్పందించారు. తన సొంత జిల్లా మైసూరుతో పాటు పక్కనే ఉన్న చామరాజనగర్ జిల్లాల్లో పులుల దాడులు పెరగడంపై త్వరలోనే మంత్రులు, అధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. అటవీ ప్రాంతాల్లోని అక్రమ రిసార్టులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ం

## అత్యంత కీలకం, మీదే బాధ్యత - తేల్చేసిన రేవంత్..!!

మొదటి పేజి తరువాయి

ప్రచారంలో పాల్గొన్నారు. ఇదే సమయంలో మంత్రులకు జూబ్లీహిల్స్ లో మిగిలిన మూడు రోజుల ప్రచారం.. గెలుపు వ్యూహాల పైన దిశా నిర్దేశం చేసారు. ఏమరపాటుగా ఉండవద్దని స్పష్టం చేసారు. జూబ్లీహిల్స్ ఎన్నిక పైన సీఎం రేవంత్ మంత్రులకు కీలక దిశా నిర్దేశం చేసారు. ప్రతి ఓటరును నేరుగా కలవాలని, ఈ మూడు రోజులు పూర్తిగా క్షేత్ర స్థాయిలో పని చేయాలని సూచించారు. అదే విధంగా ప్రచారం పూర్తయిన తర్వాత ఓటింగ్ రోజున ఓటర్లు పోలింగ్ బూత్‌లకు వచ్చేలా మంత్రు లు చొరవ తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రచార గడువు ఈ నెల 9తో ముగియనుండటంతో ఈ మూడు రోజులు అత్యంత కీలకమని సీఎం చెప్పారు. ఏమాత్రం ఏమరుపాటు ఉండరాదని సీఎంం సూచించారు. పార్టీ ఇంఛార్జ్ సమక్షంలో సీఎం రేవంత్‌రెడ్డి మొదట మంత్రులందరితో కలిసి మాట్లాడారు. తర్వాత ఒక్కో మంత్రితో విడివిడిగా కూడా మాట్లాడారు. ప్రధానంగా ప్రచార సరళి, గెలుపు వ్యూహాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను సమర్థంగా తిప్పికొట్టే వ్యూహ, ప్రతి వ్యూహాల గురించి చర్చించారు. కాగా, నియోజకవర్గంలో క్షేత్రస్థాయి పరిస్థితులు డివిజన్లు, పోలింగ్ బూత్‌ల వారీగా సర్వే నివేదిక ను ముఖ్యమంత్రులకు మంత్రులకు అందజేశారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్లను ప్రభావితం చేయగల నాయకులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గెలుపు, ఓటములను ప్రభావితం చేసే ఎక్కువ ఓట్లు కలిగిన సామాజిక వర్గాలతో సమావేశాలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారానికి కచ్చితమైన హామీ ఇచ్చి కాంగ్రెస్‌కు మద్దతు తెలిపేలా చేయాలని సీఎం సూచించారు. కాలనీలు, బస్తీలు, మురికివాడల వారీగా స్థానిక సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి నేతలు హామీ ఇచ్చి, ప్రతి గడపకు వెళ్లాలని ఆదేశించారు. ప్రతి ఓటరును నేరుగా కలిసి ఓటు అభ్యర్థించాలని, కాలనీ సంఘాలు, బస్తీ సంఘాలు, అపార్ట్ మెంట్ అసోసియేషన్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ఆయన చెప్పారు. మంత్రులు తమకు బాధ్యతలు అప్పగించిన డివిజన్లలో విస్తృతంగా ప్రచారంలో పాల్గొనాలని సీఎం నిర్దేశించారు.ం

### శ్రీచరణికి ఏపీ సర్కార్ భారీ నజరానా... రూ. 2.5 కోట్లు, గ్రూప్-1 ఉద్యోగం

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు ఏపీ సీఎంఓ ట్వీట్ చేసింది. అలాగే మంత్రి లోకేశ్ కూడా ఈ విషయమై 'ఎక్స్' వేదికగా ప్రత్యేకంగా పోస్టు పెట్టారు. "శ్రీచరణి అచంచల అంకితభావం ఆంధ్రప్రదేశ్‌ను గర్వపడేలా చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమె అద్భుతమైన విజయాన్ని గ్రూప్-1 ప్రభుత్వ ఉద్యోగం, రూ. 2.5 కోట్ల నగదు బహుమతి, కడపలో నివాస స్థలంతో సత్కరిస్తుందని ప్రకటించడానికి సంతోషంగా ఉంది" అంటూ మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు. అంతకుముందు శ్రీచరణి, మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌తో కలిసి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో శ్రీచరణిని అభినందించిన చంద్రబాబు, ప్రపంచకప్ గెలిచి దేశానికి గర్వకారణంగా నిలిచారని ప్రశంసించారు. మహిళా క్రీడాకారులకు శ్రీచరణి ఆదర్శంగా నిలిచారని, ఎంతోమందికి స్ఫూర్తినిస్తారని కొనియాడారు. ప్రపంచకప్ గెలిచిన ఆనంద క్షణాలను శ్రీచరణి సీఎం, మంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా శ్రీచరణి మాట్లాడుతూ... ప్రపంచకప్ గెలిచిన తర్వాత దేశ ప్రజలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు చూపిస్తున్న అభిమానానికి చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తన కుటుంబం అందించిన ప్రోత్సాహమే తనను ఈ స్థాయికి తీసుకొచ్చిందని, ముఖ్యంగా తన మామ తనను క్రికెట్ ఆడేందుకు ఎంతగానో ప్రోత్సహించారని గుర్తుచేసుకున్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఆధ్వర్యంలో శిక్షణ పొందానని చెప్పారు. ఈ విజయం మొదటి అడుగు మాత్రమేనని, భవిష్యత్తులో మరిన్ని లక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని కలిసినప్పుడు ఆయన భవిష్యత్ కార్యాచరణపై విలువైన సలహాలు ఇచ్చారని పేర్కొన్నారు. ఇక, ఇవాళ సాయంత్రం కడపలో ఏసీఏ, కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీచరణికి భారీ సన్మాన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## వందేమాతరం ఒక మంత్రం.. తరతరాలకు స్ఫూర్తి: ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి




పోస్టల్ స్టాంపును ఆవిష్కరించారు. ఈ గీతం దేశ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని, తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉందని ప్రధాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "నవంబర్ 7 ఒక చారిత్రకమైన రోజు. వందేమాతరం 150 ఏళ్ల మహోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ పవిత్ర సందర్భం కోట్లాది మంది భారతీయులలో కొత్త స్ఫూర్తిని, శక్తిని నింపుతుంది. వందేమాతరం అనేది కేవలం ఒక పదం కాదు, అది ఒక మంత్రం, ఒక శక్తి, ఒక కల, ఒక సంకల్పం. ఇది మనల్ని మన చరిత్రతో అనుసంధానిస్తుంది. మన ఆత్మవిశ్వాసాన్ని పెంచి, మనం సాధించలేని కల ఏదీ లేదని గుర్తుచేస్తుంది" అని తెలిపారు. మాతృభూమి కోసం ప్రాణాలర్పించిన వీరులకు ఆయన నివాళులర్పించారు. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సంగ్రామానికి స్ఫూర్తినిచ్చిన గీతాన్ని స్మరించుకోవడం గర్వంగా ఉందన్నారు. "ప్రాణత్యాగం చేసిన వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు చివరిగా పలికిన మాట వందేమాతరం అయి ఉంటుంది. వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడానికి భారతీయులందరినీ ఏకం చేయగల శక్తి వందేమాతరానికి ఉంది" అని ఆయన అన్నారు. పౌరులు తమ గళంతో వందేమాతరం పాడి పంపేందుకు ఒక డిజిటల్ పోర్టల్‌ను కూడా ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం 9:50 గంటలకు దేశవ్యాప్తంగా ప్రజలు ఉన్నచోటనే సామూహికంగా వందేమాతరం పూర్తి గీతాన్ని ఆలపించారు. పాఠశాలలు, కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో పౌరులు ఉత్సాహంగా పాల్గొని ఢిల్లీలోని ప్రధాన కార్యక్రమంతో గొంతు కలిపారు.

చారిత్రక నేపథ్యం

1875 నవంబర్ 7న అక్షయ నవమి పర్వదినాన బంకించంద్ర ఛటర్జీ ఈ గీతాన్ని రచించారు. ఆయన రాసిన ప్రఖ్యాత నవల 'ఆనందమఠం'లో భాగంగా ఈ గీతం తొలిసారిగా 'బంగదర్శన్' అనే పత్రికలో ప్రచురితమైంది. మాతృభూమిని శక్తికి, సౌభాగ్యానికి ప్రతీకగా వర్ణించిన ఈ గీతం, అనతికాలంలోనే భారత స్వాతంత్ర్య ఉద్యమానికి, ముఖ్యంగా స్వదేశీ ఉద్యమానికి ప్రధాన నినాదంగా మారింది. భాషా, ప్రాంతీయ భేదాలను అధిగమించి జాతీయ చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. 19వ శతాబ్దపు బెంగాల్ మేధావులలో ఒకరైన బంకించంద్ర ఛటర్జీ ఆధునిక భారత జాతీయవాద స్ఫూర్తిని రగిలించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ ఉత్సవాలు 2026 నవంబర్ 7 వరకు కొనసాగుతాయి.

## తెలంగాణాలో అవినీతి లేకుండా చేస్తాం. పి ఆర్ పి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ అన్నారు




లక్షెట్టిపేట, నవంబర్ 7: లోకల్ గైడ్ :దేశ రాజకీయ ముఖచిత్రం మార్చడానికి యువత రాజకీయాల్లోకి రావాలని తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవి కుమార్ పిలుపునిచ్చారు.శుక్రవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఆ పార్టీ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేయడానికి రాజకీయ చైతన్య రథయాత్రలు,మేధావులు,ఉన్నత విద్యావంతులు, సంఘ సేవకులు,యువత ప్రజారాజ్యం పార్టీలో చేరెందుకు తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ కృషి చేస్తుందని వివరించారు.అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని,అలాగే గత పది ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ అభివృద్ధిని విస్మరించి, అవినీతి అక్రమాలను పెంచి పోషించారన్నారు. ఇక బిజెపి మతాలను రెచ్చగొడుతూ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని ఈ మూడు పార్టీలకు బుద్ధి చెప్పడమే లక్ష్యంగా ప్రజా రాజ్యం పార్టీ ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత నేడు రాజకీయాలను చూసి భయపడుతున్నారని, అసహ్యంగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సేవాభావం కలిగిన యువత ధైర్యంగా రాజకీయాల్లోకి రావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పార్టీ రాష్ట్ర స్టార్ క్యాంపెనర్, విశ్రాంత ఐఏఎస్ కూనపు రెడ్డి హరిప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల పార్టీ ఆశయాలు,సిద్ధాంతాలను మెచ్చి చాలామంది పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారన్నారు.2028 నాటికి పార్టీని బలోపేతం చేసి, అవినీతి లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తమ పార్టీ అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రకాల స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా రాజ్యం పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో చైతన్య రథయాత్ర నిర్వహించి ప్రజారాజ్యం పార్టీని ఆదరించండి- అవినీతి లేని తెలంగాణను నిర్మించుకోండి అనే నినాదంతో గ్రామ గ్రామానికి వెళ్తామని ఆయన చెప్పారు.ఈ విలేకరుల సమావేశంలో మహిళ నాయకులు విజయ రెడ్డి, ఉదయ్ సింగ్ లు పాల్గొన్నారు.

## వందేమాతరం" సామూహిక గీతాలాపన నిర్వహణ

- కలెక్టర్ బి.యం. సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :వందే మాతరం గీతం భారత స్వాతంత్ర్యానికి ప్రేరణగా,ఐక్యత, దేశభక్తి భావానికి శాశ్వత ప్రతీకగా నిలిచిందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో మహాకవి శ్రీ. బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన "వందే మాతరం" జాతీయ గీతానికి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "వందేమాతరం గీతం కేవలం ఒక పాట మాత్రమే కాదు,అది భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఆత్మగా నిలిచిన చారిత్రాత్మక ప్రేరణా గీతం" అని అన్నారు. ఈ గీతం భారతీయులలో జాతీయ చైతన్యాన్ని, దేశభక్తిని, త్యాగస్ఫూర్తిని మేల్కొలిపిందని, ఇప్పటికీ మనకు ఐక్యత భావం, దేశభక్తిని గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. బంకిమ్ చంద్ర ఛటర్జీ 1875లో రచించిన ఈ గీతం స్వాతంత్ర్య సమర కాలంలో లక్షలాది భారతీయుల గుండెల్లో జాతీయ చైతన్యాన్ని నింపిందని అన్నారు.ప్రతి పౌరుడు తన దేశం పట్ల ఉన్న బాధ్యతను గుర్తించేందుకు ఇలాంటి సామూహిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు.ప్రజలందరూ వందేమాతరం గీతం వెనుక ఉన్న చరిత్రను,దానిలో ప్రతిఫలించే జాతీయ విలువలను తెలుసుకోవాలని సూచించారు. వందేమాతరం గీతం మన సంస్కృతికి,దేశ గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులతో కలిసి "వందేమాతరం" గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఎ.ఓ భూపాల్ రెడ్డి,జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన.



నల్లగొండ జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).వందేమాతరం రచించి నూటయాభై సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ వందేమాతరం గీతాలాపన కార్యక్రమం చేపట్టాలని కేంద్రం నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందిబి.ఈ సందర్భంగా నల్గొండ మునిసిపల్ కార్యాలయం లో ఈ కార్యక్రమం విజయవంతంగా చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో మునిసిపల్ కమీషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, డిప్యూటీ ఈ ఈ అశోక్, వార్డ్ ఆఫీసర్స్ మరియు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## దుబ్బ రూప ఆకస్మిక మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్ సతీమణి దుబ్బ రూప ఆకస్మిక మరణ వార్త తెలుసుకునీ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.దుబ్బ రూప కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ప్రజా సేవలో అహర్నిశలు కృషి చేశారని ఆయన గుర్తుచేశారు.ఆమె మృతి పార్టీకి తీరనిలోటు అని వ్యాఖ్యానించారు.ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ను కలిసిన గుండు వెంకటేశ్వర్లు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి ( లోకల్ గైడ్)రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ని తెలంగాణ బేస్త సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో భాగంగా ఏర్పడినటువంటి బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బలపరిచే విధంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేయాలని లక్ష్యంతో కమిటీలో కీలక విషయాల పట్ల చర్చించి బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతంగా ముందుకు తీసుకొని పోయే విధంగా జిల్లాల్లో ఉన్నటువంటి బీసీ లెంత పెద్ద ఎత్తున ఉద్యమించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునివ్వడం జరిగింది ఈ సందర్భంగా కృష్ణయ్య ని కలిసిన వారిలో అందెం తిరుపతయ్య గౌడ్, నల్లగొండ ఇతర బీసీ నాయకులు ఉన్నారు

## చీమలతో బతకడం నా వల్ల కాదు -మిర్మికోఫోబియాతో అమీన్ పూర్ లో వివాహిత ఆత్మహత్య




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): అమీన్ పూర్ లో చీమలను చూసిన భయంతో ఓ మహిళ ఉరివేసు కొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. సీఐ నరేశ్ కథనం ప్రకారం.. మంచిర్యాలకు చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి ద్యావనపల్లి శ్రీకాంత్, అదే పట్టణానికి చెందిన మనీష(25)తో 2022లో వివాహం జరిగింది. వీరికి మూడేళ్ల కుమార్తె ఉండగా..కొంతకాలంగా పఠాన్ చేరు మండలం అమీన్ పూర్ పరిధిలో నవ్య హోమ్స్ నివాసం ఉంటున్నారు. మనీష చిన్నప్పటి నుంచి మిర్మికోఫోబియా (చీమలంటే భయం)తో బాధపడుతు న్నారు. దీనికి సంబంధించి మంచిర్యాలలో సైకాలజిస్టు దగ్గర గతంలో కౌన్సెలింగ్ తీసుకున్నారు. ఈ నెల 4న శ్రీకాంత్ విధులకు వెళ్లి, సాయంత్రం వచ్చేసరికి ఇంటి తలుపులు లోపల గడియ పెట్టి ఉన్నాయి. ఎంతకూ తీయకపోవడంతో పగలగొట్టి చూడగా మనీష ఉరేసుకొని కని పించారు. పక్కనే ఓ కాగితంపై శ్రీ అయామ్ సారీ చీమలతో బతకటం నావల్ల కాదు. పాప జాగ్రత్త అన్నవరం, తిరుపతి మొక్కులు తీర్చు, ఎల్లమ్మతల్లికి ఒడిబియ్యం మరిచిపోకు అని రాసి ఉంది. ఆత్మ హత్యకు ముందు ఇంటిని శుభ్రం చేస్తానని చెప్పి, పాపను సమీపంలోని బంధువుల ఇంటి వద్ద ఉంచారు. ఇల్లు శుభ్రం చేసే సమయంలో చీమలను చూసి భయపడి ఉండొచ్చని సీఐ తెలిపారు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మిర్మికోఫోబియా ఉన్నవారు చీమలను చూడగానే తీవ్ర భయాందోళనలకు గురవుతారని సైకాలజిస్టులు చెబుతున్నారు.

## బోరబండలో బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు -రేవంత్, కేటీఆర్‌లపై తీవ్రస్థాయిలో విమర్శలు



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): బోరబండ లో జరిగిన ఎన్నికల సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. నేను హిందువును, టోపీ పెట్టుకుని దొంగ నమాజ్ చేసే వ్యక్తిని కాదు. అలాంటి రోజు వస్తే తల నరుక్కుంటాను అని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణానికి కేటీఆర్ కారణమని ఆరోపించారు. గోపీనాథ్ తల్లి చెప్పిన మాట ఇది. రేవంత్‌కు ధైర్యం ఉంటే ఆ ఘటనపై సమగ్ర విచారణ చేయించాలి అని అన్నారు.కేటీఆర్‌ను తీవ్రంగా దూషించిన ఆయన సీఎం కావడానికే ఏమైనా చేసే రకం..కవిత తన తండ్రిని అప్పుడప్పుడు చూసుకోవాలి అన్నారు. కాంగ్రెస్‌పై దాడి చేస్తూ ఒవైసీ సంకలో పడిన పార్టీ అని పొరపాటున గెలిస్తే మహిళల మంగళసూత్రాలకే ప్రమాదం అన్నారు. కాళేశ్వరం అవినీతి కేసుపై కూడా సంజయ్ ప్రశ్నించారు. రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందంటే రూ.9 వేల కోట్లపైనే ఎందుకు విచారణ కోరారు. పూర్తి స్థాయి సీబీఐ విచారణ కోరే ధైర్యం ఉందా?అని నిలదీశారు. హిందువు లు ఏకమై ఓటు హక్కును వినియోగించి తమ శక్తిని చూపించాలని పిలుపు నిచ్చారు.

## వందేమాతరం గీతం 150 ఏళ్ల వార్షికోత్సవ సందర్భంగా

-సైబరాబాద్ పోలీసుల సామూహిక గానం





సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో "వందేమాతరం" జాతీయ గేయం 150వ వార్షికోత్సవా న్ని పురస్కరించుకుని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో సామూహిక గీతాలాపన నిర్వహించారు. సైబరాబాద్ సిఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ జె.ఎస్.కె. షమీర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్, సిఏఆర్ పోలీస్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అధికారులు వందేమాతరం గేయం స్వాతంత్ర్య సమరంలో కలిగించిన స్ఫూర్తిని, జాతీయ ఐక్యతకు దాని ప్రాధాన్యతను సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ అరుణ్, ఆర్ఐలు శేఖర్, వెంకట రమణ, అనిల్ కుమార్, ఆర్ఎస్ఐలు, పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో రోడ్డు ఆక్రమణల తొలగింపు -ట్రాఫిక్ సౌకర్యం కోసం తొలగించిన..సిఐ ప్రశాంత్







సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ పరిధిలోని మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం గోకుల్ ఫ్లాట్స్ నుండి హెచ్‌టీ లైన్ వరకు పైప్‌లైన్ రోడ్డువైపు ఉన్న అన్ని రకాల రోడ్డు ఆక్రమణలను తొలగించారు. వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు మియాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ ప్రశాంత్ మాట్లాడుతూ..ప్రజలు వ్యాపారులు రోడ్లపై ఆక్రమణలు చేయకుండా ట్రాఫిక్ నియమాలను పాటించాలి. ప్రజల సహకారంతోనే రహదారి భద్రత, సౌకర్యం సాధ్యమవుతుంది అని పేర్కొన్నారు. మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆక్రమణలపై కఠిన చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో 150 ఏళ్ల వార్షికోత్సవ సందర్భంగా

-వందేమాతరం సామూహిక గీతాలాపన, దేశభక్తికి భావనకు నాంది



రంగారెడ్డి, (లోకల్ గైడ్ ప్రతినిధి): జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వందే మాతరం గీత రచయిత మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ 150వ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతరం సామూహిక గీతాలాపన జరిగింది. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, శ్రీనివాస్, డీఆర్ఓ సంగీతతో కలిసి ఉదయం 10 గంటలకు వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..వందేమాతరం గేయం దేశభక్తి, ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి పౌరుడిలో దేశ సేవా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు అవసరమని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలలో వందేమాతరం గేయం ఆలపించడం ద్వారా క్రమశిక్షణ, దేశభక్తి భావాలు మరింత బలపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే, ఆందోళన తప్పదు -టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశం హెచ్చరిక




శంకర్ పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): శంకర్‌పల్లి మండలం పొద్దటూరు ప్రగతి రిసార్ట్స్‌లో గురువారం జరిగిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తప్పవని స్పష్టం చేశారు. సభకు రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీ అధ్యక్షత వహించారు. సమావేశంలో ఇంటి స్థలాలు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల జారీ వంటి ప్రధాన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉందని, ఇప్పటికే ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు. జనవరిలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ కేంద్రాలలో సదస్సులు నిర్వహించాలని, ఫిబ్రవరిలో విజయవాడలో జరగనున్న ఐజేయు జాతీయ ప్లీనరీ విజయవంతం కావాలని సమావేశం నిర్ణయించింది.అకాల మరణం చెందిన 16 మంది జర్నలిస్టులకు నివాళి అర్పిస్తూ సమావేశం మౌనం పాటించింది. హైదరాబాదు ప్రెస్ క్లబ్ ఎన్నికలలో ఫ్రెండ్స్ ప్యానెల్ విజయంలో కీలకపాత్ర పోషించిన నాయకులను అభినందించారు. ఈ సమావేశంలో దేవులపల్లి అమర్, ఎం.ఏ.మాజీద్, వై.నరేందర్ రెడ్డి, కల్లూరి సత్యనారాయణ, బి.సంపత్ కుమార్, గాడిపల్లి మధు గౌడ్, మోతె వెంకట్ రెడ్డి, యూసుఫ్ బాబు, అశోక్ లతో పాటు 30 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరానికి ఘనంగా 150వ వార్షికోత్సవం

-ఎన్సిసి ఆఫీసర్ గీత జోసెఫ్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): వందేమాతర గేయం150 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా మదీనాగూడ జనసిస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో వందేమాతర వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం హఫీజ్ పెట్ డివిజన్ మదీనాగూడలోని జెనెసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎన్సిసి క్యాడేట్స్ ఆధ్వర్యంలో సాంప్రదాయ పద్ధతిలో వందేమాతర గీతాలాపన చేశారు. జెనెసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ 7 (టి) ఏ ఎన్ఓ గీత జోసెఫ్ వందేమాతర వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశార ఈ కార్యక్రమంలో జెనెసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ మదీనాగూడ బ్రాంచ్ ప్రధానోపాధ్యాయురాలు నళిని, వైస్ ప్రిన్సిపల్ మరియా వినీషా, 7 (టి) ఏఎన్ ఓ గీత జోసెఫ్, ఆర్టి బిటివై రవికుమార్ తో పాటు పలువురు ఎన్సిసి క్యాడెక్స్ అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓం శ్రీ మాత్రే నమః శ్రీ శ్రీ శ్రీ అంబాభవాని మాత దేవాలయం ఎలికట్ట గ్రామంలో ప్రతి శుక్రవారం



షాద్ నగర్ (లోకల్ గైడ్) :- జరిగే అభిషేకంలో భాగంగా దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముత్యాలరాజు ఆధ్వర్యంలో ఎలికట్ట గ్రామ వాస్తవ్యులు మేడిపల్లి యాదయ్య దంపతులు అభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నారం వెంకట్రాంరెడ్డి మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ఊపిరి తీసుకునే కొత్త జీవితం లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ తో ఆశాకిరణం




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హన్మకొండ, మందులతో నియంత్రించలేని తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ జీవం తిరిగి ఇచ్చే వైద్య పద్ధతని, ఇందులో దెబ్బతిన్న ఊపిరితిత్తులను బ్రెయిన్ డెడ్ దాతల ఆరోగ్యకరమైన ఊపిరితిత్తులతో మార్చి రోగులు తిరిగి స్వేచ్ఛగా శ్వాసించగలుగుతారని హన్మకొండ యశోద హాస్పిటల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో హైటెక్ సిటీ యశోద ఆసుపత్రుల కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ చెతన్ రావు వడ్డెపల్లి తెలిపారు. హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రులు దేశంలోనే ప్రముఖ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రంగా ఎదిగాయని, పల్మనరీ ఫైబ్రోసిస్, సిఓపిడి, బ్రాంకీక్టాసిస్, పోస్ట్-కోవిడ్ లంగ్ డ్యామేజ్ వంటి సంక్లిష్ట వ్యాధులకు విజయవంతమైన ట్రాన్స్‌ప్లాంట్లు నిర్వహించబడ్డాయన్నారు. ఇందులో ఒక చారిత్రాత్మక ఘట్టంగా, భారతదేశంలో యశోద ఆసుపత్రులు మొదటిసారిగా పారాక్వాట్ వల్ల జరిగిన ఊపిరితిత్తుల ఫైబ్రోసిస్‌కి విజయవంతమైన లంగ్ ట్రాన్స్‌ప్లాంట్చేశారని, మరో విశేష ఘట్టంగా 12 సంవత్సరాల బాలుడు పారాక్వాట్ కారణంగా ఊపిరితిత్తుల నష్టం పొందిన తర్వాత ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడిగా విజయవంతంగా లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ పొందాడని వెల్లడించారు. ఈ విజయాలు ఆసుపత్రి అధునాతన సదుపాయాలు, నిపుణులైన ట్రాన్స్‌ప్లాంట్ శస్త్రచికిత్స నిపుణులు, పల్మనాలజిస్టులు, అలాగే బలమైన మల్టీడిసిప్లినరీ బృందం కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. ట్రాన్స్‌ప్లాంట్ తర్వాత చాలా మంది రోగులు ఇప్పుడు సాధారణ జీవితానికి తిరిగి వచ్చి విద్య, ఉద్యోగం, కుటుంబ జీవితాన్ని ఆనందంగా కొనసాగిస్తున్నారని వివరించారు. ఈ అద్భుతాల వెనుక అవయవదానం అత్యంత ముఖ్యమైనదని, ఒక్క దాత ఎనిమిది ప్రాణాలను రక్షించగలడని, ప్రతి ఒక్కరూ అవయవదానం చేయాలనే సంకల్పం తీసుకుంటే మరెంతోమందికి జీవనావకాశం లభిస్తుందని తెలిపారు. లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ ఒక శస్త్రచికిత్స మాత్రమే కాదని, అది ఆశ, కరుణ, మానవతా భావానికి ప్రతీక అని స్పష్టం చేశారు. ఈ విలేఖరుల సమావేశం లో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సర్జన్ భలే మంజునాథ్, హాస్పిటల్ సిబ్బంది సాయి వెంకట మద్దు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో వివాహ వేడుకలలో పాల్గొన్న -జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి జిల్లాలోని వివిధ గ్రామాలు, పట్టణాలలో నిర్వహించిన వివాహ వేడుకలు, వివాహ వార్షికోత్సవాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వివాహ బంధం జీవితంలో అత్యంత పవిత్రమైనది, దాంపత్య జీవితంలో పరస్పర గౌరవం, నమ్మకం, ప్రేమ, సహనంతో జీవిస్తే కుటుంబం సుఖ సంతోషాలతో నిండిపోతుంద ని ఆశీర్వచనం అందించారు. గోదావరి అంజిరెడ్డి కొత్త వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారు ఆధ్యాత్మికంగా, సామాజికంగా ఎదిగి, సమాజానికి ఆదర్శ దంపతులుగా నిలవాలని ఆకాంక్షించారు. ఆమె పాల్గొన్న ప్రతి వేడుకలో స్థానిక ప్రజలు, అభిమానులు ఆమెను ఘనంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోల్కూర్ రాజశేఖర్ రెడ్డి, బీజేపీ నాయకులు రాజేశ్వరరావు దేశ్‌పాండే, ద్వారక రవి, ప్రవీణ్ యాదవ్, తదితరులు పాల్గొని కొత్త దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com



## కెసిఆర్ కుటుంబ పాలనపై చెలరేగిన రాములమ్మ..



హైదరాబాద్ నవంబర్ 7 : (లోకల్ గైడ్ ప్రతినిధి)జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ లో ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న ఎంపీ మల్లు రవి .. ఎమ్మెల్సీ విజయశాంతి .. రాష్ట్ర మహిళా ప్రసిడెంట్ సునీతా రావు ..ఎమ్మెల్యే లు.. రామచందర్ నాయక్ .. మందుల సామేలు .. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ .. బాబా ఫసియోద్దీన్




.. స్థానిక నాయకులు.. కార్యకర్తలు.. తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా విజయశాంతి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ పాలన కుటుంబ పాలనగా సాగిందని.. పదేళ్లు తెలంగాణ ప్రజలను పీక్కుతిన్నారని.. తెలంగాణలో అప్పులు చేసి ప్రజలకు తిప్పలు తెచ్చారన్నారు.. పదేళ్లు తెలంగాణ అభివృద్ధి చెయ్యకుండా దోచుకుని తినడానికే సరిపోయింది అన్నారు.. చదువుకున్న వ్యక్తి నవీన్ ను దొంగ రౌడీ అని అంటున్నారు.. మీకంటే దొంగలు ఉన్నారా ఈ దేశంలో అని అన్నారు.నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తు పైన ఓటు వేసి నవీన్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని అన్నారు..

## కంకర లోడుతో లారీ బోల్తా, పఠాన్ చేరు టోల్‌గేట్ వద్ద ట్రాఫిక్ జామ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు పట్టణంలో ప్రమాదం సంభవించింది. రెడీమిక్స్ కంకరతో వెళ్తున్న లారీ సిమెంట్ దిమ్మను ఢీకొని బోల్తా పడడంతో ట్రాఫిక్ తీవ్రంగా అంతరాయం అయింది. ఈ ఘటన మూసివేసిన పఠాన్ చేరు టోల్‌గేట్ వద్ద శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. టిఎస్ 08 యుజి 9259 నంబర్ లారీ జైధర్ కన్స్ ట్రక్షన్ కంపెనీకి చెందినది. పఠాన్ చేరు నుంచి రామచంద్రపూర్ వైపు వెళ్తున్న ఈ లారీ టోల్‌గేట్ వద్ద ఉన్న సిమెంట్ దిమ్మను ఢీకొట్టడంతో బోల్తా పడింది. రెడీమిక్స్ కంకర రోడ్డుమీద వ్యాపించడంతో వాహన రాకపోకలు పూర్తిగా స్థంభించాయి. ట్రాఫిక్ పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని వాహనాలను మళ్లించే చర్యలు ప్రారంభించారు. ప్రమాదంలో డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు. అయితే లారీని తొలగించేందుకు క్రేన్ అవసరమవడంతో వాహనదారులు భారీ ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. కొద్ది గంటలపాటు ట్రాఫిక్ నిలిచిపోవడంతో వందలాది వాహనాలు కిలోమీటర్ల మేర క్యూలో నిలిచిపోయాయి. ప్రమాదం కారణంగా పఠాన్ చేరు రామచందర పురం రహదారిపై ట్రాఫిక్ పోలీసులు క్లియరెన్స్ పనులు వేగంగా చేపట్టి, లారీని తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారు. అధికారులు వాహన దారులను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లమని సూచిస్తున్నారు. రెడీమిక్స్ కంకరతో వెళ్తున్న లారీ బోల్తా పడడంతో పఠాన్ చేరు టోల్‌గేట్ వద్ద భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోవడం అదృష్టకరం కాగా, రోడ్డుపై కంకర వ్యాపించి గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించింది.

## దుబ్బ రూప మృతదేహానికి నివాళులర్పించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).ఎల్బీ నగర్ , ఓమ్ని హాస్పిటల్ లో నల్గొండ టౌన్ మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్ సతీమణి దుబ్బ రూప మృతదేహానికి , తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని ఓదార్చారు .మహిళ కాంగ్రెస్ నాయకురాలిగా చురుకుగా పని చేసే దుబ్బా రూప శుక్రవారం బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా చనిపోయారు. దుబ్బ రూప మరణం చాలా బాధాకరమని , ఆమె చనిపోవడం చాలా దురదృష్టకరమని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు . భార్య మృతితో శోకంలో ఉన్న దుబ్బా అశోక్ ని సుఖేందర్ రెడ్డి ఓదార్చి, ధైర్య చెప్పారు.

## గణితం, గణాంకాలలో మదన్ కుమార్ కు పీహెచ్డీ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత, గణాంక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఆర్. మదన్ కుమార్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. సాగదీసిన షీట్ పై మాగ్నెటోహైడ్రోడైనమిక్ (ఎంహెచ్ డీ) నాన్- న్యూటోనియన్ నానో ఫ్లూయిడ్ ప్రవాహంలో ఉష్ణ బదిలీ లక్షణంపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.శ్రీనివాసరాజు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ మదన్ కుమార్ అయస్కాంత, పోరస్ మీడియా ప్రభావాల కింద నానోఫ్లూయిడ్ డైనమిక్స్ యొక్క అధునాతన నమూనాలపై అధ్యయనం చేసినట్టు తెలియజేశారు. అది క్రాస్-డిఫ్యూజన్ ప్రభావాలు, జిగట దుర్వినియోగం, క్రియాశీలత శక్తి, ఉష్ణ వికిరణం, రసాయన ప్రతిచర్యలను పరిశీలిస్తుందన్నారు. బలమైన సంఖ్యా పద్ధతులను ఉపయోగించి సాగదీసిన షీట్ లపై ద్రవం-ఉష్ణ పరస్పర చర్యలపై కొత్త అంతర్దృష్టులను పొందడానికి జెఫ్రీ, విలియమ్సన్ ద్రవ ప్రవాహ నమూనాలను ఉపయోగిస్తుందని తెలిపారు. ఈ పరిశోధనా ఫలితాలు బయోమెడికల్ ఇంజనీరింగ్, మైక్రోఫ్లూయి డిక్స్, నానోటెక్నాలజీ, ఎనర్జీ స్టోరేజ్, ఆప్టికల్ పరికరాలు, స్మార్ట్ మెటీరియల్స్ లో ఉపయోగించగల అవకాశాలు కలిగి ఉన్నట్టు వివరించారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించి నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్ లో న్యూరోవాస్క్యులర్ శస్త్రచికిత్స విజయవంతం

### కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ టి. సంజయ్




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హన్మకొండ, వరంగల్ మెడికవర్ హాస్పిటల్ వైద్య బృందం మరోసారి అత్యాధునిక న్యూరో సర్జరీలో గొప్ప విజయాన్ని సాధించిందని శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ టి. సంజయ్ తెలిపారు. వరలక్ష్మి(52) కి ఎడమ, ముందు మెదడు ధమని లో ఏర్పడిన పగిలిన అన్యూరిజం కారణంగా వచ్చిన సబ్- అరక్నాయిడ్ హీమరేజ్‌తో అత్యవసర పరిస్థితిలో గత నెల 12న ఆసుపత్రికి తీసుకువచ్చారని, మర్నాడు క్రానియోటమీతో అన్యూరిజం క్లిప్పింగ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. ఈ శస్త్రచికిత్సలో డాక్టర్ సంజయ్ తోపాటు డాక్టర్ లు యూనీస్, కిషోర్, అనస్థీషియా నిపుణుడు డాక్టర్ వాసు ప్రకాష్, క్రిటికల్ కేర్ ఇన్‌చార్జ్ డాక్టర్ లక్ష్మీ దీపక్ పాల్గొన్నారు.శస్త్ర చికిత్స అనంతరం రోగి పూర్తిగా కోలుకుని, ఎటువంటి న్యూరోలాజికల్ లోపాలు లేకుండా సాధారణ ఆహారం తీసుకుంటూ పూర్తి స్థాయి కదలికలతో గత నెల 25 న డిశ్చార్జ్ అయ్యారని వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ టి. సంజయ్ మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో సుమారు 3.5% మందిలో మస్తిష్క అన్యూరిజంలు కనిపిస్తాయని, అందులో కేవలం 1% మాత్రమే ముందు మెదడు ధమనిలో ఏర్పడుతాయని, ఇవి చాలా అరుదైన, అత్యంత ప్రమాదకరమైన కేసులని, సమయానికి గుర్తించడం, వెంటనే శస్త్రచికిత్స చేయడం ప్రాణాపాయ పునరావృత రక్తస్రావాన్ని నివారించడంలో కీలకమని తెలిపారు.మెడికవర్ హాస్పిటల్ వరంగల్ సెంటర్ హెడ్ నమ్రత మాట్లాడుతూ ఇలాంటి అత్యంత క్లిష్ట న్యూరో సర్జరీలను విజయవంతంగా నిర్వహించడం మా వైద్య బృందం నైపుణ్యానికి నిదర్శనమని, వరంగల్, పరిసర ప్రాంత ప్రజలకు ప్రపంచస్థాయి న్యూరోసర్జరీ అండ్ క్రిటికల్ కేర్ సేవలు అందించడానికి మేం కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

## "కాటేదాన్ దక్కన్ శబరి పీఠం నుంచి శబరిమలకు సువర్ణ భూమి మహా పాదయత్ర ప్రారంభం-

### - వేముల వెంకటేష్ నారికేళ గురుస్వామి వెల్లడి.




రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ):దక్కన్ శబరి పీఠంగా భావించే కాటేదాన్ మణికంఠ హిల్స్ లోని శ్రీ అయ్యప్ప దేవాలయం నుంచి కేరళలోని శబరిమలకు సువర్ణభూమి మహా పాదయాత్ర ఈ నెల 8వ తేదీన ప్రారంభం అవుతుందని ఆలయ ఫౌండర్ సభ్యులు వేముల వెంకటేష్ గురుస్వామి తెలిపారు. తాను 18వ సంవత్సరం అయ్యప్ప మాలాధారణ చేసిన శుభ సందర్భంగా నారికేళ గురుస్వామిగా ఈ నెల 11వ తేదీన మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆదివారం కాటేదాన్ శ్రీ అయ్యప్ప ఆలయం నుంచి సువర్ణభూమి మహా పాదయత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మాలాధారణ చేసిన స్వాములు ప్రత్యేక పూజల అనంతరం నడక యాత్ర ప్రారంభిస్తారని,11వ తేదీన మహబూబ్ నగర్ జిల్లాలోని కందూర్ లో గల సుప్రసిద్ధ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగాణంలో 18వ మహాపడి పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పూజ కార్యక్రమాలలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ టి. ప్రేమ్ దాస్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సానెం శ్రీనివాస్ గౌడ్, దక్కన్ శబరి పీఠం అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు సంరెడ్డి ప్రమోద్ రెడ్డి, ప్రతినిధులు రాము గౌడ్, అర్ధం శ్రీనివాస్ గుప్త, సంకూరి జయప్రకాష్, పులిజాల వివేకానంద, సంతోష్ గుప్త, నర్సిరెడ్డి, సారంగ రవికుమార్ తో పాటు సానెం నర్సింగ్ గౌడ్, వెంకటేష్ గౌడ్, టి.ప్రేమ్ గౌడ్, అశోక్ సాగర్, బాస శ్రీనివాస్, గట్టయ్య, పాము శేఖర్, సంకూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొంటారని వేముల వెంకటేష్ నారికేళ గురుస్వామి పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో మహా పాదయాత్ర ప్రారంభ పూజ తోపాటు 18వ మహా పడిపూజ కార్యక్రమాలకు హాజరై ఆ అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మంత్రివర్యులు పొంగులేటి, నాగర్‌కర్నూల్ మల్లు రవి, చైర్మెన్ మువ్వా సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయిన అగ్నికుల క్షత్రియులు



హైదరాబాద్ : లోకల్ గైడ్ :హైదరాబాద్: బోరబండ లో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి , ఎలక్షన్ ఇంచార్జి టి జి ఐ డి సి ఛైర్మెన్ మువ్వా విజయబాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మద్దతు గా సాయిబాబా నగర్ కు చెందిన అగ్నికుల క్షత్రియులు కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అవ్వడం జరిగినది.ఈ సందర్భం గా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎంపీ మల్లు రవి , ఛైర్మెన్ మువ్వా విజయబాబు ప్రసంగిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అయిన రేషన్ కార్డ్స్, సన్నబియ్యం, డ్వాక్రా సంఘాల గురించి వివరించి, రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపడుతుంది అని తెలియ చేయడం జరిగినదిఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## ఘనంగా బోయిని అనూష మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

### -ప్రతి ఒక్కరూ సేవభావం పెంపొందించుకోవాలి

### -బీజేపీ కాంటెస్ట్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): బీజేపీ హఫీజ్‌పేట్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓల్డ్ హఫీజ్‌పేట్, హుడా కాలనీ, గంగారాం, చందానగర్ రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి ఆహార పాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ రమణయ్య, బీజేపీ జిల్లా నాయకులు రవి గౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ సేవభావాన్ని పెంపొందించు కోవాలి. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడే విధంగా జీవనం కొనసాగించాలి. ప్రధాని నరేంద్ర మోదీ చూపిన మార్గంలో మనమందరం ప్రజల మధ్యకు వెళ్లి, సేవా కార్యక్రమాల ద్వారా సమాజ అభ్యున్నతికి కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జగన్ గౌడ్, రాజు ముదిరాజ్, బాబు రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, పవన్, నర్సింహా యాదవ్, పాలం శ్రీనివాస్, నవీన్, దేవేందర్ దాస్, రాజేష్, రామారావు, సుబ్బారావు, వినయ్, రాజు, శ్రీను, రాములు, కుమార స్వామి, అనిల్, శివ, చందు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ రూల్స్ కు వ్యతిరేకంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ) నల్గొండ ప్రభుత్వ వైద కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్లు విద్యార్థుల నుండి జిల్లా యంత్రాంగానికి ఎలాంటి ఫిర్యాదు అందలేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. అయినప్పటికీ ఈ విషయంపై జిల్లా యంత్రాంగం విద్యార్థులతో సుదీర్ఘంగా



చర్చించినట్లు వెల్లడించారు. తమ చర్చల్లో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో స్నేహపూర్వకమైన వాతావరణంలోనే మెలిగినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరిగినట్లు మీడియాలో వచ్చిన వార్తలపై జిల్లా కలెక్టర్ శుక్రవారం స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ , నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి లతో కలిసి ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ , హెచ్ ఓ డి లు,అధ్యాపక బృందం, విద్యార్థి సంఘాల నాయకులు, మెంటర్లు, విద్యార్థులతో ఆమె విడివిడిగా చర్చించారు. మీడియాలో వచ్చిన వార్తల దృష్ట్యా నిజంగా వైద్య కళాశాలలో జరిగిన సంఘటనలను వివరించాలని ఆమె విద్యార్థులను అడిగారు. తమను ఎవరు ర్యాగింగ్ చేయ లేదని, స్నేహపూర్వక వాతావరణంలోనే తాము ఉన్నామని విద్యార్థులు జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ ర్యాగింగ్ అంశాన్ని ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంటున్నదని, ఎవరైతే ర్యాగింగ్ కు పాల్పడతారో వారు చట్టరీత్యా తప్పు చేసిన వారవుతారని, అలాంటి వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలిపారు. కళాశాలల్లో ర్యాగింగ్ జరగకుండా ప్రతి వైద్య కళాశాలకు మెంటర్లను ఏర్పాటు చేయడమే కాకుండా, ర్యాగింగ్ నిరోధక కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని , ఎక్కడైనా ర్యాగింగ్ కు పాల్పడినా, ర్యాగింగ్ రూల్స్ కు వ్యతిరేకంగా ప్రవర్తించినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని, ఎలాంటి రికమండేషన్లు పనిచేయవని, విలువైన జీవితాన్ని విద్యార్థులు కోల్పోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఏవైనా సమస్య ఉంటే విద్యార్థులు తమ దృష్టికి తీసుకురావాలని, ర్యాగింగ్ వంటి వాటికి పాల్పడవద్దని సూచించారు .తల్లిదండ్రులు ఎంతో కష్టపడి విద్యార్థులను చదివిస్తారని, ఒక డాక్టర్ గా రాణించేందుకు ఎంతో కష్టపడి నీట్ రాయడంతో పాటు, 5 సంవత్సరాలు ఎంబిబిఎస్ విద్యను అభ్యసించాల్సి ఉంటుందని, సమాజంలో ఒక మంచి డాక్టర్ గా సేవలందించే విషయంపై వైద్య విద్యార్థులు దృష్టి సారించాలని, ముఖ్యంగా తల్లిదండ్రులను బాధపెట్టకుండా వారి గురించి ఆలోచించాలని ఆమె వారికి హితబోధ చేశారు. ర్యాగింగ్ వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తుందన్నారు. ర్యాగింగ్ చేస్తే కళాశాల నుండి బహిష్కరణకు గురి కావడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదవుతాయని, దీనివల్ల జీవితమే నాశనం అయిపోతుందని తెలిపారు. నల్గొండ వైద్య కళాశాలపై వచ్చిన ర్యాగింగ్ అంశం తీవ్రంగా పరిగణించి సీసీటీవీ ఫుటేజీలను సైతం పరిశీలించడం జరుగుతున్నదని ఆమె స్పష్టం చేశారు. ఇకపై వైద్య కళాశాలలో ఆకస్మికంగా విద్యార్థుల గదులను తనిఖీ చేయడం జరుగుతుందని, ఎవరైనా తప్పు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అదే సమయంలో ఏవైనా సమస్యలు ఉంటే విద్యార్థులు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకు రావాలని, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ లేదా నల్గొండ ఆర్డిఓ కు తెలియజేయాలని సూచిస్తూ వారి ఫోన్ నెంబర్లను విద్యార్థులకు తెలియజేశారు.స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ , స్థానిక ఆర్డిఓ అశోక్ రెడ్డి ,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, అధ్యాపక బృందం ఉన్నారు

## జిల్లా పోలీస్ కార్యాలయంలో వందేమాతర గేయాలా పన.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.(లోకల్ గైడ్).1875 నవంబర్ 7న బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గేయాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులు,సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ వందేమాతరం గేయలాప నను అలపించారు.

## మృతుల కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్ట్ చేయూత- తిరుమలాయపాలెం మండలంలోని 28 గ్రామాల్లో 60 కుటుంబాలకు ఆర్థికసాయం పంపిణీ

### ప్రతి కుటుంబానికి రూ. 10 వేలు చొప్పున అందజేత



తిరుమలాయపాలెం : లోకల్ గైడ్ :తిరుమలాయపాలెం : నిరుపేద, సామాన్య కుటుంబాలను ఆదుకోవడంలో ఎప్పుడూ ముందుండే పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్... తిరుమలాయపాలెం మండలంలో మరోసారి తమ మానవత్వాన్ని చాటుకుంది. అక్టోబర్ 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు వివిధ కారణాల వల్ల మరణించిన వ్యక్తుల కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ట్రస్ట్ తరపున శుక్రవారం సహాయక కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలో నడుస్తున్న పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఈ నెలలో మండలంలో మరణించిన ఒక్కో కుటుంబానికి రూ. 10,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేసింది.- 28 గ్రామాల్లో 60కుటుంబాలకు సాయం పంపిణీఈ సహాయం పంపిణీ చేసిన గ్రామాల జాబితాలో వెదుళ్లచెర్వు, పిండిప్రోలు, తెట్టెలపాడు, దమ్మాయిగూడెం, జింకలగూడెం, గోల్ తండా, పాతర్లపాడు, తిప్పారెడ్డిగూడెం, జల్లేపల్లి, హైదర్ సాయిపేట, పడమటి తండా, చింతల తండా (చంద్రు తండా), మేడిదపల్లి, ఇస్లావత్ తండా, సుబ్లేడు, హస్నాబాద్, రఘునాధపాలెం, మంగలిబండ తండా, కాకరవాయి, ఏనుకుంట తండా, సోలీపురం, పైనంపల్లి, బచ్చోడు తండా, బచ్చోడు, బీరోలు, ఎర్రగడ్డ, కొక్కిరేణి, తిరుమలాయపాలెం గ్రామాలు ఉన్నాయి. మొత్తం 28గ్రామాల్లోని 60 కుటుంబాలకు ఈ ఆర్థిక సాయం అందింది. కాంగ్రెస్ నాయకులు, అభిమానుల సానుభూతిఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మంత్రి పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మృతుల కుటుంబాలను ఆత్మీయంగా పలకరించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్టకాలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తమ ట్రస్ట్ ద్వారా అందిస్తున్న ఈ సహాయం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై ఆకస్మిక దాడులు రూ.12,000 జరిమానా.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించబడిన విషయం తెలిసిందే. అయినప్పటికీ కొంతమంది వ్యాపారులు మరియు దుకాణదారులు నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తున్నారని అందిన సమాచారం మేరకు మున్సిపల్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో అనేక దుకాణాల నుండి నిషేధిత ప్లాస్టిక్ కవర్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ.12,000/- జరిమానా విధించబడింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.పౌరులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోరారు. పునర్వినియోగపరచగల వస్తువులను ఉపయోగించడం ద్వారా శుభ్రమైన, పచ్చని నల్గొండ నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సానిటరీ సూపర్ వైజర్ గడ్డం శ్రీనివాస్ , ట్రేడ్ లైసెన్స్ టీంలు జవాన్లు పాల్గొనడం జరిగింది



# భయాన్ని చెదరగొట్టి లక్ష్యాల దిశగా!- వ్యక్తిత్వ శిక్షణా తరగతుల్లో మానవ విలువలతో స్ఫూర్తి నింపిన ఉపన్యాసాలు- ముఖ్య అతిథిగా పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం :, లోకల్ గైడ్ :ఖమ్మం : డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సిద్ధాంతాలు, విలువలు, స్వప్నాలు ప్రేరణగా%"% ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం దానవాయిగూడెంలోని బాలికల గురుకులంలో వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఒక వ్యక్తి ఎదిగితేనే ఒక కుటుంబం ఎదుగుతుంది కుటుంబం ఎదిగితేనే సమాజం, దేశం ఎదుగుతుంది." అని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పిల్లల్లో ఉన్న భయం, సందేహాలను తొలగించి, స్పష్టమైన లక్ష్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసం అనే మూడు మంత్రములు జీవిత విజయానికి పునాది అని సూచించారు. కష్టాలు వచ్చినప్పుడల్లా తలవంచి వెనక్కి తగ్గడం కాకుండా, మేల్కొని ముందుకు సాగాలని ప్రేరణనిచ్చారు.కర్తవ్యబాధ్యత, క్రమశిక్షణ, తల్లిదండ్రుల ప్రేమ-త్యాగాల గొప్పతనం పై తీసుకున్న పలువురు వక్తల ఉపన్యాసాలు విద్యార్థినిలను కదిలించాయి. కొంతమంది విద్యార్థినిలు తమ తల్లిదండ్రుల గురించి మాట్లాడేటప్పుడు భావోద్వేగానికి లోనయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ దుర్గ, అధ్యాపక బృందం, డైరెక్టర్లు దాసరి రంజిత్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పౌరులలో దేశభక్తి భావాలను పెంపొందించేందుకు వందేమాతర జాతీయగీతం సామూహి కాలాపన . జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).పౌరులలో దేశభక్తి భావనను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వందేమాతర జాతీయ గీతం సామూహికాలాపన కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలో కలెక్టర్ కార్యాలయ సిబ్బందితోపాటు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో వందేమాతరం జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని వందేమాతర జాతీయ గీతాన్ని సామూహికంగా ఆలపించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ రోజు చారిత్రక దినమని , బాధ్యతగల పౌరులుగా ప్రతి ఒక్కరి మనసులలో నిలిచిపోతుందని అన్నారు. వందేమాతర గీతానికి మరోసారి దేశవ్యాప్తంగా ఒక గుర్తింపు రావడానికి ఇది మంచి అవకాశమని అన్నారు.వందేమాతర జాతీయగీతం కలెక్టర్ కార్యాలయం తో పాటు, జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ,సంస్థలు, విద్యా సంస్థల్లో పాడడం జరిగిందని తెలిపారు. జాతి, మత, కుల, ప్రాంతీయ భావన లేకుండా, దేశానికి మంచి గుర్తింపు వచ్చేలా వందేమాతర జాతీయ గీతం సామూహిక ఆలాపన ఉపయోగపడుతుందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమాజ సేవలో మరింత ముందుకు వెళ్లి మరిన్ని సేవలు అందించాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సమాజ సేవలో మరింత ముందుకు వెళ్లి మరిన్ని సేవలు అందించాలని వయోవృద్ధుల ట్రిబునల్ కౌన్సిల్ మెంబర్ మాధగో ని బిక్షపతి గౌడ్ పిలుపునిచ్చారు. న్యాయవాది మామిడి ప్రమీల వెల్ ఎడ్యుకేషన్ అండ్ పీస్ కౌన్సిల్ నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా నల్లగొండ శివాజీ నగర్ లో న్యూ వెల్ ఆర్గనైజేషన్ సెంటర్ ఫర్ ఉమెన్ ఆధ్వర్యంలో డాక్టర్ మామిడి ప్రమీలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాదగోని బిక్షపతి మాట్లాడుతూ పేదలు, బలహీన వర్గాలకు ఉచిత న్యాయం సహాయం అందించాలన్నారు. సన్మాన గ్రహీత డాక్టర్ మామిడి ప్రమీల మాట్లాడుతూ ఈ డాక్టరేట్ తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఇకముందు మరింత పట్టుదలతో సమాజ సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పల్లి వీరయ్య, ఎన్ భీమ అర్జున్ రెడ్డి, వెంపటి దుర్గమ్మ, మేడి సావిత్రి, డాక్టర్ ప్రియాంక ,నారపాక అంజి ,శ్రవణ్ కుమార్ ,రజిత, జ్యోతి, రమాదేవి, ఎం పద్మమ్మ, మామిడి స్నేహ తదితరులు పాల్గొన్నారు.

## కొండ మల్లేపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .

రోడ్డు ప్రమాదాల పైన ప్రత్యేక దృష్టి సారించి నివారణ చర్యలు తీసుకోవాలి.

గ్రామ పోలీసు అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా పని చేయాలి. శాంతి భద్రతల పరిరక్షణకు అధికారులు

,సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలు అందుబాటులో ఉంటూ పని చేయాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలో కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆకస్మిత తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు,స్థితిగతులు గురించి యస్.ఐ ను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలు, సిబ్బందికి కేటాయించిన కిట్లను పరిశీలించడం జరిగింది.స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్ర విచారణ చేపట్టి చట్టప్రకారం శిక్ష పడే విధంగా కృషి చేయాలని అన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతీ రోజు గ్రామానికి సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్ , పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పిడియస్ రైస్ అక్రమ



రవాణా,జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని , అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచాలని ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు,ఓవర్ స్పీడ్,ట్రిపుల్ డ్రైవింగ్,మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్, సీఐ నవీన్ కుమార్ ఎస్.ఐ రమేష్ మరియు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# నర్సింగ్ కళాశాల మిగిలి ఉన్న పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :గద్వాలలో రూ.30 కోట్ల నిధుల అంచనాతో నిర్మించిన నర్సింగ్ కళాశాల భవన ప్రారంభోత్సవానికి మిగిలి ఉన్న పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. శుక్రవారం గద్వాల పట్టణ శివారులోని పరమాల గ్రామం వద్ద నిర్మిస్తున్న నర్సింగ్ కళాశాల, క్రిటికల్ కేర్ యూనిట్ భవన నిర్మాణ పనులను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. భవనం ప్రారంభించుకున్నాక ఎలాంటి సమస్యలు లేకుండా అవసరమైన ఇతర పనులు ఏమైనా ఉంటే ఇప్పుడే ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అంతర్గత రహదారులు, నీటి వసతి, ఫర్నిచర్, ఇతర సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. అనంతరం క్రిటికల్ కేర్ యూనిట్ భవన నిర్మాణ పనులను వివిధ బ్లాక్ లలో తిరుగుతూ క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణ పనుల మ్యాపును పరిశీలించి తగు సూచనలు చేశారు. అలాగే నూతనంగా నిర్మించి ప్రారంభించిన జిల్లా ఆసుపత్రి భవనంలో నిర్వహిస్తున్న మెడికల్ కళాశాలలో వివిధ విభాగాలను పరిశీలించి విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. కళాశాల భవనం పై అంతస్థులో మెడికల్ కళాశాల బాలికలకు వసతి ఇబ్బందులు లేకుండా అవసరమైన పనులన్నీ పూర్తి చేయాలన్నారు. నర్సింగ్ కళాశాల భవనం ప్రారంభించుకున్నాక కలెక్టరేట్ వెనక వైపు పాత ఎస్పీ భవనంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాల భవనంలో మెడికల్ కళాశాల బాలురకు వసతి సౌకర్యం కల్పించేందుకు పరిశీలించాలని ఆదేశించారు. గద్వాలలో రూ. 130 కోట్ల నిధుల అంచనాతో నిర్మించనున్న మెడికల్ కళాశాలకు త్వరలోనే శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, టీజీఎంఎస్ఐడిసి (తెలంగాణ గవర్నమెంట్ మెడికల్ సర్వీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్, ఏఈ ఎండి రహీం, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ఇందిర, మెడికల్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ నాగేశ్వర రావు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# దర్బార్ స్ట్రీట్ లో అడ్డగోలు రెట్లు.

- నా హోటల్ నా ఇష్టం అంటూ ఉద్రేక సమాధానం.

- హోటల్ పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్.




లోకల్ గైడ్/ తాండూర్: వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ పరిధిలోని దర్బార్ స్ట్రీట్ హోటల్ లో ప్రతి ఐటమ్ మీద అడ్డగోలుగా రేట్లు విధిస్తూ సామాన్యులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా ఇంత రేట్లు ఏంటి అని అడిగితే ఉద్రేకంతో సమాధానం ఇస్తూ కస్టమర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోతున్నారు.అంతేకాకుండా ఇది నా హోటల్ నా ఇష్టం మున్సిపల్ కార్యాలయానికి పన్నులు చెల్లిస్తున్నానంటూ ఘాటుగా సమాధానం ఇస్తున్నారని అటుపక్క వెళ్లే ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే దర్బార్ స్ట్రీట్ హోటల్ పైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## 2వ రోజు అట్టహాసంగా జోనల్ స్థాయి క్రీడా పోటీలు

క్రీడలతో ఆత్మవిశ్వాసం డిస్టిక్ కోఆర్డినేటర్ సాయిలత



వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7 లోకల్ గైడ్ తెలంగాణ : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 11వ జోనల్ స్థాయి2025-2026 బాలుర క్రీడాలు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల శివారెడ్డిపేట వేదికగా గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. వికారాబాద్ జిల్లా డిస్టిక్ కో ఆర్డినేటర్ సాయి లత వివిధ గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్స్ తో కలిసి క్రీడాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు క్రమశిక్షణ అలవరుతుందని, ఓర్పుతో జట్టుగా పనిచేయడం అలవాటవుతుందని, తద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సాయిలత అన్నారు. క్రీడా పోటీలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని సూచించారు. ఈ క్రీడోత్సవంలో కొత్తగాడి, మోమిన్పేట్, బంటారం, ఇబ్రహీంపట్నం మొదలగు వివిధ గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ జోనల్ స్థాయి క్రీడా పోటీలో వికారాబాద్ రంగారెడ్డి జిల్లాలోని 10 విద్యాసంస్థల నుంచి 800 మందికి పైగా విద్యార్థులు వివిధ క్రీడా భాగాలలో పోటీ పడుతున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థులకు అట్లాంటిక్స్ తో పాటు , కబడి, ఖో ఖో, హ్యాండ్ బాల్, వాలీబాల్, టెన్నికాయిట్ తో పాటు చెస్, క్యారమ్స్ పోటీలను నిర్వహించనున్నారు శుక్రవారం నిర్వహించిన క్రీడా పోటీలకు శివ రెడ్డిపేట్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కొత్తగాడి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఇబ్రహీంపట్నం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, కోకట్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, మోమిన్పేట్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులను అభినందించి కరచలనం చేసి విద్యార్థులను ప్రోత్సహించారు. శుక్రవారం మధ్యాహ్నం నాటికి బాస్కెట్బాల్ పోటీలలో ఇబ్రహీంపట్నం గురుకుల పాఠశాల విద్యార్థులు మొదటి స్థానంలో నిలువగా, బ్యాట్మెంటన్ క్రీడా పోటీల్లో శివరెడ్డిపేట్ గురుకుల పాఠశాల విద్యార్థులుమొదటి స్థానంలో నిలిచాయి. మిగతా గురుకుల పాఠశాలల విద్యార్థులు శనివారం ముగింపు కార్యక్రమానికి వివిధ రకాల పోటీలకు హోరా హోరీగా తల పడుతున్నట్లు డిస్టిక్ కో ఆర్డినేటర్ సాయిలత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపల్స్ వ్యాయమ ఉపాధ్యాయులు సిబ్బంది తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరానికి 150 ఏళ్లు వార్షికోత్సవం సందర్భంగా

- పఠాన్ చేరు లో గ్యాంగ్ జాతీయ గేయం ఆలాపన



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): దేశ స్వాతంత్రోద్యమంలో కోట్ల మంది భారతీయులలో స్ఫూర్తి నింపిన వందే మాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు. ఏడాది పొడవునా అంటే 7 నవంబర్ 2026 వరకు కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వందేమాతరం గేయాన్ని బంకించంద్ర చటర్జీ రచించారు. వందేమాతర గేయం తొలిసారి చటర్జీ రచించిన ఆనంద్ మట్ నవలలో ప్రచురింపబడింది. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించా లని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. నవంబర్ 7న ఉదయం 10 గంటలకు దేశవ్యాప్తంగా అందరూ వందేమాతరం ఆలపించా లని కోరింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఆ రోజున పౌరులు, విద్యార్థులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, పోలీసులు, వైద్యులు, ఉపాధ్యాయులు, దుకాణదారులు ఇతర వర్గాల ప్రజలంతా పాల్గొనాలని ఆదేశాలలో స్పష్టం చేసింది. విద్యాలయా లతో పాటు జిల్లా, మండల స్థాయి వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించింది. ఈ సందర్భంగా పఠాన్ చేరు నియోజకవర్గం భారతినగర్ డివిజన్ ఎల్ఐజిలో వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి, శరత్, నారాయణ, నందారెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్, జనార్ధన్ రెడ్డి, కనకరాజు, కిషోర్, జనార్ధన్, రఘు రెడ్డి, కటిక లక్ష్మణ్, రాజేశ్వరి, సుధాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సరికొత్త విధానంతో మోకాల నొప్పులకు శాస్త్ర చికిత్స రోబోటిక్ సర్జరీ ద్వారానే సాధ్యం .




ఖమ్మం: లోకల్ గైడ్ :ఖమ్మం : స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్ హైదరాబాద్ సోమాజిగూడ డాక్టర్ సునీల్ దాచేపల్లి మాట్లాడుతూ... మోకాలు మార్పిడి అనేది ఇప్పుడు కామన్ అయిందని , ఫిజియోథెరపీ చేపిస్తే బాగా నొప్పులు మరియు బెడ్ రెస్ట్ తీసుకోవాలని , నెలలు తరబడి ట్రీట్మెంట్ చేయించుకున్న తర్వాతకూడా ఫెయిల్ అయ్యే అవకాశాలు ఉంటాయని ప్రజలలో చాలామందికి ఎన్నో అపోహలు , ఎన్నో భయాలు ఉన్నాయి . ఇప్పుడు నిజంగా చెప్పాలంటే మోకాలు మార్పిడి అనేది విజయవంతమైన ఆపరేషన్ అని అన్నారు . మోకాల నొప్పులకు ట్రీట్మెంట్ చేసుకున్న తర్వాత చాలామందికి నొప్పి రిలీఫ్ వచ్చి నార్మల్ లైఫ్ లాగానే తమ పనులు తము చేసుకుంటున్నారు . ప్రపంచంలోనే ప్రతి సంవత్సరం లక్షల్లో మోకాల నొప్పుల ఆపరేషన్లు అవుతున్నాయి .మోకాలు మార్పిడి చేసుకోవడం ద్వారా చాలా లాభాలు ఉన్నాయని నొప్పులు తగ్గిపోయి రిలీఫ్ గా ఉంటారు . అనవసరంగా నొప్పుల మందులు వాడకుండా కిడ్నీలు కాపాడుకోవచ్చు . బ్రతికినంత కాలం వాళ్ళ కాల మీద వాలే నడవచ్చు . మోకాలు నొప్పి వచ్చాక మెడికల్ ఫిట్నెస్ , ఫిజికల్ ఫిట్నెస్ లేకపోతే ఆపరేషన్ చేయడం కుదరదు . జీవితాంత కాలం మంచం మీదనే ఉండాల్సి వస్తది . ఇప్పుడు లేటెస్ట్ అప్డేట్ ఏందంటే రోబోటిక్ సర్జరీ . ఇది ప్రస్తుతం చేసే మోకాల మార్పిడి కంటే ఆధునిక పద్ధతి . నడిచేటప్పుడు అడుగులు ఒకటి లేదా రెండు డిగ్రీల తేడాలు వేస్తే తొందరగా మోకాళ్ళ చిప్పలు అరిగిపోతాయి . రోబోటిక్ సర్జరీ ద్వారా అయితే ఒకటి లేదా రెండు డిగ్రీల తేడాలలో అడుగులు వేస్తే చిప్పలు అరగవు తేడా రాకుండా ఉంటుంది . కొత్త చిప్పలు ఎక్కువ రోజులు మనకు సుమారు 30 నుండి 35 సంవత్సరాలు వరకు రావచ్చు . రోబోటిక్ సర్జరీకి చేసే గాయం చిన్నగా ఉంటుంది , నొప్పి తక్కువ ఉంటుంది , లోపల కట్ చేసేది కూడా తక్కువగా ఉంటుంది . తొందరగా నడవడం జరుగుతుంది . రోబోటిక్ సర్జరీ చేసిన నాలుగు గంటల నుండే నడవవచ్చు . రెండు నుండి మూడు రోజుల్లో హాస్పిటల్ నుంచి డిశ్చార్జి అయ్యి వెళ్లిపోవచ్చు . ఫిజియోథెరపీ చేసే సమయంలో నొప్పులు తక్కువగా ఉంటాయి , ఆ తర్వాత క్రింద కూర్చోలేము అని పేర్కొన్నారు . కావున సరికొత్త విధానంతో మోకాల నొప్పులకు శాస్త్ర చికిత్స రోబోటిక్ సర్జరీ ద్వారానే సాధ్యం అని అన్నారు .

## రాజేందర్ నగర్ లోని ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.




రాజేంద్రనగర్, ( లోకల్ గైడ్ ): రాజేంద్రర్ నగర్ లోని ఈవీఎం గోడౌన్ ను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి శుక్రవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్ర స్థాయి సందర్శన చేసినట్లు తెలిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ తో పాటు రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జీ రాములు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## సామూహిక వందేమాతరం గీతాలాపన లో పాల్గొన్న.ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. శ్రీజ



ఖమ్మం : లోకల్ గైడ్ :శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటీతో 150 ఏళ్లు పూర్తయ్యాయని తెలిపారు. వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరూ ఈ భావనను మనసులో నిలుపుకోవాలని తెలిపారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్



అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కర్రోళ్ల సురేందర్ ఇంటి గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే,మాజీ జడ్పిటిసి

మాజీ ఎమ్మెల్యే చల్లపల్లి ప్రతాపరెడ్డి,

మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి.



లోకల్ గైడ్ కొత్తూరు.:కొత్తింట్లో సంతోషంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తూరు మున్సిపాలిటీలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోల్ల సురేందర్ నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతనంగా నిర్మించిన ఇంటిలో కర్రోళ్ల సురేందర్ సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.అందుకు భగవంతుడు అన్ని విధాలుగా దీవించి ఆశీర్వదించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్,యువ నాయకుడు ఎర్రవెల్లి నవీన్ చారి, రవీందర్ యాదవ్,శివ,కొండారెడ్డి సుమన్,కర్రోళ్ల రవి, రామచంద్రయ్య, రవి,తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆదేశాల్ని ధిక్కరించిన గంగారం అక్రమ నిర్మాణం

### -సర్కిల్ 21 అధికారుల నిర్లక్ష్యం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ పరిధిలోని గంగారం ప్రాంతంలో కోర్టు ఆదేశాలను పక్కనబెట్టి అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. రోడ్డు నడుపాయం లేకుండా, ఎలాంటి సెట్‌బ్యాక్ లేకుండా బహుళ అంతస్తుల భవనాలు నిర్మాణం జరుపుతుండటం ఆందోళన కలిగిస్తోంది. సర్కిల్ 21 అధికారులు నోటీసులు ఇచ్చినట్లు చెప్పినా, చర్యలు తీసుకోకుండా చేతులు దులుపుకున్నట్లు కనిపిస్తోంది. బిల్డర్‌పై క్రిమినల్ కేసు నమోదై నప్పటికీ పనులు ఆగకపోవడం, పోలీసుల సహాయంతోనైనా పనులు నిలిపివేయకపోవడం ప్రజలలో ఆగ్రహం రేకెత్తిస్తోంది. రాబోయే రోజులలో ఫైర్ ప్రమాదాలు సంభవిస్తే ఫైర్ ఇంజిన్ కూడా చేరలేని పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పాట్ పనులు కూడా కొనసాగుతుండగా, అధికారులు మౌనం వహించడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. డిప్యూటీ కమిషనర్ వెంటనే అక్రమ నిర్మాణాలను ఆపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నివాసితులు డిమాండ్ చేస్తున్నారు.

## వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలి.

### చదువుతో పాటు కళలు, క్రీడాల్లో రాణించాలి.

### యువత కళ నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి వేదిక యువజనోత్సవాలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్).జిల్లా స్థాయి యువజనోత్సవాలు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అడిషినల్ కలెక్టర్ సీతా రామారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల పల్లెల్లోని యువతలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు తెలంగాణ ప్రభుత్వం యువజన ఉత్సవాలకు శ్రీకారం చుట్టిందని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.చదువుతో పాటు కళలు, కళా ప్రదర్శనలు ఆటల్లో యువతను ప్రోత్సహిస్తోంది. అందులో భాగంగా ఏడు కేటగిరీల్లో ప్రదర్శనలకు అవకాశం ఇస్తూ జిల్లా స్థాయి యువజన కళాకారుల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలని, లక్ష్యాలను సాధించేందుకు ప్రయత్నం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడ, స్పోర్ట్స్ అధికారి వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్, చివ్వెంల మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యలిది అంజద్ అలీ, డీసీసీ అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వంటిపి మల్లేష్ గౌడ్, చెంచల నిఖిల్ నాయుడు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నూతన సబ్ రేషన్ షాపులను ప్రారంభించిన తహసిల్దార్




తుర్కపల్లి, నవంబర్ 7 (లోకల్ గైడ్)జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తుర్కపల్లి మండలంలో రెండు నూతన రేషన్ సబ్ సెంటర్ లను ప్రారంభించినట్లు తాసిల్దార్ దేశ్యా నాయక్ అన్నారు.శుక్రవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి రేషన్ షాపు నుండి ప్రతి నెల రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి రేషన్ బియ్యం తీసుకోవడం ఇబ్బందిగా గుర్తించి జేతురామ్ తండాకు, గొల్లగూడెం రేషన్ షాప్ నుండి రామోజీ నాయక్ తండా వాసుల నిమిత్తం వారి తండాలో రేషన్ నూతన సబ్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతన రేషన్ సబ్ సెంటర్లను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని గ్రామస్తులు తండావాసులు జిల్లా కలెక్టర్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రఘురామారావు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## వందేమాతరం భరతమాత గౌరవానికి ప్రతీక..

## వందేమాతర గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి శక్తిగా నిలిచింది..

### ఈ గీతాన్ని ప్రేరణగా తీసుకుని వికసిత్ భారత్ లక్ష్యంగా నేటి యువతరం ముందుకు నడవాలి..

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులునెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..



( లోకల్ గైడ్ షాద్ నగర్ )వందేమాతర గీతం వెలువడి నేటితో 150 సంవత్సరంలోకి అడుగిడుతున్న నేపథ్యంలో షాద్ నగర్ పట్టణంలో కాకతీయ హై స్కూల్ లో కాకతీయ టెక్నో స్కూల్ డైరెక్టర్ వంశీ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవానికి ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.వారితో పాటు మల్చలం మురళి, టౌన్ అధ్యక్షులు హరిభూషణ్ , మఠం ఋషికేష్, మల్చలం రాము, గజ్జల ప్రవీణ్, రామకృష్ణ యాదవ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూఇది కేవలం ఒక గీతం కాదని, ఇది భారత మాత గౌరవానికి ప్రతీక! అని అన్నారు.ఇది మన స్వాతంత్ర్య పోరాట యోధుల రక్తంలో ఉత్సాహం నింపిన శక్తి! అని అన్నారు.బంకిమ్ చంద్ర చటర్జీ వందేమాతరం గీతాన్ని రాసి, స్వాతంత్ర్య సమరంలో మన యోధులకు ప్రేరణనిచ్చారని అన్నారు.భగత్ సింగ్, సుభాష్ చంద్ర బోస్, వీర సావర్కర్ వంటి మహనీయులు "వందే మాతరం" నినాదంతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కదిలించారని అన్నారు.కానీ ఈ రోజుల్లో కొంతమంది వందేమాతర గీతాంన్ని ద్వేషిస్తున్నారని, ఈ గీతం అన్ని మతాల వాళ్ళను కలుపుకుంటూ పోతుందని అన్నారు.వందేమాతరం గీతాన్ని ప్రేరణ గా తీసుకొని వికసిత్ భారత్ లక్ష్యంగా నేటి యువతరం ముందు కొనసాగాలని అన్నారు.ఇందులో భాగంగా విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా మైనార్టీలకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారా ...?

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే అజారుద్దీన్ కు మంత్రి పదవి

### మైనార్టీల సంక్షేమాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

### మైనార్టీల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ బీఆర్ఎస్

### బీఆర్ఎస్ హయాంలో మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట

### షాదీముబారక్, షాదీఖాన, ఇమామ్‌లకు గౌరవ వేతనం ఇచ్చింది, మైనార్టీ పిల్లల కోసం రెసిడెన్షియల్ ఏర్పాటు చేసింది బీఆర్ఎస్

### బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముస్లింలను గుర్తించి డిప్యూటీ సీఎంతో పాటు హొంశాఖను అప్పగించారు

### జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో సీనియర్ నేత రవీందర్ యాదవ్





( లోకల్ గైడ్ షాద్ నగర్ )కాంగ్రెస్ పాలనలో ఏనాడైనా మైనార్టీలకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారా ...? కేవలం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇచ్చారని అని షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వై. రవీందర్ యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎలాగైనా ముస్లింల ఓట్లు కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. కాంగ్రెస్ మాయమాటలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత అఖండ విజయం సాధిస్తుందని అన్నారు.మైనార్టీల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ బీఆర్ఎస్రాష్ట్రంలోని మైనార్టీల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు.బీఆర్ఎస్ హయాంలో మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ మైనార్టీల సంక్షేమంలో భాగంగా షాదీముబారక్, షాదీఖాన, ఇమామ్‌లకు గౌరవ వేతనం ఇవ్వడంతో పాటు మైనార్టీ పిల్లల కోసం రెసిడెన్షియల్ ఏర్పాటు చేసిందన్నారు. బీఆర్ఎస్ అధినేత ముస్లింలను గుర్తించి డిప్యూటీ సీఎంతో పాటు హొంశాఖను అప్పగించారని, ఇది బీఆర్ఎస్ హయాంలో ముస్లింలకు దక్కిన గౌరవమన్నారు.

## : ఆర్థికంగా ఎరుకల సామాజిక వర్గాన్ని ఆదుకోవాలి

## కులవృత్తులను కోల్పోతున్నా ఎరుకల సామాజిక వర్గం



మంచిర్యాల్ నవంబర్ 7 లోకల్ గైడ్:స్థానిక మంచిర్యాల జిల్లా కలెక్టర్ ముందు తెలంగాణ ఎరుకల ప్రజాసమితి జిల్లా అధ్యక్షులు ఉంద్రాల ఎల్లయ్య గారి ఆధ్వర్యములో ఒక రోజు దీక్షను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ దీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి విచ్చేసి వారు మాట్లాడుతూ (1) పందుల పెంపకందారులకు ప్రతి కుటుంబానికి 5 ఎకరాల భూమి ఇవ్వాలి. (2) కార్పొరేషన్ మరియు మున్సిపల్ పరిధిలో పందుల చంపడం జరిగింది. పందుల యజమానులకు కార్పొరేషన్, మున్సిపాలిటీలలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. (3) శాస్త్రీయ పద్ధతిలో పందుల పెంపకం కోసం ప్రభుత్వమే శిక్షణ ఇప్పించి 100% సబ్సిడీతో పందుల ఫామ్స్ ఏర్పాటు చేయాలి. (4)ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్లు బడ్జెట్ కేటాయించాలి. (5) తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఎరుకల మహిళకు రూ.2500/- లు ఇవ్వాలి. (6) మంచిర్యాల మున్సిపాలిటి పరిధిలో నిర్మించియున్న షట్టర్లలో పంది మాంసం దుకాణం కోసం 10 షటర్లు కేటాయించాలి. (7) ఇండ్లు లేని ప్రతి ఎరుకల కుటుంబానికి 100 గజాల స్థలం కేటాయించి ఇండ్లు కట్టించి ఇవ్వాలి. (8) బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రతి ఎరుకల కుటుంబానికి 10 లక్షల ఋణాలు ఇవ్వాలి. (9) జిల్లా కేంద్రంలోని ఏకలవ్య కమ్యూనిటి హాల్ 10 గుంటల స్థలం కేటాయించాలి. (10) జిల్లా కేంద్రంలో ఏకలవ్య విగ్రహం ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలి. (11) ప్రతి ప్రైవేట్ పాఠశాల మరియు కళాశాలలో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచిత విద్య అందించాలి. (12) ప్రతి ఎరుకల మహిళా గ్రూపు సంఘానికి 10 లక్షల రూ.లు వడ్డీ లేకుండా ఇవ్వాలి. (13) ప్రత్యేక ఎస్.టి. కమీషన్ ను ఏర్పాటు చేయాలి.. (14) డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉ న్న ప్రతి ఎరుకల నిరుద్యోగికి 100% సబ్సిడీతో ఆటోలు ఇప్పించాలి. (15) వివిధ శాఖలో వున్న ఎస్.టి. బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి కోరారు ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రెవెల్లి ఓదెలు, జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథుల మహేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉంద్రాల రవి, జిల్లా ఉపాధ్యాక్షులు ఉంద్రాల అశోక్, జిల్లా కోశాధికారి దుగ్యాల సంతోష్, జిల్లా సహాయ కార్యదర్శ దుగ్యాల సుభాష్, జిల్లా ప్రచార కార్యదర్శి జగన్నాథుల సంతోష్, చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు దుగ్యాల రవి కుమార్, చెన్నూర్ మండలాధ్యక్షులు జగన్నాథుల బాపు, కోటపల్లి మండలాధ్యక్షులు ఉంద్రాల సంతోష్, వేములపల్లి మండలాధ్యక్షులు జగన్నాథుల సంతోష్ మరియు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి.

## - ఘాజీపూర్ గ్రామ మాజీ సర్పంచ్ వీరప్ప.

### - రోడ్డు మరమ్మత్తులను చేపట్టాలంటూ గ్రామస్తుల నిరసన.



లోకల్ గైడ్/ తాండూర్: ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలంటూ ఘాజీపూర్ బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ వీరప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దేముల్ మండల పరిధిలోని ఘాజీపూర్ గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వీరప్ప మాట్లాడుతూ... తాండూర్ సంగారెడ్డి ప్రధాన రహదారి పూర్తిగా అధ్వానంగా తయారైంది. పెద్దేముల్ నుంచి తాండూర్ వెళ్లాలంటే సుమారు గంట సమయం పడుతుంది. గుంతల రహదారిపై వెళ్లాలంటే నిత్యం నరకయాతన అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజుల క్రితం చేవెళ్ల రోడ్డు ప్రమాదం అందర్నీ కలిచివేసిందన్నారు. తక్షణమే స్థానిక ఎమ్మెల్యే స్పందించి రోడ్డుపైనే ఏర్పడిన గుంతలను బాగు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. లేదంటే ముందు ముందు పెద్ద ఎత్తున గ్రామస్తులమందరం కలిసి ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు రఘు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ, శుభాకార్యాలలో పాల్గొన

## బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్) షాద్ నియోజకవర్గంలో జరిగిన వివిధ వివాహాలకు, శుభాకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి వారితో పాటు బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, చేగు సుధాకర్, లష్కర్ నాయక్, మిద్దె గణేష్, బోయ శంకర్,అనిల్ కుమార్ గౌడ్,రంగన్న గౌడ్, బోయ అశోక్,కుడుముల బాల్ రాజ్, కృష్ణ యాదవ్,రాజు నాయక్, తదితరులు ఉన్నారు..

## ప్రపంచ చరిత్రలో అక్టోబర్ విప్లవం స్ఫూర్తిదాయకం

### మానవ అభివృద్ధికి మతోన్మాదం ఫాసిజం ఎంతో ప్రమాదకరం

### రష్యన్ విప్లవ వార్షికోత్సవ సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.



వరంగల్ రూరల్ ప్రతినిధి(లోకల్ గైడ్):బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ దోపిడీ విధానాలకు ప్రత్యామ్నాయ సమ సమాజాన్ని ఆచరణలో నిరూపించిన రష్యన్ అక్టోబర్ విప్లవం ప్రపంచ చరిత్రలో ఎంతో ఆదర్శంగా నిలిచిందని అదే స్ఫూర్తితో మతోన్మాదం యుద్ధోన్మాదం ఫాసిజంకు వ్యతిరేకంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శుక్రవారం రోజున ఎంసిపిఐ(యూ) నగర కమిటీ ఆధ్వర్యంలో రష్యన్ అక్టోబర్ విప్లవ 108వ వార్షికోత్సవాల సందర్భంగా సామ్రాజ్యవాద యుద్ధ మతోన్మాద పాసిజంనకు వ్యతిరేకంగా కామ్రేడ్ ఎగ్గని మల్లికార్జున్ అధ్యక్షతన వరంగల్ పార్టీ కార్యాలయంలో సమావేశం జరుగగా దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ సామ్రాజ్యవాద దోపిడీ విధానాలకు నిరంకుషత్వ నియంతృత్వ పాలనలకు ప్రత్యామ్నాయంగా కార్మిక రాజ్యాన్ని స్థాపించి శ్రామికులకు అండగా నిలిచిన రష్యన్ విప్లవం ప్రపంచ మానవాళికి దిశా నిర్దేశం చేసిందని సమాజ అభివృద్ధిలో కీలక భూమిక పోషించే భూ పంపిణీ, కార్మిక, మహిళా హక్కులను సంపదలను అందరికీ సమానంగా దక్కేలా చేసి సమ సమాజం వైపు అడుగులు వేసి వేగుచుక్కలా నిలిచిందని అన్నారు. వివిధ ప్రాంతాలుగా విడిపోయి ఉన్న రష్యాను ఐక్యం చేసి శాంతిని నెలకొల్పి సోషలిస్టు రష్యాగా ఏర్పడి ఆదర్శంగా నిలిచిందని అదే స్ఫూర్తితో ప్రపంచంలో పెరిగిపోతున్న యుద్ధోన్మాదానికి సామ్రాజ్యవాద నియతృత్వానికి మతోన్మాద దోపిడీ పద్ధతులకు వ్యతిరేకంగా శ్రామికులంతా ఐక్యంగా ఎర్ర జెండా పట్టుకుని పోరాడాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. దేశంలోని పెట్టుబడుదారి మతోన్మాద దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు సామాజిక శక్తులు ఐక్యంగా నిలబడి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పరిచే విధంగా కృషి జరగాలని ఎం సి పి ఐ (యు) ప్రయత్నిస్తున్నదని ఈక్రమం దారులు చీలి ఉన్న కమ్యూనిస్టులను ఒక్కటి చేసేందుకు దేశంలోని కొన్ని కమ్యూనిస్టు పార్టీలతో చర్చలు జరుపుతున్నదని అన్నారు. వర్గ సామాజిక జెమిలి పోరాటాలను ఉధృతం చేసేందుకు కార్యాచరణ రూపొందించిందని అన్నారు. అందులో భాగంగానే ఈనెల ఏడు నుంచి 17 వరకు అక్టోబర్ విప్లవ వార్షికోత్సవాల సందర్భంగా సామ్రాజ్యవాద యుద్ధ మతోన్మాద దోపిడీ విధానాలను నిరసిస్తూ సభలు సమావేశాలు జరుపుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, యూపీఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, ఏరియా కార్యదర్శులు గణిపాక ఓదేలు, మహమ్మద్ మెహబూబ్ పాషా, పరిమళ, గోవర్ధన్, రాజు, నగర నాయకులు మాలి ప్రభాకర్, మాలోత్ ప్రత్యూష, తాటికాయల రత్నం, సింగారపు దాస్, పోలేపాక రవీందర్, కలకోటి శ్యామ్, సునీత, దామెర రమేష్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



## దుబ్బ రూప మృతి పట్ల సంతాపం తెలిపిన ఎమ్మెల్సీ శంకర్ నాయక్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్).మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బరూప ఆకస్మిక మరణం పట్ల డిసిసి అధ్యక్షుడు,ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ సంతాపం తెలిపారు.ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తనతో పాటు చురుకుగా పాల్గొన్నదని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం చేపట్టిన దుబ్బ రూప ఆ కార్యక్రమం విజయవంతం చేయడంలో తన వంతు కృషి చేశారని అన్నారు.దుబ్బ రూప మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## దుబ్బ రూప పార్థివదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నేతలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్). మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్ సతీమణి దుబ్బ రూప బ్రెయిన్ స్ట్రోక్ తో శుక్రవారం ఉదయం హైదరాబాదులోనూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందగా సాయంత్రం నల్గొండలోని దేవరకొండ రోడ్ లో ఆమె స్వగృహానికి పార్థివ దేహాన్ని తీసుకువచ్చారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య తదితరులు దుబ్బ రూప పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి.

- ఏఎస్ జిఎంకె వ్యవస్థాపకులు ముజీబ్ ఖాన్.

- శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత.

లోకల్ గైడ్/ తాండూర్: కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, టైలరింగ్ లాంటి ఉచిత శిక్షణలను ప్రతి నిరుద్యోగ




యువత సద్వినియోగం చేసుకోవాలంటు ఏఎస్ జీఎంకే ట్రస్ట్ వ్యవస్థాపకులు మొహమ్మద్ ముజీబ్ ఖాన్ సూచించారు. శుక్రవారం తాండూర్ లోని ఏఎస్ జిఎంకే ట్రస్ట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సంపత్ కుమార్ హజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎంకే ట్రస్ట్ వ్యవస్థాపకులు మహమ్మద్ ముజీబ్ ఖాన్ మాట్లాడుతూ.. ప్రతి నిరుద్యోగ యువత కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, టైలరింగ్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఇది కేవలం మైనార్టీలకే కాకుండా కుల మతాలకతీతంగా అన్ని కులాల వారు వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు.కంప్యూటర్ కి సంబంధించి ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుంచి ఆరు గంటల వరకు ఉచితంగా శిక్షణ ఇవ్వబడుతుంది.అదేవిధంగా స్పోకెన్ ఇంగ్లీష్ తో పాటు మహిళలకు టైలరింగ్ శిక్షణ కూడా ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆసక్తి కలిగిన వారు ఆధార్, ఒక ఫోటో తీసుకురావాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ముజీబ్ ఖాన్, మహమ్మద్ ఉమామి, డాక్టర్ సంపత్ కుమార్, మోయిద్, నహీం అక్తర్, అబ్దుల్ మతిన్, వసీం బారీ, అబ్దుల్ వహాద్, హాజీమ్ ఖాన్, ఫయాజ్, డాక్టర్ శేఖర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడులో ప్రతిధ్వనించిన వందేమాతర గీతం




జూలూరుపాడు : లోకల్ గైడ్ : జూలూరుపాడు మండల పరిషత్ కార్యాలయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలను అనుసరిస్తూ మండల పరిషత్ కార్యాలయంలో పాటు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ ఆసుపత్రులు పోలీస్ స్టేషన్లో వందేమాతర గీతం పాడిన వివిధ రకాల ప్రభుత్వ ఉద్యోగులు కార్మికులు ప్రజలు పలు కార్యక్రమాల జాతీయ గీతాన్ని ఆలపించారు.

## విద్యార్థుల టాలెంట్ పెంచడంలో సాయి ఎక్సెంట్ స్కూల్ సూపర్




జూలూరుపాడు : లోకల్ గైడ్ : జూలూరుపాడు మండల కేంద్రాల్లో ఉన్న సాయి ఎక్సెంట్ స్కూల్లో జిల్లా జనవిజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో నవంబర్ ఏడో తారీకు శుక్రవారం పాఠశాల స్థాయి చెక్ ముఖి టాలెంట్ టెస్టు నిర్వహించన ప్రిన్సిపాల్ ఈ పరీక్ష ద్వారా విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ పట్ల సరియైన అవగాహన పెరుగుతుంది మూఢనమ్మకాలు మీద అవిశ్వాసము కలిగి ఈ మూఢనమ్మకాలు సమాజంలో విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ పరిజ్ఞానం మీద పరిసరాల మీద మంచి అవగాహన కలిగి మంచి సాంకేతికమైన పరిజ్ఞానంతో విద్యలో రాణించుటకు అవకాశం ఉంటుంది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి లక్ష్మీనరసయ్య విద్యార్థులకు వివరించారు.ఇందులో గెలుపొందిన విజేతలకు ఈనెల 21వ తారీకున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూలూరుపాడు నందు మండల స్థాయి చెక్కిముకి టాలెంట్ టెస్ట్ ఉంటుంది అని తెలియజేసినారు ఈరోజు పాఠశాల స్థాయిలో సుమారుగా 50 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు సూరపనేని శాంత కుమారి రామ్ శెట్టి శ్రీనివాసరావు పి రామనాథం ఎన్ గురుమూర్తి జి వెంకటేశ్వర్లు ఎం ఉమా పి మా మహేశ్వరి బి సునీత వి శకుంతల పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా సామూహిక వందేమాతరం గేయాలాపన వేడుక.

పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులు.



నిర్మల్ : లోకల్ గైడ్ :కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం జాతీయ గేయం వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, సామూహిక వందేమాతరం ఆలాపన కార్యక్రమం నిర్వహించారు. మొదటగా కలెక్టర్, అధికారులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర సంగ్రామంలో వందేమాతరం గేయం ఎంతోమంది సమరయోధుల్లో స్వాతంత్ర్య ఉద్యమ కాంక్షను రగిలించడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. బంకించంద్ర చటర్జీ, 1875 నవంబర్ 07 న జాతీయ గేయం 'వందేమాతరం' రచించడం జరిగిందని వివరించారు. జాతీయ గేయం, జాతీయ గీతం భారతదేశ సమైక్యత, దేశభక్తిని పెంపొందించడంలో నేటికీ కీలక భూమిక



పోషిస్తున్నాయని వివరించారు. ఈరోజు వందేమాతరం ఆలాపన కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహించడం ఎంతో గర్వించదగ్గ విషయమని చెప్పారు. ప్రజలంతా దేశభక్తి, దేశంపై గౌరవం కలిగి ఉండాలని అన్నారు. జాతీయ గేయం స్పూర్తితో అధికారులంతా ఉన్నత భావాలను కలిగియుండి, దేశాభివృద్ధిలో నిరంతరం తోడ్పాటును అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా వందేమాతరం చారిత్రాత్మక ప్రాముఖ్యతపై అందరికీ అవగాహన కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. వందేమాతరం గేయ ఆలాపన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 7 : (లోకల్ గైడ్ ప్రతినిధి)జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు ఒకటే సూచన చేయదలచుకున్నా..2004 నుంచి 2014 వరకు పదేళ్ల రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది.2014 నుంచి 2023 వరకు రాష్ట్రంలో బీఆరెస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది కాంగ్రెస్, బీఆరెస్ అభివృద్ధిని పోల్చి చూసి ఓటు వేయండి.. హైదరాబాద్ లో అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్, మెట్రో, నాలెడ్జ్ సెంటర్స్, ఐటీ, ఫార్మా ఇలా%ౌ% అన్ని రంగాల అభివృద్ధికి కాంగ్రెస్ బీజం వేసింది ఐటీఐఆర్ హైదరాబాద్ రాకుండా చేసింది బీఆరెస్, బీజేపీ కాదా?కాంగ్రెస్ తీసుకున్న ప్రణాళికలతోనే హైదరాబాద్ ఆదాయం పెరిగింది వరదల్లో హైదరాబాద్ మునిగిపోతే కిషన్ రెడ్డి కేంద్రం నుంచి చిల్లిగవ్వ తీసుకురాలేదు సచివాలయంలో





ఆలయం కూల్చేస్తే కిషన్ రెడ్డి స్పందించలేదు కాళేశ్వరం కట్టి లక్ష కోట్లు గోదావరిపాలు చేశారు.ప్రగతి భవన్ కేసీఆర్ కు, ఆయన కుటుంబానికి మాత్రమే ఉపయోగపడింది కొడుకు కోసం వాస్తు సరిద్దడానికి ఉన్న సచివాలయాన్ని కూల్చి కొత్తది కట్టింద్రు సచివాలయం నిర్మిస్తే ఎవరికైనా ఉద్యోగాలు వచ్చాయా? ఎవరికైనా పనికొచ్చిందా పేద ప్రజలకు ఆ సచివాలయంతో ఏమైనా ప్రయోజనం ఒనగూరిందా ఫోన్ ట్యాపింగ్ కోసం కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకున్నారు సద్దాం హుస్సేన్ లా ప్రాణభయంతో తనను తాను కాపాడేందుకు ప్రగతి భవన్ లో బుల్లెట్ ప్రూఫ్ బాత్రూమ్ లు కట్టుకుండు 8 లక్షల 11 వేల కోట్ల అప్పుతో మాకు రాష్ట్రాన్ని అప్పగించారు ఆనాడు కాంగ్రెస్ ఏర్పాటు చేసిన విద్యా సంస్థలే మనకు అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చాయి కాంగ్రెస్ ఇచ్చిన ఐటీఐఆర్ ను రద్దు చేయడం తప్ప వీళ్లు ఒక్క అదనపు ఎయిర్ పోర్టునైనా తెచ్చారా..పదేళ్లలో మెట్రోను ఒక కిలోమీటరైనా విస్తరించారా నగర విస్తరణతో పాటు మెట్రో విస్తరణ ఎందుకుచేయలేదు?కాంగ్రెస్ మొదలు పెట్టిన సాగునీటి ప్రాజక్టులను పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదు?పదేళ్లలో 20 లక్షల కోట్ల బడ్జెట్ ను ఏం చేశారో సమాధానం చెప్పాలి కాంగ్రెస్ నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డును కూడా అమ్ముకున్నారు పదేళ్ల కోసం కొత్త ప్రణాళికలు రచిస్తున్నాం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేసుకుంటున్నాం హైదరాబాద్ నగర ప్రజల కోసం పరితపించిన పీజేఆర్, శశిధర్ రెడ్డిని హైదరాబాద్ బ్రదర్స్ అనేవారు ఇప్పుడు కిషన్ రెడ్డి, కేటీఆర్ ను బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారు మెట్రో, గోదావరి జలాలు, ఎలివేటెడ్ కారిడార్లు, ఫ్యూచర్ సిటీని బ్యాడ్ బ్రదర్స్ అడ్డుకుంటున్నారు మేం వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్ పోర్టు లకు అనుమతులు తీసుకొచ్చాం మరిన్ని ఎయిర్ పోర్టులకు అనుమతులు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం డ్రై పోర్టు ఏర్పాటు కోసం గ్రీన్ ఫీల్డ్ హైవేను నిర్మించేందుకు అనుమతులు తెచ్చుకున్నాం ఎలీ లిల్లీ లాంటి కంపెనీ 1 బిలియన్ డాలర్స్ ఫార్మాలో పెట్టుబడులు పెడుతోంది రెండేళ్లలో ఒక ఏడాది ఎన్నిక కోడ్ తో అభివృద్ధి జరగలేదు..మిగిలిన ఏడాదిలో 3 లక్షల కోట్లు పెట్టుబడులు తెచ్చాం వేలాది కోట్లు తెచ్చి నగర విస్తరణకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం తెలంగాణ ప్రజలకు ఉపయోగంలేని ప్రగతి భవన్, కాళేశ్వరం, కమాండ్ కంట్రోల్, సచివాలయం చూపించి ఇంకా ఎన్నాళ్ళు కాలం గడుపుతారు కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్లు దండుకుని దోచుకున్నారు తప్ప ప్రజలకు ఉపయోగపడే పని చేశారా? ఉద్యోగాల భర్తీ చేశాం కేటీఆర్ తీసుకొచ్చింది కేవలం గంజాయి, డ్రగ్స్ మాత్రమే. మీ బావమరిది బావమరిది డ్రగ్స్ తీసుకుని దొరికింది నిజం కాదా? నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన మీరు చేసిన ఏ ఒక్క ప్రాజెక్టునైనా చూపించండి నగర అభివృద్ధిపై బ్యాడ్ బ్రదర్స్ ఇద్దరూ ఎక్కడ చర్చకు వచ్చినా మేం సిద్ధంగా ఉన్నాం నగరాన్ని అభివృద్ధి చేయాలంటే ప్రజా ప్రతినిధుల సహకారం ఉండాలి అందుకే జూబ్లీహిల్స్ గెలవాల్సిన అవసరం ఉంది బీజేపీ, బీఆరెస్ సహకరించి ఉంటే నగరాన్ని మరింత అభివృద్ధి చేసుకునే వాళ్లం మెట్రో విస్తరణ చేసుకుందాం, గోదావరి జలాలు తెచ్చుకుందాం, మూసీ ప్రక్షాళన చేసుకుందాం ఎందుకు మూసీ ప్రక్షాళన అడ్డుకుంటున్నావ్ కిషన్ రెడ్డి? ఎందుకు కేటీఆర్ కు లొంగిపోయావ్? నగరంలోని 695 చెరువులలో 44 చెరువులను బీఆరెస్ కబ్జా చేసింది మీరు ఆక్రమించుకున్న చెరువులను విధించినందున హైడ్రా పై విషం చిమ్ముతున్నారు బతుకమ్మ కుంటను ఆక్రమించుకున్న ఎడ్ల సుధాకర్ రెడ్డి ఎవరు బీఆరెస్ కాదా? సున్నం చెరువు, నల్ల చెరువును ఆక్రమించుకుంది నిజం కాదా..వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మించి నగరంలో రోడ్లపై నీళ్లు నిలవకుండా చేసింది హైడ్రా కాదా? ఈగల్ ఫోర్స్, హైడ్రా పై కేటీఆర్ కక్ష పెట్టుకున్నాడు హైడ్రా ఎక్కడ తప్పు చేసిందో చెప్పు నిజ నిర్ధారణ కమిటీ వేద్దాం కేసీఆర్ కుటుంబంతో ఉండే వాళ్ళందరినీ హరీష్ బీఆరెస్ నుంచి బయటకు పంపేశారుబయట వాళ్ళందరికీ విజయవంతంగా బయటకు పంపాడు ఇప్పుడు ఇంట్లో కవితను కూడా బయటికి పంపేలా చేశారు. వీళ్లా తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడేది. కేటీఆర్, కిషన్ రెడ్డిమేమేమైనా మీ ఆస్తులు అడుగుతున్నామా? అభివృద్ధికి సహకరించాలని అడుగుతున్నాం విజ్ఞత కలిగిన జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచనతో ఓటు వేయండి.. కాంగ్రెస్ ను గెలిపించండి హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తాం గంజాయి, డ్రగ్స్ కనిపిస్తే తొక్కి నార తీస్తాం.. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్ ను అభివృద్ధి చేస్తాం జూబ్లీహిల్స్ లో ఒక్కసారి కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వండి నవీన్ యాదవ్ ను రౌడీ అని మాట్లాడుతున్నారు.. ఎవరు రౌడీ?దీపావళి పండుగ రోజున గంజాయి కొట్టేవాడు రౌడీ అవుతాడా.. పేదోళ్లకు అండగా నిలబడేవాడు రౌడీ అవుతాడా? అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇస్తే మీ ఏడుపుఎందుకు? హరీష్ రావు నేను సచివాలయం రావట్లేదని మాట్లాడుతున్నాడుసచివాలయంలో చేయాల్సినవి సచివాలయంలో చేస్తున్నాం కమాండ్ కంట్రోల్ మా తాతదా? క్యాంపు ఆఫీస్ లా ఉపయోగిస్తున్నా..రోజుకు 18 గంటలు పనిచేస్తున్నా సర్వేలపై చర్చ అనవసరం కొన్ని పొలిటికల్ పార్టీలు వారికి అనుకూలంగా సర్వే ఫలితాలు ప్రకటించుకున్నాయి నిజం నవంబర్ 14 న అందరికీ తెలుస్తుంది బీఆరెస్ ను ఓడించండి.. బీజేపీ డిపాజిట్ గల్లంతు చేయండి..ఏ ఎన్నికలైనా నా ఎన్నిక అనుకునే పనిచేస్తా ఈ ఎన్నికలో బీఆరెస్ ఓటమి ఖాయం, బీజేపీ డిపాజిట్ పోవడం ఖాయం మరి బండి సంజయ్ హిందువులు బీజేపీ తో లేరని దీన్ని రిఫరెండంగా భావిస్తారా? ఇందుకు బండి సంజయ్ ఒప్పుకుంటారా? కిషన్ రెడ్డికి లేని బాధ.. బండి సంజయ్ కు ఎందుకు?

## నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కేరళ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి తనయుడు సి ఉమెన్ చెప్పారు



హైదరాబాద్ నవంబర్ 7 : (లోకల్ గైడ్ ప్రతినిధి) శుక్రవారం నాడు నవీన్ కుమార్ యాదవ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలు బీసీలు మైనార్టీలు అందరూ



కలిసి నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు రాహుల్ గాంధీ నాయకత్వంలో నవీన్ గెలుపు తథ్యమని ఆయన పిలుపునిచ్చారు అన్ని వర్గాల ప్రజలు నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేయాలని సోనియాగాంధీకి ఆయన గెలుపును బహుమతిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేయన్నారని ఆయన చెప్పారు బలహీన వర్గాల నాయకుడైన నవీన్ యాదవ్ గెలుపు కోసం అన్ని వర్గాల కృషి చేయాలని ఆయన మరోసారి విజ్ఞప్తి చేశారు రేపటి నుంచి జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారం చేయనున్నట్టు ఆయన తెలిపారు

## ఆడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



నిర్మల్ : లోకల్ గైడ్ : సారంగా పూర్ మండలం ఆడెల్లి గ్రామంలోని శ్రీ మహా పోచమ్మ అమ్మవారిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శుక్రవారం దర్శించుకున్నారు. ఆడెల్లి నూతన దేవాలయ ప్రారంభోత్సవం, పోచమ్మ అమ్మవారి విగ్రహ పునః ప్రతిష్టాపన వేడుకల సందర్భంగా కలెక్టర్ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ కు ఆలయ పండితులు, అధికారులు స్వాగతం పలికారు. నూతన ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు అమ్మవారి ఆశీర్వచనాలు, మంగళహారతులు, తీర్థప్రసాదాలు కలెక్టర్ కు అందజేశారు. శాలువాతో సన్మానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, సర్వాంగ సుందరంగా నూతన ఆలయం ప్రారంభించుకొని, అమ్మవారి కొత్త విగ్రహాన్ని ప్రతిష్టించుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించాలని చెప్పారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రావు, ఆలయ కమిటీ చైర్మన్ భోజా గౌడ్, ఈవో భూమయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## శంషాబాద్ లోని కూరగాయల మార్కెట్ ముందున్న ఫ్లై ఓవర్ పై లారీ దగ్ధం



శంషాబాద్, ( లోకల్ గైడ్ ): శంషాబాద్ లోని కూరగాయల మార్కెట్ ముందున్న ఫ్లై ఓవర్ పై నడుస్తున్న లారీలో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. లారీ డ్రైవర్ సద్దాం అప్రమత్తమై లారీని పక్కకు ఆపికిందకుదూకి ప్రాణాలు కాపాడుకున్నాడు. ఈ సంఘటన శంషాబాద్ పోలీసుల పరిధిలో శుక్రవారం ఉదయం 64 నిమిషాలకు చోటుచేసుకుంది. మేడ్చల్ జిల్లా మల్కాజ్ గిరి నుంచి కర్ణాటకకు సజ్జల లోడుతో వెళ్తున్న లారీ ( టి ఎస్ 05 యూ బి4389) శంషాబాద్ లోని కూరగాయల మార్కెట్ ముందు ఫ్లై ఓవర్ బ్రిడ్జి పైకి రాగానే లారీ ఇంజన్లో నుంచి అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయని ఓ బైక్ అతను డ్రైవర్ కు చెప్పాడు. ఈ మంటలను గమనించిన డ్రైవర్ లారీని పక్కకు ఆపి కిందకు దుకాడు. నిమిషాల వ్యవధిలోనే లారీ ముందు భాగం నుండి క్యాబిన్ మొత్తం గా దట్టమైన మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంపై స్థానికుల సహాయంతో పోలీసులకు సమాచారం అందించడంతో శంషాబాద్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపు చేసేందుకు పోలీసులు ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. దీంతో ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ స్టేషన్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. అయినప్పటికీ క్యాబిన్ ముందు భాగం పూర్తికగా దగ్ధం కావడమే కాకుండా లారీలో ఉన్న కొంత సరుకు కూడా మంటల్లో కాలిపోయింది. డ్రైవర్ సద్దాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న శంషాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిజమైన లబ్దిదారులకే ఇవ్వాలి..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై అధికారులు పర్యవేక్షించాలని టిడిపి పట్టణ అధ్యక్షులు టి మణి రాం సింగ్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని 70వేలుడిపాజిట్ చేయండని అమాయకులను బురిడీ కొట్టిస్తున్న చోటామోటా కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని లబ్ధిదారులను రక్షించాలని ఆయన అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం ఇప్పటికే పక్కదారి పట్టి మధ్య దళారుల చేతివాటంతో అనర్హులు ఎగిరేసుకుపోగా,భూమి ఉన్నవారికి మొదటి ప్రాధాన్యం అంటూనే,ఇంటి భూమి ఉన్న వారికి సైతం ఈ పథకం దక్కడం లేదని అన్నారు.ఆయా వార్డులలో కౌన్సిలర్లు వార్డు కమిటీ సభ్యులు ఇండ్లు పంచుకోగా వారి దయదాక్షిన్యాలపై మిగిలితే ఇచ్చారని,అమెరికాలో ఉన్న వారి పేరు మీద కూడా ఇందిరమ్మ ఇల్లు వచ్చాయనేది ఒక ప్రచారం ఉందని,ఈ విషయాలపై సంబంధిత అధికారులు వేగవంతంగా విచారణ జరపాలని,నిజమైన అర్హులైన పేదవారికి ఇంటి స్థలం ఉన్న వారిని లబ్ధిదారులుగా గుర్తించి సత్వరమే ఇందిరమ్మ ఇల్లు కేటాయించి,ఈ పథకాన్ని పక్కదారి పట్టిస్తున్న ఇంటి దొంగలను గుర్తించి ఎమ్మెల్యే చొరవ తీసుకుని,జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇంటి పథకాన్ని ప్రభుత్వమే ఇంటి నిర్మాణాలు చేపట్టి లబ్ధిదారులకు అందేవిధంగా అర్హులను గుర్తించి కేటాయించాలని,లేనిపక్షంలో ఇందిరమ్మ ఇంటి పథక అర్హులైన పేదలతో చేపట్టే ఆందోళన కార్యక్రమాలకు ప్రభుత్వం,సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు రామటెంకి హరిబాబు,గోమాస రాజన్న,గోనే నర్సింహులు,దుర్గం లక్ష్మణ్,ఎస్ కె అస్గర్ పాష,గద్దెల ప్రవీణ్,గద్దెల రోహిత్,తోట లింగయ్య,కొత్తూరి నారాయణ,గోదారి రాజయ్య,గైన తిరుపతి,మేకల రాజయ్య,పుల్లూరి పోశం,మాసాడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయుల గుండె చప్పుడు 'వందే మాతరం.' జాతీయ గీత వార్షికోత్సవాన్ని ప్రారంభించిన సుందర్ రాజ్ యాదవ్

మాస్టర్జీ ఎన్ సీసీ కేడెట్ల నేత్రత్వంలో ఘనంగా ఉత్సవాలు

అంబేద్కర్ సెంటర్ నుంచి అమరవీరుల స్థూపం వరకు భారీ ర్యాలీ




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హనుమకొండలో మార్మోగిన వందేమాతర గీతాలాపన,వందే మాతర స్ఫూర్తిని చాటి చెప్పిన మాస్టర్జీ విద్యాసంస్థలు,త్రివర్ణ పతాకాలతో మాస్టర్జీ ఎన్ సీసీ కేడెట్ల కవాతుహనుమకొండ,భారతదేశ చరిత్రలో అత్యంత ముఖ్యమైన 'వందేమాతరం' జాతీయ గేయం 150వ వార్షికోత్సవం శుక్రవారం నాడు వరంగల్ నగరంలోని హనుమకొండలో ఘనంగా ప్రారంభమైంది. మాస్టర్జీ ఎన్ సీసీ 8 (టి) గర్ల్స్ బెటాలియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని కుడా మాజీ చైర్మన్, ఓబీసీ చైర్మన్ ఎస్. సుందర్ రాజ్ యాదవ్ ప్రారంభించారు. కల్నల్ రవీంద్ర కుమార్, కమాండింగ్ ఆఫీసర్ రవి సహా మాస్టర్జీ ఎన్ సీసీ 8 (టి) గర్ల్స్ బెటాలియన్ కవాతు చేసిన ఈ కార్యక్రమానికి సుందర్ రాజ్ యాదవ్ ముఖ్యాతిథిగా హాజరయ్యారు. హనుమకొండ బాలసముద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి వందే మాతర నినాదం చేశారు. భారీ ఎత్తున హాజరైన ఎన్ సీసీ కేడెట్స్, మాస్టర్జీ డిగ్రీ, పీజీ విద్యార్థులు సహా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలం శ్రీనివాస్, మాస్టర్జీ డిగ్రీ, పీజీ ఎఎన్ ఓ లయన్ ఎస్. కీర్తనమాల తో పాటు సుందర్ రాజ్ యాదవ్, అతిథులంతా వందేమాతర గీతం ఆలపించడంతో వరంగల్ నగరమంతా గీతాలాపనతో మార్మోగింది. జాతీయ జెండాలు చేతబూని హనుమకొండ అంబేద్కర్ విగ్రహం నుంచి అదాలత్ సెంటర్ లోని అమరవీరుల స్థూపం వరకు కవాతు నిర్వహించారు. ప్రదర్శకుల నినాదాలతో 'వందే మాతరం' నినాదం మిన్నంటింది. ఈ సందర్భంగా కుడా మాజీ చైర్మన్, ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ వందేమాతర నినాదం కోట్లాది మంది భారతీయులను ఏకం చేసిందని, స్వరాజ్య పోరాటంలో ప్రజలందరినీ ఒకే తాటిపై నడిపి బ్రిటీష్ పాలనకు చరమగీతం పాడడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. బంకించంద్ర ఛటర్జీ కలం నుండి జాలువారిన ఈ జాతీయం గీతం స్వాతంత్ర్య పోరాటంలో సమరశంఖమై గర్జించిందని కొనియాడారు. ఆ అద్భుతం అవిష్కృతమై ఈ రోజుకు సరిగ్గా 150 సంవత్సరాలు పూర్తయిందని, అందుకే అప్పుడు, ఇప్పుడు వందేమాతర గీతం భారతీయుల గుండె చప్పుడై నిలించిందని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. ప్రతిరోజూ పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా వి దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత భావాలు విద్యార్థుల్లో బలపడతాయని, ఈ గీతం ద్వారా జాతీయ భావాన్ని గుండెల నిండా నింపుకోవాలని సూచించారు. భిన్నత్వంలో ఏకత్వం, పుట్టిన భారత గడ్డపై ఈ గీతం విన్న ప్రతిసారీ ఈనాటికి కూడా ప్రతి భారతీయుడి గుండెల్లో ఉప్పొంగే భావోద్వేగం దేశంలో పుట్టిన ప్రతీ పౌరుడికి గర్వకారణమన్నారు. ఈ వేడుకల నిర్వహణతో మరొక్కసారి భారతీయుల గుండె చప్పుడు గా నిలిచిన ఈ గీతం, 140 కోట్ల భారత పౌరుల గొంతుకలతో




దేశం ప్రతిధ్వనిస్తోందని సుందర్ రాజ్ యాదవ్ ఉద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో కల్నల్ రవీంద్ర కుమార్, కమాండింగ్ ఆఫీసర్ రవి, మాస్టర్జీ డిగ్రీ, పీజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పోలం శ్రీనివాస్, మాస్టర్జీ డిగ్రీ, పీజీ ఎఎన్ ఓ లయన్ ఎస్. కీర్తనమాల సహా మాస్టర్జీ విద్యాసంస్థల విద్యార్థులు, ఎన్ సీసీ 8 (టి) గర్ల్స్ బెటాలియన్ కేడట్స్, పలు స్వచ్చంద సంస్థల ప్రతినిధులు, సామాజిక ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా వందేమాతర గీతం 150 ఏళ్ల వేడుకలు



మిడ్జిల్ నవంబర్ 7(లోకల్ గైడ్):వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు శుక్రవారం మిడ్జిల్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో వందేమాతర గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.దేశభక్తి ఉత్సాహంతో అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు వందేమాతర గీతాన్ని ఆలపించారు. దేశమాతకు గౌరవం తెలుపుతూ జాతీయ భావనతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్వో రాజు యూపీ ఎంపీడీవో గీతాంజలి కార్యాలయ సిబ్బంది, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బ్రిడ్జ్ పై నిలిచిన అంబులెన్స్.

- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న వాహనదారులు.- కొద్దిసేపు స్తంభించిన రాకపోకలు.



లోకల్ గైడ్/ తాండూర్:టెక్నికల్ ఇష్యూ వల్ల తాండూరులోని బ్రిడ్జిపై అంబులెన్స్ ఒక్కసారిగా ఆగింది. ఈ క్రమంలో బ్రిడ్జిపై కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ అవడంతో వాహనాలు ఎక్కడికక్కడ స్తంభించాయి. అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడాల్సిన అంబులెన్స్ సాంకేతిక కారణాల వల్ల రోడ్డుపై నిలిచింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నా రు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జాతీయ గేయం రచించి150సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వందేమాతరం గీతాలాపన కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించేందుకు బంకిం చంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం వందేమాతరం సామూహిక గీతాలాపనలో పాల్గొనడం ఎంతో ఉత్సాహాన్ని కలిగించిందని జిల్లా ఎస్పి కాంతిలాల్ పాటిల్ అన్నారు.వందేమాతరం గేయానికి 150సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బందితో వందేమాతరం దేశభక్తి గీతాన్ని సామూహికంగా ఆలపించడం గర్వంగా ఉందన్నారు.భారతదేశ స్వాతంత్ర్య సమరంలో వందేమాతరం గేయం అనేకమందిలో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు.ఈ గేయం దేశభక్తి,ఐక్యత,త్యాగం వంటి విలువలను ప్రతిబింబిస్తుందని,ప్రతి భారతీయుడు వందేమాతరంగేయాన్ని గర్వంగా ఆలపించాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ పెద్దన్న,ఆర్ఐ ఎంటిఓ అంజన్న,డిసిఆర్బీ ఇన్ స్పెక్టర్ శ్రీధర్,ఐటీ కోర్ ఇన్ స్పెక్టర్ రవీందర్,జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా సాగాలి

ఇండ్ల నిర్మాణాలు ఇంకా ప్రారంభించని చోట్ల ఎందుకు ప్రారంభం కాలేదో ఆ వివరాలను వారం రోజుల్లో అధికారులు అందజేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై గృహ నిర్మాణ, డిఆర్డిఎ, మెప్మా, ఎంపీడీవోలతో కలెక్టర్ సమీక్షఎంపీడీవోలతో కలెక్టర్ సమీక్షా సమావేశం,హనుమకొండ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి మరింత వేగవంతంగా సాగే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై గృహ నిర్మాణ, డిఆర్డిఓ, మెప్మా, ఎంపీడీవోలతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని మండలాలు, మున్సిపల్ పరిధిలో లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, ఇంకా ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టని లబ్ధిదారుల సంఖ్య, తదితర అంశాలను జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వారం రోజుల్లోగా ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. 295 స్లాబ్ లెవెల్ వచ్చిన ఇండ్లు పది రోజుల్లో లబ్ధిదారులు పూర్తి చేసుకునే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ఎంజిఎన్ఆర్ఇజిఎస్, ఎస్ బి ఎం కింద ఇందిరమ్మ లబ్ధిదారులను ఆ పథకాలకు అనుసంధానం చేయాలన్నారు. ఇంకా లబ్ధిదారులు ఎవరైనా మిగిలి ఉన్నట్లయితే వారిని త్వరగా గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ప్రాంతాలకు సంబంధించి తక్కువ ఇంటి స్థలం ఉన్న లబ్ధిదారులను గుర్తించి వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. మున్సిపల్ పరిధిలో లబ్ధిదారులకు రూ.లక్ష లోపు రుణాలను అందించి త్వరగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించే విధంగా అధికారులు తోడ్పాటును అందించాలన్నారు. 2బీహెచ్ కె ఇండ్ల కు లబ్ధిదారుల ఎంపికను వారం రోజుల్లో గుర్తించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పైలట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని అధికారులు ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు లబ్ధిదారులు త్వరగా పూర్తిచేసునేవిధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా డీఆర్డీవో మేన శ్రీను, గృహ నిర్మాణ శాఖ పీడీ హరికృష్ణ, మెప్మా పీడీ జోనా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ, హౌసింగ్ డిఈలు రవీందర్, సిద్ధార్థ నాయక్, ఎంపీడీవోలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి సంపూర్ణ మద్దతు!



హైదరాబాద్ నవంబర్ 7 : (లోకల్ గైడ్ ప్రతినిధి)టైగర్ చిన్న శ్రీశైలం యాదవ్ అన్న మీద ఉన్న మాకున్న అపారమైన అభిమానంతో, ఈరోజు జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం మా తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాము.ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే నాయకత్వానికి మద్దతుగా, మేమంతా ప్రతీ గల్లీ, ప్రతీ ఇంటి వద్దకు వెళ్లి స్వచ్ఛందంగా ప్రచారం చేస్తున్నాము.నకిరేకంటి కిరణ్ కుమార్, మిర్యాలగూడరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం9848955476

# చెక్ బౌన్స్ కేసులో నేరస్తుడికి సంవత్సరం జైలు శిక్ష...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)చెక్ బౌన్స్ కేసులో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సివిల్ కోర్టు న్యాయమూర్తి జె ముఖేష్ నేరస్తుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష,12లక్షల రూపాయల జరిమానా విధించారని వన్ టౌన్ సిఐ కె శ్రీనివాసరావు తెలిపారు.సిఐ తెలిపిన వివరాల ప్రకారం 2023సంవత్సరంలో బెల్లంపల్లి పట్టణం కన్నాల బస్తికి చెందిన బోల్లు నవీన్ కుమురంభీం జిల్లా తిర్యానీ మండలం గంభీరావుపేటకు చెందిన నేరస్థుడు మేడే శ్రవణ్ ఇచ్చిన10లక్షల చెక్ బౌన్స్ అయిందని తెలిపారు.ఈ మేరకు బాదితుడు బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కేసు వేయగా శుక్రవారం నేరం రుజువు కావడంతో నేరస్థుడికి జైలు శిక్ష,జరిమానా విధించినట్లు సిఐ పేర్కొన్నారు.

# వీధి కుక్కల పై సుప్రీంకోర్టు తీర్పు



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వీధి కుక్కల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది అన్నారు. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో విద్యా సంస్థలు, ఆసుపత్రులు, క్రీడా సముదాయాలు, బస్ డిపోలు, రైల్వే స్టేషన్ల నుంచి వీధి కుక్కలను తీసుకెళ్లాలని తెలియజేశారు.ఆయా ప్రాంగణాల్లో ఉన్న అన్ని కుక్కలను పట్టుకుని శస్త్రచికిత్స చేయించి, వ్యాక్సిన్ వేయించాలని తెలిపారు. శస్త్రచికిత్స తర్వాత వాటిని అదే ప్రదేశాల్లో విడిచిపెట్టరాదని స్పష్టం చేసింది అన్నారు. ఎందుకం టే, శస్త్రచికిత్స తర్వాత వాటిని అదే ప్రదేశాల్లో విడిచిపెడితే సుప్రీంకోర్టు ఇస్తున్న ఆదేశాల ఉద్దేశం వ్యర్థమవుతుందని చెప్పింది.వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ప్రజా భద్రతకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తు లు జస్టిస్ విక్రమ్ నాథ్, సందీప్ మెహతా, ఎన్వీ అంజారియాతో కూడిన బెంచ్ వీధి కుక్కల కాట్ల కేసులపై విచారణ జరుపుతూ ఈ ఆదేశాలు జారీ చేసిందని వారు తెలియజేశారు. వీధి కుక్కల కేసులో పూర్తి తీర్పు త్వరలోనే వెలువడుతుందని అన్నారు.

# వందేమాతరం గీతాన్ని ఆలపించిన పోలీసు అధికారులు సిబ్బంది



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):వందే మాతరం జాతీయ గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో అధికారులు సిబ్బంది వందే మాతరం



గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమం అడిషనల్ డిసిపి లు రవి, ప్రభాకర్ రావు, శ్రీనివాస్ తో పాటు ఏసీపీలు ఆర్. ఐలు, ఇన్స్ స్పెక్టర్లు ఇతర పరిపాలన, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరాంఘర్ చౌరస్తాలో ఆగి ఉన్న బస్సును ఢీకొన్న డీసీఎం- పలువురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు

రాజేంద్రనగర్, (లోకల్ గైడ్): ఆరాంఘర్ చౌరస్తాలో ఆగి ఉన్న బస్సు ను వెనకాల నుంచి వచ్చిన డీసీఎం ఢీ కొట్టింది. దీంతో బస్సులో ఉన్న కొందరు ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..... మహబూబ్ నగర్ నుంచి హైదరాబాద్ వస్తున్న ఆర్టిసి బస్సు(టి ఎస్ 07యూ ఏ ఎం 0713) ఆరాంఘర్ చౌరస్తాలో రెడ్ సిగ్నల్ పడటంతో ఆగి ఉంది. శంషాబాద్ నుంచి మెహదీపట్నం వైపు వస్తున్న డీసీఎం (కే ఏ 29 సీ 2138) బస్సును ఢీకొంది. దీంతో బస్సులో ఉన్న కొందరు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ఎలాంటి ప్రాణ నష్టం జరగక పోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఆర్టీసీ డ్రైవర్ ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ జాగృతి కవితా వరంగల్, హన్మకొండ లో పర్యటన

జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):తెలంగాణ జాగృతి జనం బాట ద్వారా నేడు, రేపు 8, 9వ తేదీన వరంగల్ హన్మకొండ జిల్లా ల పర్యటనకు కవితా వస్తున్న సందర్భంగా శుక్రవారం రోజున హన్మకొండ లో తెలంగాణ జాగృతి వరంగల్ హన్మకొండ జిల్లా జాగృతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పత్రిక సమావేశంలో తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్ మాట్లాడుతూ కాజీపేట మండలం టేకులగూడెం గ్రామంలో వరి పంట పరిశీలన చేస్తారు. ఉనికి చర్ల ఎక్స్ రోడ్ దగ్గర జాగృతి జిల్లా శ్రేణులు కవితక్కకు బైక్ ర్యాలీ ద్వారా స్వాగతం తెలియజేస్తారు. తరువాత సమ్మయ్య నగర్ వరద ముప్పు ప్రాంత బాధితులను సందర్శించి ఎంజిఎం హస్పత్రి సీకేఎం హాస్పత్రి ఎస్సార్ నగర్ లాంటి ప్రాంతాలను సందర్శిస్తారు అని అన్నారు. జాగృతి రాష్ట్రా అధికార ప్రతినిధి డా నలమాస శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఈ రాష్ట్రం లో ప్రధాన ప్రతిపక్ష పాత్ర జాగృతి పోషిస్తుందని రైతులను అన్ని వర్గాలను మోసం చేసిన ఈ ప్రభుత్వం ప్రజలను కన్నీళు పెట్టిస్తుందని అన్నారు. వారి గోడు వినటానికి కవిత అక్క జనం బాట చేపట్టారని అన్నారు. రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు మరిపల్లి మాధవి మాట్లాడుతూ మహిళా సాధికరిత ఇవాళ కేవలం కవితక్కకి సాధ్యమని అన్ని జిల్లాలలో మహిళల భద్రతకు పెద్దపీట వేసేలా కవితక్క వారి సంక్షేమం కోసం పాటుపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు పర్లపెల్లి శ్రీశైలం వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మాకల రాణి, మంజుల, వంశీకృష్ణ, సొల్తీ కిషోర్, జన్ను సంతోష్ ,రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని బాచారం, బండ రావిరాలలో వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): అబ్దుల్లాపూర్మెట్ మండలం లోని బాచారం, బండ రావిర్యాల పీసీసీ సెంటర్ లను రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కె చంద్రారెడ్డి సందర్శించి, కొనసాగుతున్న వరి సేకరణ పరిస్థితులను ప్రత్యక్షంగా సమీక్షించారు.ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల ఎలాంటి నష్టం జరగకుండా సేకరించిన వరిధాన్యాన్ని నిర్ణీత తేమ స్థాయికి చేరుకున్న వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే, ఆన్లైన్ ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని, మిల్లర్ రసీదులు సకాలంలో అందేలా చూడాలని, తద్వారా రైతులకు కొనుగోలు చేసిన 48 గంటలలోపే చెల్లింపులు జరగాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన వసతులు ఉండేలా చూసుకోవాలన్నారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని సకాలంలో మిల్లర్లకు పంపించాలని, తూకం వేసి మిషన్లు, గన్ని బ్యాగులను టార్పాలిన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇబ్రహీంపట్నం మండలం మంగళ్పల్లి లోని జయలక్ష్మి రైస్ మిల్లును తనిఖీ చేసారు. అదనపు కలెక్టర్ వెంట డీ సీ ఎస్ ఓ వనజాత, హరీష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం స్ఫూర్తి మంత్రం : డీఐఈఓ ఏవివి కళాశాలలో సామూహిక పూర్తి గీతాలాపన



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):స్వాతంత్రోద్యమ కాలంలో వందేమాతర గీతం స్ఫూర్తి మంత్రంగా పని చేసిందని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. వందేమాతరం గేయం



రచించి 150 ఏళ్లు పూర్తవుతున్న నవంబర్ 7 వ తేదీన పూర్తి గీతాలాపన చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి అన్నారు. ఈ సందర్భంగా ఏవీవీ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులకు వందేమాతర గీతం పూర్తి గీతం యొక్క భావాన్ని తెలియజేసారు. భారతీయుల్లో దేశభక్తిని, స్ఫూర్తి ప్రదాయకమైన భావాలతో కూడిన వందేమాతర గీతం ప్రజలందరిలో ఐకమత్యానికి దోహద పడిందని అన్నారు. గీతాలాపన అనంతరం వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. వందేమాతర గీత విశిష్టతను విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏవీవీ కళాశాలల ప్రిన్సిపాల్ భుజేందర్ రెడ్డి, అధ్యాపకులు శ్రీనివాస రావు, శ్రీనివాస్, అనిత, పీడీ గోపి నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..
## అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి

పాల్గొన్న అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా



అశ్వారావుపేట : లోకల్ గైడ్ : బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు గపిలుపుమేరకు నేడు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు 5మండలాల బిఆర్ఎస్ నాయకులతో కలిసి అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా రహదారులు నరకానికి మార్గాలుగా మారాయని, ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న కనీసం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే లకు చీమకుట్టినట్టు కూడా లేదని, డి ఎం ఎఫ్ టి (మైనింగ్), సి ఎస్ ఆర్ నిధులు ఎక్కడికి వెళ్తున్నాయో అర్థం కావడం లేదని, సిట్/స్టాండ్ ఎమ్మెల్యేలు తప్ప ప్రజల కోసం ప్రజాసంక్షేమం కోసం నిలబడేవారు లేరని, అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో పోసిన రోడ్లు తప్ప కొత్తగా ఒక్క రోడ్డు కూడా పొయ్యలేదని, పొయ్యకపోగా గుంతలు పడ్డ రోడ్లకు సైతం మరమ్మతులు చేసే దిక్కు లేదని, అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో 23కోట్లతో సెంట్రల్ లైటింగ్ మంజూరు చేసి పనులను మొదలు పెడితే రెండు సంవత్సరాలు దాటినా ఆ పనులను పూర్తి చెయ్యకపోవడంతో అశ్వారావుపేటలో నివసించే ప్రజలు, వ్యాపారస్తులు మరియు పట్టణానికి వచ్చే అనేకమంది నరకం చూస్తున్నారని, భారీ వాహనాలు వెళ్ళే క్రమంలో ఆ రాళ్ళు ఎగిరివచ్చి అద్దాలపై పడి పగిలే పరిస్థితి ఉన్న కనీసం కన్నెత్తి చూసిన నాధుడు లేదని, గిరిజన గ్రామాల్లో మంచి నీరు రావడం లేదని, వీధి లైట్లు వెలగడం లేదని, చెత్త ట్రాక్టర్ రావడం లేదు మాహో ప్రబో అని వేడుకున్నా పట్టించుకోవడంలేదని మహిళలు రోడ్డెక్కి తమ బాధను నిరసన రూపంలో తెలియజేస్తున్నారని, నన్ను గెలిపించకపోయినప్పటికి నాకే బాధ వేసి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరానని, గెలిపించిన ప్రజలను గాలికి వదిలేసి ఇంకెవరినో గెలిపించాలని జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో ఎమ్మెల్యే లు అందరు హంగామా చెయ్యడం విచిత్రంగా ఉందని, మణుగూరులో పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి హేయమైన చర్యని, ఏదైనా ఉంటే కోర్టు ద్వారా చూసుకోవాలి కానీ ఇలాంటి రౌడీ రాజకీయాలు చేయడం ఏంటని మండపడ్డారు. రాష్ట్రంలో భయానక వాతావరణాన్ని కాంగ్రెస్ పార్టీ సృష్టిస్తుందని,స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి రావాల్సిన నిధులు వచ్చే దాకా నియోజకవర్గ వ్యాప్తంగా రహదారులపై ఉన్న గుంతలను పూడ్చే వరకు తిరిగి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరై మొదలైన పనులను వెంటనే పూర్తి చేసే వరకు ఈ పోరాటం ఆపేది లేదని, వెంటనే స్పందించి పరిష్కరించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం చేయడానికి ప్రయత్నించిన గ్యాంగు
అరెస్టు చేసిన పాల్వంచ పోలీసులు



పాల్వంచ : లోకల్ గైడ్ : అర్ధరాత్రి 2 గంటల సమయంలో గురువారం పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్ నందు పాల్వంచ సీఐ సతీష్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా అదే ప్రాంతంలో ఒక ఇంట్లో దొంగతనం చేయడానికి వచ్చిన 09 మంది దుండగులను పట్టుకోవడం జరిగింది. కత్తులు,మాస్కులు ఇనుప రాడ్లతో రెండు కార్లతో తిరుగుతూ పట్టుబడిన 09 మందిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిన పాల్వంచ పోలీస్ అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందిచడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో భాద్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవ చేస్తూ,వారి రక్షణ కొరకు పాటుపడే అధికారులు,సిబ్బందికి ఎప్పటికైనా మంచి పేరు లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, సీఐ సతీష్,ఎస్సై సుమన్ కానిస్టేబుళ్ళు హుస్సేన్, అబ్బురాములు పాల్గొన్నారు.

## వందేమాతర గీతానికి
## 150 సంవత్సరాల సందర్భంగా...... సలాం

డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్): శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు జరిగిన వందేమాతరం గీత ఆలాపన లో భాగంగా యావత్ ప్రధానిగా ప్రభుత్వ ప్రైవేటు అన్ని రంగాలలోని ప్రజలందరూ వందేమాతరంకు విలువను గౌరవానించడంలో భాగంగా గీతా అలపనలో గౌరవ వందనం చేయడం జరిగినది అన్నారు. మనం భారతీయునిగా పుట్టడమే ఒక గొప్పతనంగా భావించాలి మన హిందూ ధర్మము ఆచారము వ్యవహారము వ్యవహార శైలి ప్రపంచ దేశాలు మెచ్చుకుంటూ వాడేల్ పాటించాలని ఎంతో ప్రయత్నం చేస్తున్న విదేశీ ప్రజలు కానీ మన వారు గుడ్డిగా ప్రాచార్య దేశాల మోజులో పడి మన దేశ గౌరవాన్ని నిర్వీర్యం చేస్తున్నారు. ఇది భావి తరాల వారికి ఇలాగే అడ్డుపెట్టుకొని పోతూ ఉంటే భావితంలో భారతదేశానికి ఒక తరగతి మచ్చలాగా ఏర్పడుతుంది. కావున ఇప్పటికైనా ప్రజలు మన హిందూ ధర్మాన్ని ఆచార వ్యవహారాలను వ్యవహార శైలిని అనుగుణంగా నడుస్తూ భావి తరాల వారికి దిక్సూచిగా నిలుద్దాం, ఈ కార్యక్రమంలో తూర్పు జర్నలిస్టుల అధ్యక్షుడు జక్కుల. విజయకుమార్, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు. భారతీయుడిగా గర్విస్తున్నాను. మీలో ఒకడిగా డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్. రామన్నపేట, వరంగల్.సెల్.నెంబర్. 8340892985.....

## రహదారి గోతులు పూడ్చివేతకు
## ముందడుగు వేసిన కుంజా సత్యవతి సేవా ఫౌండేషన్



భద్రాచలం : లోకల్ గైడ్ :భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో గల కేకే ఫంక్షన్ హాల్, ఏపీఆర్ స్కూల్, నన్నపనేని స్కూల్ ముందు ఏర్పడిన గోతులను పూడ్చే సేవా కార్యక్రమంను శుక్రవారం కుంజా సత్యవతి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు కుంజా సంతోష్ మాట్లాడుతూ భారీ వర్షాలు, ఇంకా అనేక కారణాల వలన భద్రాచలంలో రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ముఖ్యంగా పట్టణంలోని రాజీపేట ప్రాంతంలో వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజాహిత దృక్పథంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇలాంటి చిన్నచిన్న ప్రజా సేవా కార్యక్రమాలను స్థానికులు స్వయంగా చేపడితే తాత్కాలికంగా అయినా కొన్ని సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని ఆయనన్నారు. ఈ కార్యక్రమంలో కుంజా ధర్మా, పూనెం వీరభద్రం, చినబాబు దొర, బాచినేని రామకృష్ణ, వసుధ ఫౌండేషన్ శ్రీనివాస్ రాజు, ఆవుల సుబ్బారావు, స్టార్ ఫ్లెక్స్ కిరణ్, కృష్ణా శ్రీనివాస్ రావు, బైక్ మెకానిక్ యూనియన్ ప్రెసిడెంట్ భాను, డిపో నాగ, రవి, కుంజా అంజలి, దుర్గ, విజయ, వినోద్, వంశీ, నవీన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపు తథ్యం తీవ్ర స్థాయిలో మండిపడ్డారు కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్ నవంబర్ 7 :( లోకల్ గైడ్ ప్రతినిధి)భారతీయ జనతా పార్టీ వర్సెస్ ఇండియన్ ముస్లిం కాంగ్రెస్ మధ్యే పోటీగోపీనాథ్ మరణంపై సమగ్ర విచారణ జరపాలిగోపీనాథ్ కుటుంబ సభ్యులు, ఆసుపత్రి యాజమాన్యం స్టేట్ మెంట్లను రికార్డు చేయాలిబీజేపీ గెలుపు తథ్యంగోపీనాథ్ ఆస్తులను రేవంత్ రెడ్డి, కేటీఆర్ పంచుకునేందుకు కుట్రలు చేశారుఆస్తి పంపకాల్లో ఇద్దరి మధ్య తేడాలు వచ్చాయిగోపీనాథ్ మరణం వెనుక మిస్టరీ ఉందని ఆయన తల్లే చెబుతోందిఅయినా విచారణ జరపకపోవడానికి కారణం ఇదే..సీఎంకు చిత్తశుద్ధి ఉంటే సమగ్ర విచారణ జరపాల్సిందేలి జూబ్లిహిల్స్ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్, పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదులికాంగ్రెస్, బీఆర్ఎస్ లకు కొమ్ముకాస్తున్నారు.సిగ్గు చేటుతెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి పనిచేస్తున్నాయితెలంగాణ, శుక్రవారం నాడు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించినటువంటి మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, బీజేఎల్పీ ఉప నాయకుడు పాయల శంకర్, గంగిడి మనోహర్ రెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర అధ్యక్షులు వేముల అశోక్, అధికార ప్రతినిధులు జె.సంగప్ప, సోలంకి శ్రీనివాస్, రితేష్ రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ జూబ్లిహిల్స్ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్, పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు కొమ్ముకొస్తున్నారని. ఇది ఒక సిగ్గు చేటు అని అన్నారు తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి పనిచేస్తున్నాయి. కూడబలుక్కునే ఒకరికొకరు తిట్టుకుంటున్నారు. మేం ప్రచార సభలకు అనుమతి కోసం దరఖాస్తు చేస్తే జాప్యం చేస్తూ చివరి నిమిషంలో రద్దు చేస్తున్నారు. ఈరోజు మీనాక్షిపురం(రహమత్ నగర్)లో సాయంత్రం సభకు పర్మిషన్ ఇవ్వాలని ఈనెల 4న దరఖాస్తు చేసుకున్నాం. నిన్నటిదాకా దీనిపై స్పందించలేదు. కానీ పొద్దున ఫోన్ చేసి అనుమతి ఇవ్వడం లేదని, వేరేచోట పెట్టుకోవాలని చెబుతున్నారు. మేం ఎక్కడ సభ పెట్టుకోవాలో కూడా వాళ్లే మాకు చెబుతున్నరంటే ఏమనాలి? కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు మాత్రం ఎక్కడ అడిగితే అక్కడ మీటింగ్ కు అనుమతి ఇస్తున్నారు. చివరి నిమిషంలో ఎక్కడైనా అనుమతి ఇచ్చినా కండీషన్లు పెడుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు డీజేలు పెట్టుకోవడానికి, హంగామా చేయడానికి మాత్రం అనుమతి ఇస్తారు. ఇదేం ద్వంద్వ వైఖరి?. బీజేపీ సభలకు అనుమతిస్తే,ఒక వర్గం ఓట్లు రావనే భయం కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు పట్టుకుంది. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు సీట్లను బీజేపీ గెలుచుకుంది. జూబ్లిహిల్స్ లో బీజేపీ గెలవకూడదనే కుట్రతోనే మా సభలకు అనుమతి ఇవ్వడం లేదు. దొంగ సర్వేల పేరుతో బీజేపీ పోటీలో లేదంటూ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారులి ప్రజల ఆలోచన మాత్రం కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు గుణపాఠం చెప్పాలని ఎదురు చూస్తున్నాయి. ఈ విషయం తెలిసే కాంగ్రెస్ పార్టీ ముస్లింల మెప్పు పొందేందుకు యత్నిస్తోంది. జూబ్లిహిల్స్ ఎన్నికల్లో బీజేపీ వర్సెస్ ఐఎంసీ(ఇండియన్ ముస్లిం కాంగ్రెస్) మధ్యే పోటీ. భారతీయ జనతా పార్టీ వర్సెస్ ఇండియన్ ముస్లిం కాంగ్రెస్ మధ్యే పోటీ. కాంగ్రెస్ కు ముస్లిం ఓట్లు కోసం మాత్రమే యత్నిస్తోంది. హిందువులంతా తమ సత్తా ఏమిటో కాంగ్రెస్ కు రుచి చెప్పాలని కోరుతున్నా. బీఆర్ఎస్ పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ముందే చేతులెత్తేసింది. జూబ్లిహిల్స్ ప్రజలారా అభివృద్ధి కావాలా? అరాచక కావాలా? తేల్చుకోండి. కాంగ్రెస్ గెలిస్తే మజ్లిస్ గెలిచినట్లే,అరాచకాలు, అక్రమాలకు తావిచ్చినట్లే. సీఎం రేవంత్ రెడ్డి ఓట్ల కోసం దిగజారి మాట్లాడుతున్నరు. కాంగ్రెస్ అంటేనే ముస్లింలు అని చెబుతున్నారు. దేశ జవాన్లను అవమానించేలా, హేళన చేసేలా మాట్లాడారు. మాగంటి గోపీనాథ్ మరణం విషయంలో ఆయన తల్లిని మానసిక క్షోభకు గురి చేశారు. కన్న కొడుకును కూడా కొడుకు గోపీనాథ్ ముఖం చూడనీయకుండా చేయడంపై అనేక అనుమానాలున్నయి. నా కొడుకు మరణం ఒక మిస్టరీ అని స్వయానా గోపీనాథ్ తల్లే చెబుతోంది. అసలు గోపీనాథ్ చనిపోయింది ఎప్పుడు? ముందే చనిపోయారని చెబుతున్నారు,ఎవరి కోసమే ఆపారని చెబుతున్నారు. గోపీనాథ్ మరణంపై సమగ్ర విచారణ జరపాలి. గోపీనాథ్ కుటుంబ సభ్యులు, ఆసుపత్రి యాజమాన్యం స్టేట్ మెంట్లను రికార్డు చేయాలి. తన తండ్రిని చూడటానికి రావొద్దంటూ బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ బెదిరించినట్లు గోపీనాథ్ కొడుకే ఆరోపించారు. అయినా సీఎం రేవంత్ రెడ్డి గుండె మాత్రం కరగడం లేదు, స్పందించడం లేదు.ఎందుకంటే గోపీనాథ్ ఆస్తులపై సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి ట్విట్టర్ టిల్లు మధ్య పంపకాల యవ్వారం ఉంది. అందుకే కేసీఆర్ కుటుంబంపై ఉన్న కేసులపై విచారణ జరగడం లేదు.అరెస్టు చేయడం లేదు. గోపీనాథ్ ఆస్తిపాస్తుల పంపకాల్లో కేటీఆర్, రేవంత్ మధ్య గొడవలు స్టార్ట్ అయ్యాయి. వీటికోసమే వీరిద్దరి మధ్య పగలు, పట్టింపులు ఎక్కువయ్యాయి. గోపీనాథ్ చనిపోయాక ఆయన ఆస్తులను వీళ్లిద్దరూ పంచుకున్నారు. దమ్మేంటే గోపీనాథ్ ఆస్తులెన్ని? అవన్నీ ఎటుపోయాయో చెప్పే దమ్ముందా?గోపీనాథ్ మరణం, ఆస్తుల వ్యవహారంపై విచారణ జరిపించే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా?. గోపీనాథ్ మరణంపై స్వయానా తల్లి ఆరోపణలపై ఇంతవరకు కాంగ్రెస్ ఎందుకు స్పందించడం లేదు? సీఎంకు నిజంగా సంబంధం లేదని భావిస్తే.తక్షణమే గోపీనాథ్ మరణం, ఆస్తిపాస్తులపై సమగ్ర విచారణ జరిపించాలి. గోపీనాథ్ మరణం వెనుక ఏం జరిగిందో ఆయన ఎప్పుడు చనిపోయారు? ఎవరికి ఆలస్యంగా చనిపోయినట్లు ఆసుపత్రి యాజమాన్యం ప్రకటన చేసిందో విచారణ జరపాల్సిందే. ఎక్కడైనా ఆస్తుల పంపకాలపై కుటుంబ సభ్యులు కొట్లాడుకోవడం చూశాం. ఇక్కడ మాత్రం గోపీనాథ్ ఆస్తులపై సీఎం రేవంత్, ట్విట్టర్ టిల్లు కొట్లాడుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. గోపీనాథ్ మరణంపై ఆయన అనుచరులకు, బీఆర్ఎస్ క్యాడర్ కు కూడా అనేక అనుమానాలున్నాయి. జూబ్లిహిల్స్ ఎన్నికల్లో గోపీనాథ్ అనుచరులెవరూ ప్రచారం కూడా చేయడం లేదు. ప్రజలకు వాస్తవాలు అర్థమయ్యాయి. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో పరిస్థితులు మారిపోయాయి. బీజేపీ గెలుపు తథ్యం. సర్వే నివేదికల పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ చేస్తున్న కుట్రలు ప్రజలకు అర్థమయ్యాయి. హర్యానా ఎన్నికలుసహా అనేక ఎన్నికల్లో బీజేపీ ఓ. డిపోతుందని సర్వేలు ప్రచారం చేశాయి. ఫలితాలు అందుకు భిన్నంగా వచ్చిన విషయాన్ని గుర్తుంచుకోవాలి. జూబ్లిహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ గెలిస్తే చైన్ స్నాచర్లకు, గంజాయి విక్రేతలకు, సంఘ విద్రోహ శక్తులకు అడ్డాగా మాడపోతుందని అన్నారు,

## పోడు భూములలో కందకాలను
## తీయడం నిలిపివేయాలి చర్ల జేపీసీ డిమాండ్



చర్ల : లోకల్ గైడ్ :మండలంలోని తిమ్మిరి గూడెం గ్రామంలో ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం నశించాలని ఆదివాసి జేఏసీ నాయకులు చర్ల తహసీల్దార్ కి వినతి పత్రం అందించారు. ఆదివాసి గ్రామాలలో ఎన్నో ఏళ్ల నుంచి సాగు చేసుకుని జీవిస్తున్న ఆది ఆదివాసీలపై కందకాలు తీస్తూ, పంటలను ధ్వంసం చేస్తూ, దౌర్జన్యానికి పాల్పడటం సరైన విధానం కాదని, 5 వ ఏరియా షెడ్యూల్ అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం ప్రతి ఆదివాసీలకు పరికరాలు దాక భూమి అర్హులని, భూమి వారి హక్కు ఆదివాసిల ఐక్యంగా పోరాటాల ద్వారా మన భూమిని మనమే కాపాడుకోవాలని అన్నారు. కావాలనే కందకాలు తీస్తూ భూమిపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఇది సరైన విధానం కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల జేఏసీ చైర్మన్ కోరం సూర్యనారాయణ, మానవ హక్కుల ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్, ఇర్ప రాజు దొర, ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు కె అభి, సెక్రటరీ కాక నరసింహారావు, ఆదివాసి గ్రామల నాయకులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ పిలుపుమేరకు

శ్రీ విద్యా హై స్కూల్ ధర్మాజీ గూడెం లో విద్యార్థులతో కలిసి
వందేమాతర గీతాన్ని ఆలపించడం జరిగింది

ఏలూరు జిల్లా.... లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం గ్రామంలో,భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పిలుపుమేరకు వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీవిద్య హై స్కూల్ ధర్మాజీగూడెంలో విద్యార్థులతో కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించడం జరిగినది. వందేమాతర గీతం మరియు దాని ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్ , లింగపాలెం మండల బీజేపీ అధ్యక్షులు డి. సాయి కృష్ణా , పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. రత్నాకర్ రావు , మండల నాయకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పాశం చేతుల మీదుగా
## సీఎం సహాయ నిధి నుండి లబ్ధిదారునికి చెక్కు పంపిణీ

తిరుపతి జి ల్లా అనారోగ్యం తో బాధపడు తూ చికిత్స కొరకు నెల్లూరు ఆ సుపత్రి లో చేరి చికిత్స చేయిం చుకున్న గూడూరు పట్టణం 2 8వ వార్డు, ఎగువ వీరారెడ్డి ప ల్లి వాస్తవ్యుడు కోడూరు శ్రీనివా సులు కు అయిన వైద్య ఖర్చు ల డబ్బులను నేడు ముఖ్య మంత్రి సహాయ నిధి కింద ? 56,975 రూపాయలు చెక్కు ను ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ చేతుల మీ దుగా గూడూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో అందచేయడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారుడు మాట్లాడుతూ పేదవాడి నైన నా వైద్య ఖర్చులకు సాయం అందించిన ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ కి,ఇందుకు సహకరించిన మా వార్డు మాజీ కౌన్సిలర్ తాత పూడి ఇశ్రాయేల్ కుమార్ కి హృదయ పూర్వక ధన్య వా దాలు తెలియ చేస్తున్నా న ని, వారికి ఎల్లప్పుడూ రుణప డి ఉంటానని అన్నారు.

## ప్రజా సమస్యల
## పరిష్కార వేదికలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా

రాజుపాలెం మండలం రాజుపాలెం ఎంపీడీవో కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలు అందించారు. ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను శాసనసభ్యులు కన్నా స్వీకరించారు.ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రజలు నా దృష్టికి కొన్ని సమస్యలు. గృహ,పెన్షన్, వైద్యం,పలు సమస్యలు తీసుకొచ్చారు. సమస్యల తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అందరి సమస్యలుపరిష్కరిస్తామని ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు.దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అందిస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నాం. చెప్పిన మాట ప్రకారం మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం 5000 కేంద్ర ప్రభుత్వం 2000 కలుపుకొని 7000 రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది.గత ప్రభుత్వం 12,500 ఇస్తామని చెప్పి కేవలం 7500 మాత్రమే ఇచ్చింది. ప్రజలకు కూటమి ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుంది తల్లికి వందనం కింద ఒక కుటుంబంలో పిల్లలు ఎంతమంది ఉన్నా 15 వేల రూపాయలు చొప్పున వేసాము. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి అందరికి ఇస్తామని మోసం చేసి ఒకరికె పరిమితం చేశారు. అన్నదాత సుఖీభవ మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నాము. ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20 వేలు. అందజేశాము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు తొలివిడతలో రూ.7

## ఘనంగా నిర్వహించిన వందేమాతర గీతం
## 150 సంవత్సరాల స్మారకోత్సవం వేడుకలు

:100 అడుగుల జాతీయ జెండాతో స్థానిక పట్టణఅమరావతి పబ్లిక్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని అమరావతి పబ్లిక్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ సూర్యదేవర శ్రీనివాస రావు ఆధ్వర్యంలో అమరావతి పబ్లిక్ స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు,100 అడుగుల జాతీయ జెండాతో సత్తెనపల్లి పట్టణంలోని ప్రధాన రహదారులలో వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రత్యేక అతిథిగా విచ్చేసిన సత్తెనపల్లి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ నరహరినాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ1875 సంవత్సరం నవంబర్ 7వ తారీఖున వందేమాతరం గీతం ను బకించంద్ర చటర్జీ రచించిన విషయం గుర్తు చేయడం జరిగింది.ఈ వందేమాతర గీతం యావత్ భారతదేశాన్ని ఉద్యమం వైపు నడిపింది అని గీతాన్ని కొనియాడారు. బకించంద్ర చటర్జీ కవి సామ్రాట్,ఒక రచయిత, ఒక జర్నలిస్ట్ అని, కులమత భావాలను పక్కనపెట్టి అందరం ఒకే జాతి వారమనే భావనతో కలిసి మెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మంగెనపూడి శ్రీకాంత్, సత్తెనపల్లి పట్టణ ఎస్ఐ లు పవన్ కుమార్, శ్రీనివాసరావు,పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రభుత్వ కార్యాలయ భవనాలు
## ప్రారంభోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా

:రాజుపాలెం మండలం రాజుపాలెం గ్రామం నందు నలభై లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, కోటి ఎనిమిది లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఉపఖజానా కార్యాలయ నూతన భవనం మరియు తహశీల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులుకన్నా లక్ష్మీనారాయణ పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పుట్టపర్తి ఎయిర్ పోర్టులో నారా లోకేష్ కి
## ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న భక్త కనకదాసు 538వ జయంతి, కనకదాసు విగ్రహావిష్కరణ కోసం గన్నవరం నుంచి పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న విద్యా ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ కి ఘన స్వాగతం పలికిన కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు

## "కాన్సర్ పై విజయం - స్కానింగ్ తో సాధ్యం "
## నినాదంతో పోలవరంలో అవగాహన ర్యాలీ..

ప్రతి ఒక్కరూ ముందస్తు క్యాన్సర్ స్కానింగ్ పరీక్షలు చేయించుకోవాలి.

వింజరం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ కే మురళీధర్..

క్యాన్సర్ వ్యాదిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ముందస్తు పరీక్షల ద్వారా క్యాన్సర్ వ్యాధిని అరికట్టవచ్చని వింజరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కే మురళిధర్ అన్నారు.జాతీయ కాన్సర్ అవగాహనా దినోత్సవం సంధర్భంగా డాక్టర్ కే మురళిధర్ ఆధ్వర్యంలో శుక్రవారం పోలవరం మండల కేంద్రంలో "కాన్సర్ పై విజయం - స్కానింగ్ తో సాధ్యం అనే నినాదంతో స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి ఏటిగట్టు సెంటర్వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వింజరం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ కే మురళీధర్ మాట్లాడుతూ స్కానింగ్ ద్వారా క్యాన్సర్ వ్యాధిని ముందుగా గుర్తిస్తే కెన్సర్ ను పూర్తిగా నయం చేయొచ్చు అన్నారు.సమాజంలో జీవన ప్రమాణాలు పెరగడం, జీవన శైలంలో మార్పులు రావడంతో ఆహార అలవాట్లు మార్పు వల్లఅసంక్రమిత వ్యదులు, దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్నాయన్నారు . బిపి, షుగర్లతో పాటు ప్రస్తుత కాలంలో కాన్సర్ కేసులు కూడా గణనీయంగా నమోద అతుతున్నాయన్నారు.వీటిలో చాలా కేసులు ఆలస్తంగా గుర్తించడంతో రేడియా, కియో చికత్సలు తీసుకోవలసిన అవసరం రావడం, నయం చేయలేని స్థితిలో ఉండడంతో ఎక్కువగా మరణాలు సంభవించడానికి కారణం అవుతున్నాయి అన్నారు. అటువంటి పరిస్థితులలో పేషేంట్ కుటుంబాలు అధిక ఆర్థిక భారం, మానసిక బత్తిడిని ఎదుర్కోవల్సిన పరిస్థితిలో నెలకొంటున్నాయి అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకోవాలని బిపి షుగర్ వ్యాధులకు పరీక్షలు ఎంత ముఖ్యమని భావిస్తున్నారో అలాగే క్రమం తప్పకుండా క్యాన్సర్ స్కానింగ్ పరిక్షలు చేయించుకోవడం క్యాన్సర్ పై అవగాహన పెంచుకోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్సరాల పైబడిన ప్రతి పౌరునికి ఉచితంగా నోటి, రొమ్ము , గర్భాశయ ముఖద్వార కాన్సర్ స్కినింగ్ సదుపాయం కల్పిస్తుందని ఈ పరిక్షలు చేసేందుకు మీ ఇంటి వద్దకు వచ్చే ప్రభుత్వ ఆరోగ్య-సిబ్బందికి సహవరించి కాన్సర్ స్కినింగ్ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. అదేవిధంగా మీ సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఈ పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ఎవరికైనా కేన్సర్ అనుమానాస్పద లక్షణాలు ఉంటే వారిని వెంటనే మెడికల్ కాలేజీ ఆసుపత్రులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన ప్రివెంటివ్ అంకాలజి యూనిట్ కు రిఫర్ చేసి వెంకనే ప్రత్యేక సదుపాయం ఉచితంగా అందించేలా -ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మురళీధరన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కే మురళిధర్,డాక్టర్ కె వాసు, ఎం పి హెచ్ ఈ ఓ జారం ప్రసాద్, హెచ్ వి లు టి పోచమ్మ, వై గంగాభవానీ , హెచ్ఏ జి చంద్ర శేఖర్, ఏఎన్ఎం కుమరి, సీతమ్మ, గౌరిలక్ష్మి, సుధారాణి, చంద్రమ్మ, ఎంఎల్ హెచ్పి లు నాగలక్ష్మి, విజయలక్ష్మి, ఆశా కార్తకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బారికేడ్లు మరిన్ని ఏర్పాటు చేయండి. జిల్లా ఎస్పీ యువ నాయకుడు పర్యటన విజయవంతం చేస్తాం. ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు



గోవిందు నవంబర్ 7:అందరికి స్ఫూర్తి నిచ్చేలా తన సంగీతంతో ఆద్యంతం తన స్వారంతో కీర్తనలు పాడుతూ ప్రజల గుండెల్లో చరగని ముద్ర వేసుకున్న ఆధునిక కవి, శ్రీ కృష్ణుడి పరమ భక్తుడు భక్త కనకదాసు 538వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వేడుకలను కళ్యాణదుర్గంలో నిర్వహిస్తుండటం, అక్కడే కనకదాసు 9అడుగుల కాంస్య విగ్రహావిష్కరణను విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా జరుగుతుందని అందుకోసం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి వేలాదిగా కురుబలు, అన్ని సామాజిక వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం అయ్యేలా చూస్తామని మడకశిర ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు అన్నారు.నేడు నారా లోకేష్ వేదిక చేరుకునే మార్గంతో పాటు సభావేదిక, విగ్రహం వద్ద చేసిన ఏర్పాట్లు, బారికేడింగ్ ఇతర ఏర్పాట్లను జిల్లా ఎస్పీ జగదీష్ తో కలసి దేవినేని ధర్మతేజ, దేవినేని అవినాష్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు పరిశీలించారు.

## కామవరపుకోట మండలం తడికలపూడి లోని జీసస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు ఘనంగా జరిగాయి.



ఏలూరు జిల్లా, కామవరపుకోట, నవంబర్ ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి లోని జీసస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ యోహాన్ బాబు మాట్లాడుతూ వందేమాతరం ఆవశ్యకతను, స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం నినాదానికి ఉన్న విలువను మరియు 1950 సంవత్సరం జనవరి 24 వ తేదీన వందేమాతరం గీతం జాతీయ గీతంగా రూపొందించబడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రాంబాబు, ప్రిన్సిపల్ యోహాన్ బాబు, కోఆర్డినేటర్ మణికుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత జాతీయ ఐక్యత, గౌరవాన్ని పెంపొందించిన గీతం వందేమాతరం గీతమని నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు ఎస్ఎన్ఆర్ పెద్దబాబు, కమిషనర్ అన్నారు.



ఏలూరు జిల్లా, ఏలూరు, భారతజాతి ఐక్యత,గౌరవాన్ని పెంపొందించిన గీతం వందేమాతర గీతమని నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు శ్రీ ఎస్ ఎం ఆర్ పెదబాబు,కమిషనర్ శ్రీ ఏ.భాను ప్రతాప్ అన్నారు.మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు శ్రీ ఎస్ ఎం ఆర్ పెదబాబు,కమిషనర్ ఏ.భాను ప్రతాప్ మాట్లాడుతూ. వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఆదేశాల మేరకు భారత జాతీయ ఉద్యమానికి వందేమాతర గీతం ఇచ్చిన స్ఫూర్తిని గుర్తు చేసుకుంటునామన్నారు.ఏడాదికాలం పాటు దేశవ్యాప్తంగా అనేక ఉత్సవాలు నిర్వహించాలని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ పిలుపునిచ్చారన్నారు.1870 సంవత్సరంలో బంకిం చంద్ర చటర్జీ రచించిన సంస్కృత గీతం భారత స్వాతంత్ర ఉద్యమంలో ముఖ్య ప్రేరణగా నిలిచిందన్నారు.వందేమాతర గీతం యొక్క ఉద్యమ స్ఫూర్తి ఈతరం వారే కాకుండా రాబోయే తరాల వారికి కూడా స్ఫూర్తిగా నిలిచే విధంగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. స్థానిక కస్తూరిబాయ్ స్కూల్ విద్యార్థినులు 150 సంవత్సరాల వందేమాతర గీతం యొక్క స్ఫూర్తిని వివరిస్తూ వందేమాతర గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ నగరపాలక సంస్థ కో-ఆప్షన్స్ సభ్యులు శ్రీ చోడే వెంకటరత్నం, కార్పొరేటర్లు సబ్బన శ్రీనివాసరావు,బత్తిన విజయకుమార్,పాము శామ్యూల్, మేనేజర్ మూర్తి,సూపెర్నడెంట్ సిరాజుద్దీన్,అన్ని సెక్షన్లసూపెరండెంట్స్,డీఈలు అప్పలరాజు, నారాయణ,ఏఈలు,రెవిన్యూ ఆఫీసర్లు,టౌన్ ప్లానింగ్ సిబ్బంది మున్సిపల్ కార్యాలయం అన్ని సెక్షన్ల సిబ్బంది, మెప్మా సి ఎం ఎం,సీఓలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ...

## కలిదిండి మండలం కాళ్ల పాలెం పంచాయితీ ఆరు తెగల పాడు గ్రామంలో జాతీయ గీతాన్ని అందరితో కలిసి అలపించిన శాసనసభ్యులు



ఈరోజు మన భారతదేశ జాతీయ గీతం వందేమాతరం రచించిన 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కలిదిండి మండలం కాళ్లపాలెం పంచాయితీ ఆరుతెగలపాడు గ్రామములో జాతీయ గీతాన్ని అందరితో కలిసి ఆలపించిన శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు వందేమాతరం గేయాన్ని రచించిన వారు శ్రీ బంకించంద్ర ఛటర్జీ . అయన అహింసాయుత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో రణాన్ని నినాదంగా ఆలపించటానికి రచించారు అని తెలిపారు. భారతీయులు అందరూ ఇలాంటి జాతీయ గీతాలను ఆలపిస్తూ ఆనాడు మన దేశం కోసం మన భావి తరాలకోసం స్వేచ్ఛ కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర సమరయోధులను మనం ఎల్లప్పుడూ స్మరించుకుంటు ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా తమ పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కామినేని ని పాఠశాల యాజమాన్యం వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ. నాయకులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల యాజమాన్యం వారు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 150 సంవత్సరాల వందేమాతర గీతం గురించి విద్యార్థులకు వివరించిన మయూరి శ్యాం యాదవ్



గూడూరు, తిరుపతి జిల్లా, గూ డూరు 07వ తేది శుక్ర వారం శ్రీ స రస్వతీ శిశు మంది రం గూడూరు పాఠశాలలో వం దేమాతరం 150వ సంవత్సరం సందర్భంగా పాఠశాల కార్యద ర్శి తిరుపతి జిల్లా టెన్నికా యె ట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బండి శ్యాంసుందరరావు “ మయూరి శ్యామ్ యాదవ్ “ మాట్లా డుతూ విద్యార్థుల కు వందేమాతరం ఉద్యమం గురించి మహోన్నతంగా తెలి పారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని చిన్నప్పుడునుంచే పెంపొందిం చు కోవాలని తెలిపారు.అలాగే సంచా లిత సమితి సహకారద ర్శి యస్ వి యల్ ప్రసాద్ మాట్లాడుతూ వందే మాతరం ఉ ద్యమంలో ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ గూడూ రు నగరం ప్రచా రక్ వరదా రెడ్డి, ప్రధానచార్యులు వి.రంగనా యకులు ఉపాధ్యాయ , ఉపా ధ్యాయునులు విద్యార్థి విద్యా ర్థినులు పాల్గొని వందేమాతరం గీతం ఆలపించి విజయవంతం చేశారు.

## “దెందులూరు నియోజకవర్గ ప్రజల నీటి కష్టాలను తీర్చటం కోసం ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ భగీరథ యత్నం”




ఏలూరు జిల్లా, దెందులూరు,ఏడాదిలో 365రోజులు కూడా తన నియోజకవర్గ పరిధిలోని గ్రామాల ప్రజలకు త్రాగు నీరు సమృద్ధిగా అందించటం కోసం రూ.295కోట్ల రూపాయలతో భారీ నీటి పారుదల ప్రాజెక్ట్ రూపకల్పనకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కృషి...- దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ “ముందు చూపుతో” ప్రభుత్వానికి రూ.100కోట్ల రూపాయలు పైగా ఆదా కావటం పట్ల సర్వత్ర హర్షం- గోదావరి జలాలను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలోని ఉంగుటూరు దెందులూరు నియోజకవర్గం ప్రజలకు అందించడానికి గతంలో రూ. 1400 కోట్ల రూపాయల వ్యయంతో వాటర్ గ్రిడ్ నిర్మాణానికి అంచనాల సిద్ధం చేయడం జరిగింది. అయితే ఈ ప్రాజెక్టులో భాగంగా దెందులూరు నియోజకవర్గానికి 76 కిలోమీటర్ల దూరంలో ఉన్న ధవలేశ్వరం వద్ద నుంచి పైపులైన్లు ఏర్పాటు చేసి గోదావరి జలాలను దెందులూరు నియోజకవర్గం కి తీసుకురావడం జరుగుతుంది. ఇందుకోసం దాదాపుగా 42 కోట్ల రూపాయల పైగా ప్రభుత్వ ధనం వెచ్చించాల్సి వస్తుంది.అయితే ఈ అంశాన్ని పరిశీలించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ దెందులూరు నియోజకవర్గం నుంచి పోలవరం రైట్మెన్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు కృష్ణా జిల్లాకు తరలి వెళ్తున్నప్పుడు సమీపంలో ఉన్న కొవ్వాక వద్ద హైడ్ రెగ్యులేటర్ని ఏర్పాటు చేసి అక్కడి నుంచి దెందులూరు నియోజకవర్గ ప్రజలకు గోదావరి జలాలను తరలిస్తే అది ఎంతో సమంజసంగా ఉంటుందని, సమీపంలోని కొవ్వాక వద్ద నుంచి నీరు తరలించే అవకాశం ఉన్నా కూడా ఎక్కడో 76 కిలోమీటర్ల దూరంలో ఉన్న ధవలేశ్వరం వద్ద నుంచి దెందులూరు నియోజకవర్గంకి పైపు లైన్లు వేసి నీళ్ళు తెస్తామంటూ గత ఇంజనీరింగ్ అధికారులు చేసిన ప్రణాళిక సరికాదంటూ ఇటీవల జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ సమావేశాల్లో సైతం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రస్తావించారు.. అంతేకాకుండా వేసవిలో కాలువలు కట్టేస్తే సమయంలో సైతం సమీపంలో ఉన్న 2 ఎకరాల చెరువులో నీటిని నిలువ చేయడం ద్వారా ప్రజలకు వేసవిలో సైతం తాగునీటి కష్టాలు లేకుండా చర్యలు చేపట్టవచ్చని సూచించారు....దీని ద్వారా ప్రభుత్వ వ్యయం కూడా భారీగా తగ్గే అవకాశం ఉంటుందని ఆ దిశగా డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ రూపొందించేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు.ఇదే అంశాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ దృష్టికి సైతం దెందులూరు ఏమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తీసుకువెళ్లగా సత్వరమే ఈ ప్రాజెక్టుపై డిపిఆర్ సిద్ధం చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ సైతం ఆదేశాలు జారీ చేశారు.ఈ నేపథ్యంలో గ్రామీణ నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు తాజాగా డీపీఆర్ సిద్ధం చేశారు. అయితే గోదావరి జలాలను ధవలేశ్వరం నుంచి దెందులూరు నియోజకవర్గానికి తీసుకువస్తే 402 కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం ఖర్చవుతుందని, అయితే ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించినట్లు కొవ్వాక వద్ద హెడ్ రెగ్యులేటర్ నిర్మించి పోలవరం కుడి కాలువ ద్వారా ప్రజలకు అందిస్తే, కేవలం రూ.295 కోట్ల రూపాయలకే ప్రాజెక్టు పూర్తవుతుందని అధికారులు నివేదిక సమర్పించారు .గుంటూరులో పి ఆర్ అండ్ ఆర్ డి కమిషనర్ తో ఎమ్మెల్యే చింతమనేని భేటీ ఇదే అంశంపై గుంటూరులోని పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ శ్రీకృష్ణ తేజ ఐఏఎస్ ని సైతం దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ వారి కార్యాలయంలో కలిసి ఈ ప్రాజెక్టు ఆవశ్యకతను వివరించి సత్వరమే పనులు ప్రారంభమయ్యే విధంగా కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు.ఈ అంశంతో పాటు పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ తో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ చెత్త సేకరణలో వినూత్నంగా అమలవుతున్న స్వచ్ఛ రథాన్ని దెందులూరు నియోజకవర్గంకి మంజూరు చేయాలని, అదేవిధంగా సేకరించిన చెత్త నుంచి వాటిని గ్రాన్యూల్స్ గా మార్చే యంత్రాలను కూడా దెందులూరు నియోజకవర్గానికి మంజూరు చేయాలని, అదేవిధంగా గతంలో నిలిచిపోయిన పెండింగ్ బకాయిలను సైతం విడుదల చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు.

## కైకలూరు ఓరియంటల్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ



ఏలూరు జిల్లా, కైకలూరు, వందేమాతరం గీతం అవమాన గాయంలోంచి పుట్టుకొచ్చిన గేయమని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పేర్కొన్నారు. భారతదేశ జాతీయ గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర,రాష్ట ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం కైకలూరు ఓరియంటల్ పాఠశాల నందు ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కూటమి నాయకులతో కలిసి విద్యార్థులతోపాటు వందేమాతరం గేయం గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం గీతం ఉద్యమకారులకు మనోధైర్యాన్ని ఇచ్చి, సామాన్య ప్రజలను సైతం సమయోధులుగా మార్చిందన్నారు.వందేమాతరం గేయాన్ని రచించిన వారు శ్రీ బంకించంద్ర ఛటర్జీ అని గుర్తు చేశారు.భారతీయులు అందరూ ఇలాంటి జాతీయ గీతాలను ఆలపిస్తూ ఆనాడు మన దేశం కోసం మన భావి తరాలకోసం స్వేచ్ఛ కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర సమరయోధులను మనం ఎల్లప్పుడూ స్మరించుకుంటు ఉండాలని ఎమ్మెల్సీ కోరారు. ఆయన వెంట కూటమి నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వందే మాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం

గూడూరు,తిరుపతి జి ల్లా, గూడూరు లయన్స్ క్లబ్ ఆ ఫ్ గూడూరు వైజేపీ, టౌన్ ,వెస్ట్ క్లబ్స్ కార్య




క్రమాలలో భాగంగా వందేమా తరం గేయం రచించి 150 ఏ ళ్లు పూర్తవుతున్న సం దర్భంగా ప్రత్యేక కార్యక్రమం ని ర్వహిం చాలిని కేంద్రం ప్రభు త్వం ఇచ్చి న ఆదేశాలుమేరకు దేశ ప్రజ లంతా వందేమాతరం గేయం ఆలపించాలిని పిలుపు నిచ్చిం ది.కేంద్ర ప్రభుత్వం ఆదే శాలు మేరకు లయన్స్ క్లబ్ ఆ ఫ్ గూ డూరు




వైజేపీ, టౌన్ వెస్ట్ క్లబ్స్ వందేమాతరం గేయం కా ర్యక్ర మం ని డిఎన్ఆర్ కమ్యూ నిటీ హాల్ నందు ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరి గిం ది.ఈ కార్యక్రమం లో వైస్ డి స్ట్రిక్ట్ గవర్నర్ ఆర్ వి రావు మాట్లాడుతూ వందేమాతరం గేయం అందరితో కలిసి ఆల పించడం చాలా సంతోషం గా ఉంది అని తెలియజేసారు.ఈ కార్యక్రమం కి డిస్ట్రిక్ అడిషన ల్ కాబినెట్ సెక్రటరీ యంజేఎఫ్ లయన్ వై. గురునాథం, వైజేపీ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ బి సు ధాకర్ , ట్రెజరర్ లయన్ పి గోపి నాథ్ రెడ్డి, టౌన్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ యం. శ్రీనివాస్ యాద వ్, సెక్రటరీ లయన్ వీ వెంక య్య,వెస్ట్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ పీ ప్రభాకర్ , క్లబ్ సభ్యులు, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ ఎస్. ఎల్.ఎన్ . స్వామి, పాస్ట్ ప్రెసి డెంట్ ,డి. రవీంద్ర రెడ్డి,లయన్, రాజేంద్ర ప్రసాద్,లయన్ బి హ రి కృష్ణ,లయన్, రత్నయ్య , ల యన్ ,యం. మణి,లయన్, ఐ. కావేరి మీ కుట్టు శిక్షణ మహిళ లు పాల్గొని కార్యక్రమం ని విజ యవంతం చేసినారు.

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని మాటకే విలువ లేకపోతే ఎలా

### ఈ గ్రామంలో ఉన్న మైనార్టీ కులం శెట్టి బలిజ కమ్యూనిటీ హాలు కు అర్హత లేదా మాకు న్యాయం చేయండి శెట్టిబలిజ గౌడ సంక్షేమ సంఘం మోతుబరు బెజవాడ ప్రసాద్, నాగశ్రీ పద్మజ




ఏలూరు జిల్లా, దెందులూరు, దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మంచి మనసుతో పోతునూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మైనార్టీ కమ్యూనిటీ అయిన శెట్టిబలిజ గౌడ సంక్షేమ సంఘం నాయకులకు కమ్యూనిటీ హాలును నిర్మించుకోమని ఎమ్మెల్యే చింతమనేని అనుమతిస్తే కొంతమంది పోతునూరుకు చెందిన టిడిపి నాయకులు అడ్డుపడి కమ్యూనిటీ హాలు నిర్మాణాన్ని నిలపుదల చేయడం చాలా అన్యాయమని మాకు గనక అనుమతి ఇవ్వకపోతే మేము అమర నిరాహార దీక్ష చేస్తామని పోతునూరు గ్రామానికి చెందిన మోతుబరు బెజవాడ ప్రసాద్, నాగశ్రీ పద్మజా



దంపతులు కోరారు. మోతుబరు బెజవాడ ప్రసాద్ మాట్లాడుతూ 2015 సంవత్సరంలోనే పోతునూరు గ్రామంలో ని సర్వేనెంబర్ 221/బి లో 160 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించి నిర్మాణాలు, పంటలు పండిస్తున్నారని వాటిని తొలగించి గ్రామానికి సురక్షితమైన త్రాగు నీటి నీటిని ఇవ్వాలని 2015లోనే తాను హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని కానీ ఇప్పటికే అమలు చేయకుండా పూర్తిస్థాయిలో ఆక్రమణ గురవుతూనే ఉందని అన్నారు. ఆక్రమణలు తొలగించాల్సివస్తే అందరి ఆక్రమణలు తొలగించాలని లేని యెడల తాము దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అనుమతితో నిర్మించుకుంటున్న శెట్టిబలిజ గౌడ సంఘం కమ్యూనిటీ హాలు నిర్మాణాన్ని జరకనివ్వాలని కోరారు లేకపోతే శెట్టిబలిజ గౌడ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గ్రామస్తులను కూడా కలుపుకుని ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని పోతునూరు గ్రామానికి చెందిన శెట్టిబలిజ సంఘం నాయకులు కమిటీ హాలు శంకుస్థాపన చేసిన మోతుబరు బెజవాడ ప్రసాద్ నాగశ్రీ పద్మజా దంపతులు మీడియా సమావేశంలో తెలిపారు.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా రెండోసారి ఎన్నికైన కామ్రేడ్ డి. జగదీష్




కళ్యాణదుర్గం ఇంచార్జ్ ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు నవంబర్ 7:అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల పార్టీ ఇంచార్జ్ గా, ఏ.ఐ.టి.యు.సి రాష్ట్ర ఇంచార్జ్ గా నియమితులైన జగదీష్. శుక్రవారం కళ్యాణదుర్గం వచ్చిన సందర్భంగా జగదీష్ ను ఘనంగా సన్మానించిన సిపిఐ నాయకులు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి నరసింహులు, ఎఐటియుసి జిల్లా నాయకుడు రాజేష్, సిపిఐ మండల కార్యదర్శి ఆంజనేయులు, పట్టణ నాయకులు బుడెన్, వెంకటేశులు , ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు హనుమంతు తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా సిపిఐ కార్యాలయంలోన్ కేక్ కట్ చేశారు. జిల్లా లో సిపిఐ నాయకులు, కార్యకర్తలు చేసిన ఉద్యమాలు, వారిని నడిపించిన తీరు తనకు రాష్ట్ర స్థాయిలో పదవులు దక్కాయని, ఇలాంటి సన్మానాలతో తనకు మరింత గౌరవం, బాధ్యత పెరిగిందని జగదీష్ అన్నారు. ఈనెల 8న కనకదాస జయంతి సందర్భంగా కళ్యాణదుర్గం లో రాష్ట్ర ప్రభుత్వం తరుపున విగ్రహావిష్కరణ జరపడం ఆనందంగా ఉందని, వెనుకబడిన వర్గాల పట్ల నారా లోకేష్ కి ఉన్న అంకిత భావంతోనే కళ్యాణదుర్గం రావడం ఇందుకు నిదర్శనమని జగదీష్ కొనియాడారు.

## బ్యాంకు మోసం కేసు...
# అనిల్ అంబానీకి మరోసారి ఈడీ నోటీసులు

**ఈ నెల 14న విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ**

**ఎస్బీఐ నుంచి తీసుకున్న రుణాల ఎగవేత, నిధుల తరలింపుపై ప్రశ్నించనున్న ఈడీ**

**విచారణ కోసం తమ కార్యాలయానికి రావాలని నోటీసుల్లో పేర్కొన్న ఈడీ**



ఢిల్లీ: రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీకి ఈడీ మరోసారి నోటీసులు జారీ చేసింది. బ్యాంకు మోసం కేసు, మనీలాండరింగ్ ఆరోపణలపై ఆయనను వచ్చే వారం ఈడీ విచారించనుంది. ఈ మేరకు నవంబర్ 14న విచారణకు తమ కార్యాలయానికి హాజరు కావాలని ఈడీ ఆదేశించింది. ఎస్బీఐ నుంచి తీసుకున్న రుణాల ఎగవేత, ఆ నిధుల తరలింపునకు సంబంధించిన మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ ప్రశ్నించనుంది. రూ. 17 వేల కోట్ల రుణ మోసాలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అనిల్ అంబానీని ఈ ఏడాది ఆగస్టులో ఈడీ విచారించింది. అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు ఈ మొత్తాన్ని అక్రమంగా తరలించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈడీ చర్యలు చేపట్టింది. మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా అనిల్ అంబానీ గ్రూప్ కంపెనీలకు చెందిన రూ. 7,500 కోట్లను ఈడీ ఇటీవల జప్తు చేసింది.

## వంట నూనె వాడకం తగ్గించండి'
# వరల్డ్‌కప్ విజేతలతో ప్రధాని మోదీ

చారిత్రాత్మక విజయం సాధించినందుకు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ నేతృత్వంలోని జట్టు సభ్యులను ప్రధాని అభినందన

దేశంలో పెరుగుతున్న ఊబకాయ సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో దేశ పౌరులంతా తమవంతు సాయం అందించాలి

ఫిట్ ఇండియ ఉద్యమం ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు



ఢిల్లీ: భారత ఐసీసీ మహిళల ప్రపంచ కప్ విజేతలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమావేశం అయ్యారు. చారిత్రాత్మక విజయం సాధించినందుకు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ నేతృత్వంలోని జట్టు సభ్యులను ప్రధాని అభినందించారు. డవారితో సంభాషణ సందర్భంగా దేశంలో పెరుగుతున్న ఊబకాయ సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో దేశ పౌరులంతా తమవంతు సాయం అందించాలని కోరారు. జాతీయ ఆరోగ్య చొరవలో భాగంగా నూనె వినియోగాన్ని తగ్గించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఫిట్ ఇండియ ఉద్యమం ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. నిజానికి మోదీ ప్రతి భారతీయుడు దైనందిన జీవితంలో ఫిట్‌నెస్‌ను అంతర్భాగం చేయడానికి 2019 నుంచి ఈ ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. మన దేశంలో ఊబకాయం పెద్ద సమస్యగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకు ఫిట్ ఇండియా ఒక్కటే పరిష్కారమని నొక్కి చెబుతున్నారు. దయచేసి అంతా వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గిస్తే, పైగా కొనుగోలు చేసే సమయం కూడా తగ్గుతుందని అన్నారు. అలాగే భారత మహిళా జట్టుని ఉద్దేశించి..తమ పాఠశాలలను సందర్శించి యువతరాలకు స్ఫూర్తినివ్వాలని సూచించారు. కాగా, గట్టి భద్రతా చర్యల మధ్య ప్రదానమంత్రితో సమావేశం కావడానికి భారత జట్టు మంగళవారమే న్యూఢిల్లీకి చేరుకుంది. అలాగే భాతర జట్టు అద్భుతమైన విజయ సాధించిన వెంటనే మోదీ సోషల్ మీడియా పోస్ట్‌లో "టోర్నమెంట్ అంతటా భారత జట్టు అసాధారణమైన కృషిని, పట్టుదలను ప్రదర్శించింది. మన క్రీడాకారులందరికి అభినందనలు. ఈ చారిత్రాత్మక విజయం భవిష్యత్తు చాంపియన్ క్రీడలను చేపట్టడానికి ప్రేరేపిస్తుంది." అని పోస్ట్‌లో పేర్కొన్నారు మోదీ.

## పాకిస్థాన్ కు వ్యతిరేకంగా పీఓకేలో
# జెన్ జీ నిరసనలు.. విద్యార్థుల ఆందోళనతో ఉద్రిక్తత

**పీఓకేలో మరోసారి మొదలైన ఆందోళనలు**

**ఈసారి విద్యార్థుల నేతృత్వంలో నిరసనలు**

**అధిక ఫీజులు, డిజిటల్ మార్కింగ్ విధానంపై ఆగ్రహం**

**నిరసనకారులపై కాల్పులతో హింసాత్మకంగా మారిన ఉద్యమం**

**షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**



పాకిస్థాన్ : పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో పరిస్థితులు మరోసారి ఉద్రిక్తంగా మారాయి. గత నెలలో పన్నులు, సబ్సిడీల కోసం జరిగిన హింసాత్మక ఆందోళనలు సద్దుమణగక ముందే.. ఇప్పుడు విద్యార్థులు రోడ్డెక్కారు. విద్యా సంస్కరణలు, అధిక ఫీజులకు వ్యతిరేకంగా 'జెన్-జీ' యువతరం ప్రారంభించిన ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో స్థానికంగా తీవ్ర గందరగోళం నెలకొంది. ముజఫరాబాద్‌లోని విశ్వవిద్యాలయాల్లో ఈ నిరసనలు ప్రారంభమయ్యాయి. సెమిస్టర్ ఫీజుల పేరుతో ప్రతి 3-4 నెలలకు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని యూనివర్సిటీ విద్యార్థులు ఆరోపిస్తున్నారు. మరోవైపు, ఇంటర్మీడియట్ విద్యార్థులు కూడా ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన డిజిటల్ అసెస్‌మెంట్ సిస్టమ్ (ఈ-మార్కింగ్) వల్లే అక్టోబర్ 30న విడుదలైన మొదటి సంవత్సరం ఫలితాల్లో తమకు ఊహించిన దానికంటే తక్కువ మార్కులు వచ్చాయని వారు మండిపడుతున్నారు. కొందరైతే పరీక్షలకు హాజరుకాని విద్యార్థులు కూడా పాస్ అయ్యారని ఆరోపించడం గమనార్హం. శాంతియుతంగా జరుగుతున్న ఈ నిరసనలు ఇటీవల హింసాత్మకంగా మారాయి. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై గుర్తుతెలియని వ్యక్తి కాల్పులు జరపడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఆగ్రహించిన విద్యార్థులు టైర్లకు నిప్పుపెట్టి, విధ్వంసానికి పాల్పడ్డారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ పరిణామాలు ఇటీవల నేపాల్, బంగ్లాదేశ్‌లలో జరిగిన విద్యార్థి ఉద్యమాలను గుర్తుచేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో విద్యార్థుల ఆందోళనలతోనే షేక్ హసీనా ప్రభుత్వం కుప్పకూలింది. ఈ ఏడాది నేపాల్‌లోనూ విద్యార్థి ఉద్యమ తీవ్రతకు కేపీ ఓలీ సర్కారు రాజీనామా చేయాల్సి వచ్చింది. ప్రస్తుతం పీఓకేలో యువత పెద్ద ఎత్తున రోడ్లపైకి రావడం షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి కొత్త తలనొప్పిగా మారింది. ఇప్పటికే ప్రధాని షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌లపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ ఆందోళనలు ఎలాంటి మలుపు తీసుకుంటాయోనన్న ఆసక్తి నెలకొంది.

# హ్యూమనాయిడ్ రోబోలు ఆటగాళ్లు.. అమ్మలు..

హ్యూమనాయిడ్ రోబోలు.. అచ్చం మనలానే ఉండే, ఆలోచించగలిగే రోబోలు. ఇవి మన జీవితంలో భాగమైపోయే రోజులు మరెంతో దూరంలో లేవు. చైనాలో జరుగుతున్న రోబో గేమ్స్.. ఏకంగా గర్భం దాలుస్తున్న రోబో.. రోబోల షాపింగ్ మాల్‌లే ఇందుకు నిదర్శనం.

### రోబోల గేమ్స్

చైనాలోని బీజింగ్‌లో ప్రపంచంలోనే మొట్టమొదటి హ్యూమనాయిడ్ రోబో గేమ్స్.. శుక్రవారం నుంచి 3 రోజులపాటు జరిగాయి. అమెరికా, జర్మనీ, జపాన్ వంటి 16 దేశాలకు చెందిన హ్యూమనాయిడ్ రోబో క్రీడాకారులు పాల్గొన్నారు.

ఏయే క్రీడలు: ఫుట్‌బాల్, పరుగు పందేలు, మార్షల్ ఆర్ట్స్, డ్యాన్స్, టేబుల్ టెన్నిస్, బాస్కెట్ బాల్, ఔషధాలు వేరు చేయడం, వస్తువులను జాగ్రత్తగా తీసుకోవడం, క్లీనింగ్ సేవలు వగైరా

### ఎన్ని టీములు: 280

మొత్తం ఎన్ని రోబోలు: సుమారు 500కుపైగా

టికెట్ ధర: సుమారు రూ. 1,600 నుంచి రూ. 7,000 వరకు

విశేషాలు: ఒక ఫుట్‌బాల్ మ్యాచ్‌లో నాలుగు రోబోలు ఒకరినొకరు ఢీకొట్టి పడిపోయాయట. లేవలేకపోతుంటే.. వాటిని నిర్వాహకులు లేపుతుంటే చూసిన వాళ్లంతా తెగ నవ్వుకున్నారట. 1500 మీటర్ల పరుగు పందెంలో మరో రోబో పరిగెడుతూ పరిగెడుతూ హఠాత్తుగా పడిపోయిందట. 'చార్జింగ్ అయిపోయిందేమో' అని తెగ జోకులు వేసుకున్నారట. విజేత సుమారు 6.29 నిమిషాల్లోనే గమ్యం చేరుకుందట. ఈ విభాగంలో మనుషుల వరల్డ్ రికార్డు 3.26 నిమిషాలట.

ముక్తాయింపు: ఏతావాతా తేలిందేంటంటే.. ఈ హ్యూమనాయిడ్లు పూర్తిస్థాయిలో తమంతట తాము పనిచేయలేకపోయాయట.



మనుషుల సాయం కావాల్సి వచ్చిందట.

### ఏ పనైనా చేసిపెడతాయ్!

రోబోలు బాబూ.. రోబోలు.. ఇళ్లు తుడిచి, బట్టలు ఉతికే రోబోలు.. మీ దుకాణంలో నమ్మకంగా, సమర్థంగా పనిచేసే రోబోలు.. ఇలాగే అమ్ముతూ ఉంటారేమో అక్కడ.

ఎక్కడ: బీజింగ్‌లో.. ప్రపంచంలోనే మొట్టమొదటి రోబో షాపింగ్ మాల్ తెరిచారట. అక్కడి హైటెక్ ఈ-టౌన్ డిస్ట్రిక్ట్‌లో ఈ మాల్‌లో 100 రకాల రోబోలు అమ్మకానికి పెట్టారట.

కనీస ధర: సుమారు రూ. 25వేలు. గరిష్టంగా లక్షల నుంచి కోట్ల వరకు ఉందట.

ఆకర్షణ: అల్బర్ట్ ఐన్‌స్టీన్‌ను పోలిన హ్యూమనాయిడ్. దీని ధర 97,000 డాలర్లు... అంటే రూ. 85 లక్షలే.

ఏం చేస్తాయి?: వంట,కాఫీ తయారీ, పెయింటింగ్, ఆటలు వగైరా.

### రోబో గర్భిణి

ఇక భవిష్యత్తులో ఆడవాళ్లే గర్భం దాల్చాలన్న అవసరం ఉండకపోవచ్చు. దానికీ మేమున్నాం అంటూ హ్యూమనాయిడ్ రోబోలు వచ్చేస్తున్నాయి.

ఎవరు?: సింగపూర్‌లోని నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ జాంగ్ కిఫెంగ్ ప్రపంచంలోని మొట్టమొదటి గర్భిణి రోబోను రూపొందించారు.

ఎలా?: మహిళలు ఎలాగైతే 9 నెలలూ గర్భం మోసి బిడ్డలను కంటారో ఈ రోబో కూడా అలాగే చేస్తుంది.

ఏంటిది?: ఇదంతా పూర్తిగా కృత్రిమ గర్భ సాంకేతికత. రోబో కడుపులో దీన్ని ఏర్పాటుచేస్తారు. ఇందులో బిడ్డ ఎదగడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లూ చేశారట. మహిళల్లో ఉమ్మనీరు ఎలా ఉంటుందో.. ఇందులోని అలాంటి ద్రవాన్నీ ఉంచారట. ఈ సాంకేతికత ఇప్పటికే పరిణత దశలో ఉంది. దీన్ని రోబో గర్భంలో ప్రవేశపెట్టడమే మిగిలి ఉందట.

కొత్తదా? అయితే ఇదేమీ కొత్తది కాదని జాంగ్ అంటున్నారట. గతంలో అపరిపక్వ దశలో ఉన్న గొర్రె పిల్లను ఇలాంటి కృత్రిమ గర్భంలోనే పెట్టి, ఒక పిల్లను సృష్టించారట. అది బతికే ఉందనీ.. ఇదీ అలాంటి ప్రక్రియే అంటున్నారాయన.

ఎప్పటికి?: వచ్చే ఏడాదికి సిద్ధమైపోతుందట.

ధర: సుమారు రూ. 12.96 లక్షలు

భవిష్యత్తు: ఇదే నిజమైతే.. ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో ఊహించడం కష్టం. ఎందుకంటే.. మహిళలకు ఇక, గర్భధారణ కష్టమే ఉండదు. ఇక, ఎంతమంది పిల్లలనైనా రోబోలు కనొచ్చు. ఎవరి అండం, వీర్య కణాలతోనైనా రోబోల్లో ప్రవేశపెట్టి పిల్లలను పుట్టించవచ్చు. ఏమో.. ఏం జరుగుతుందో.. వేచి చూడాల్సిందే.

# స్పష్టత దిశగా మంత్రివర్గ ఉపసంఘం

(అమరావతి : కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటుపై మంత్రివర్గ ఉపసంఘం, రెవెన్యూ శాఖలు స్పష్టత నిచ్చాయి. ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో ఉన్న మార్కాపురం, చిత్తూరు జిల్లాలోని మదనపల్లెను కొత్త జిల్లాలుగా ఏర్పాటు చేయాలనే అభిప్రాయానికి వచ్చాయి. జిల్లాలు, డివిజన్ల పునర్వ్యవస్థీకరణపై బుధవారం రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం మరోసారి సమావేశమైంది. ఇప్పటిదాకా వచ్చిన ప్రతిపాదనలు, వాటిలోని సాధ్యాసాధ్యాలు, శాఖాపరమైన సూచనలపై రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సీసీఎల్ఏ(ఇన్‌చార్జి) జి.సాయిప్రసాద్ ప్రజంటేషన్ ఇచ్చారు. దీని ప్రకారం... కొత్తగా రెండు జిల్లాలు, ఏడు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలను పరిశీలించారు. దీని ప్రకారం... పీలేరు, మదనపల్లె రెవెన్యూ డివిజన్లతో 'మదనపల్లె జిల్లా'ను ఏర్పాటు చేసే అవకాశముంది. ఇందులో మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాలు ఉండే అవకాశముంది. మదనపల్లె రాష్ట్రంలోనే అతిపెద్ద డివిజన్. కొత్తగా పీలేరును కూడా డివిజన్‌గా చేయాలన్న ప్రతిపాదన రెవెన్యూశాఖ నుంచే వచ్చింది. పలమనేరు నియోజకవర్గంలోని ఆరు మండలాలు, చిత్తూరు డివిజన్‌లోని కొన్ని మండలాలతో కొత్తగా మదనపల్లె జిల్లా ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఇందులో సదుం, సోమల, చౌడేపల్లె, పుంగనూరు, రొంపిచర్ల, పులిచెర్ల మండలాలు ఉండనున్నాయి. మదనపల్లెలోని 11 మండలాలు ఎలాగూ ఉంటాయి. ఇక రాయచోటి డివిజన్‌లోని 4 మండలాలను (పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభంవారిపల్లె) కొత్త జిల్లాలో కలపాలని ప్రతిపాదించారు. మొత్తంగా ప్రతిపాదిత మదనపల్లె డివిజన్‌లో 28 మండలాలు ఉంటాయి.

'మార్కాపురం జిల్లా' ఇలా...

మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు రెవెన్యూ డివిజన్లతో కొత్తగా 'మార్కాపురం జిల్లా' ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఇందులో... గిద్దలూరు రెవెన్యూ డివిజన్‌ను కొత్తగా ఏర్పాటు చేస్తారు. మార్కాపురం జిల్లాలో 21 మండలాలు ఉండనున్నాయి. ఒకప్పుడు కందుకూరు డివిజన్ ప్రకాశం జిల్లాలో భాగంగా ఉండేది. జగన్ హయాంలో దీనిని నెల్లూరులో కలిపేశారు. ఇప్పుడు... మళ్లీ కందుకూరు డివిజన్‌లోని ఐదు మండలాలను (కందుకూరు, లింగసముద్రం, గుడ్లూరు, ఉలవపాడు, ఓలేటివారిపాలెం)లను ప్రకాశంలో కలపాలని ప్రతిపాదించారు.

కొత్తగా మరో 7 రెవెన్యూ డివిజన్లు

ప్రస్తుతం రాష్ట్రంలో 77 రెవెన్యూ డివిజన్లున్నాయి. కొత్తగా మరో ఆరేడు డివిజన్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు మంత్రివర్గ ఉపసంఘం ముందుకు వచ్చాయి. నక్కపల్లి (పాయకరావుపేట), అద్దంకి, మడకశిర, బనగానపల్లి, పీలేరు, అవనిగడ్డ, గిద్దలూరుతోపాటు మరికొన్ని కొత్త డివిజన్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు వచ్చాయి.

పారిశ్రామిక క్లస్టర్‌లో భాగమైన నక్కపల్లి మండలం ప్రస్తుతం నర్సీపట్నం డివిజన్‌లో ఉంది. అయితే... పాయకరావుపేట కేంద్రంగా నక్కపల్లి డివిజన్‌ను ఏర్పాటు చేస్తారా? లేక ఆ డివిజన్‌కే 'పాయకరావుపేట' పేరు పెడతారా? అనే అంశంపై త్వరలో స్పష్టత వస్తుంది. ఈ డివిజన్‌లో యలమంచిలి, నక్కపల్లి, పాయకరావుపేట, కోటవురట్ల, రాయవరం మండలాలు ఉండాలని ప్రతిపాదించారు. అద్దంకి ప్రస్తుతం బాపట్ల జిల్లాలో ఉంది. దానిని ఐదు మండలాలతో




రెవెన్యూ డివిజన్‌గా మార్చి ప్రకాశం జిల్లాలో కలపాలని మంత్రి గొట్టిపాటి రవి కోరుతున్నారు. రెవెన్యూ శాఖ కూడా ఈ ప్రతిపాదన చేసింది. ఒంగోలు, కనిగిరి డివిజన్‌లలో ఉన్న మర్రిపూడి, పొన్నలూరు, కొండపి, జరుగుమిల్లి, సింగరాయకొండ, టంగుటూరు మండలాలను కందుకూరులో విలీనం చేయాలి. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో పుంగనూరును రెవెన్యూ డివిజన్ చేయాలన్న ప్రతిపాదన పరిశీలనకు వచ్చింది. అయితే, దానికన్నా పెద్దదయిన పీలేరునే రెవెన్యూ డివిజన్ చేయాలని రెవెన్యూ శాఖ తాజాగా ప్రతిపాదించినట్లు తెలిసింది. బనగానపల్లె నియోజకవర్గానికి ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బనగానపల్లెను రెవెన్యూ డివిజన్ చేయాలని ఆయన తొలి నుంచి కోరుతున్నారు. అవనిగడ్డను డివిజన్ చేయాలన్న ప్రతిపాదన కృష్ణా జిల్లా యంత్రాంగం నుంచి వచ్చింది. దీనిపై ఉపసంఘం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

మరి కొన్ని కీలక ప్రతిపాదనలు

శ్రీకాకుళం జిల్లా నందిగామ, టెక్కలి మధ్య దూరం 11.5 కిలోమీటర్లు. కానీ... నందిగాం మండలం 21 కిలోమీటర్ల దూరంలో ఉన్న పలాస డివిజన్‌లో ఉంది. అందువల్ల... నందిగాం మండలాన్ని టెక్కలిలో కలపాలి. అల్లూరి జిల్లాలోని రంపచోడవరం, చింతూరు డివిజన్‌లను తిరిగి తూర్పు గోదావరిలో కలపాలని ప్రతిపాదించారు. పెదబయలు మండలాన్ని విభజించి కొత్తగా గోమంగి మండలాన్ని ఏర్పాటు చేయాలని రెవెన్యూ శాఖ కోరింది. రంపచోడవరం నియోజకవర్గం, దాని పరిధిలోని రంప, చింతూరు డివిజన్‌లను తూర్పు గోదావరిలో కలపాలని ప్రతిపాదించారు. రంపచోడవరంలో 8 మండలాలు, చింతూరులో 4 మండలాలున్నాయి. కోనసీమలోని రాయవరం, కపిలేశ్వరపురం, మండపేట మండలాలను రాజమండ్రి డివిజన్‌లో కలపాలని ప్రతిపాదించారు. రామచంద్రాపురం నియోజకవర్గంలోని కాజులూరును కోనసీమలోని రామచంద్రాపురం డివిజన్‌లో కలపాలని ప్రతిపాదించారు. కాకినాడ డివిజన్‌లో ఉన్న సామర్లకోటను తిరిగి పెద్దాపురం డివిజన్‌లోకి తీసుకురావాలి. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం డివిజన్‌లో ఉన్న గణపవరం మండలాన్ని తిరిగి ఏలూరు జిల్లాలోకి తీసుకురావాలి. ఏలూరు జిల్లాలోని నూజివీడు డివిజన్‌లో ఉన్న నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి మండలాలను ఎన్టీఆర్ జిల్లాలోకి తీసుకురావాలి. అంటే... ఈ డివిజన్ ఎన్టీఆర్ జిల్లాలో భాగమవుతుంది. ప్రస్తుతం నూజివీడు డివిజన్‌లో ఉన్న చింతలపూడి, లింగపాలెం మండలాలను జంగారెడ్డిగూడెం డివిజన్‌లో కలపాలి. ఏలూరు డివిజన్‌లో ఉన్న కైకలూరు నియోజకవర్గంలోని మండవల్లి, కైకలూరు, కలిదిండి, ముదినేపల్లి మండలాలను కృష్ణా జిల్లాలోకి తీసుకురావాలి. గన్నవరం నియోజకవర్గంలోని బాపులపాడు, గన్నవరం, ఉంగుటూరులను ఎన్టీఆర్ జిల్లాలో కలపాలి. పరిపాలనా సౌలభ్యం కోసం ఈ ప్రతిపాదన చేశారు. కొత్తగా గిద్దలూరు డివిజన్‌ను ప్రతిపాదించారు. ఇందులో గిద్దలూరుతోపాటు బేస్తవారిపేట, రాచర్ల, కొమరవోలు, కుంభం, అర్ధవీడు మండలాలున్నాయి. గూడూరు డివిజన్‌లోని ఐదు మండలాలు (గూడూరు, చిల్లకూరు, కోట, వాకాడు, చిత్తమూరు) తిరుపతి జిల్లాలో ఉన్నాయి. వాటిని తిరిగి నెల్లూరు జిల్లాలోకి తీసుకురావాలని ప్రతిపాదన. కందుకూరు డివిజన్‌లోని 2 మండలాలు, ఆత్మకూరు డివిజన్‌లోని మరో 2 మండలాలను కావలిలో కలపాలి. అవన్నీ ఉదయగిరి నియోజకవర్గం పరిధిలోనివే. బాపట్ల రెవెన్యూ డివిజన్‌లోని మూడు మండలాలను (పరుచూరు, మార్టూరు, యద్దనపూడి ) చీరాల డివిజన్‌లో కలపాలి. ఇవన్నీ పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని మండలాలు. చిత్తూరు జిల్లా నగరి డివిజన్‌లోని మూడు మండలాలు(నింద్ర, విజయపురం, నగరి) తిరుపతి జిల్లాలో కలపాలి. మిగిలిన కార్వేటినగరం, పాలసముద్రం మండలాలను చిత్తూరు డివిజన్‌లో విలీనం చేయాలి. పలమనేరు డివిజన్‌లోని బంగారుపాలెం మండలాన్ని చిత్తూరు డివిజన్‌లో విలీనం చేయాలి. తిరుపతి డివిజన్‌లో ఉన్న వడమాలపేట, పుత్తూరులను నగరి డివిజన్‌లో కలపాలి. గూడూరు డివిజన్‌లోని వెంకటగిరి, బాలయ్యపల్లె, డక్కిలి మండలాలను శ్రీకాళహస్తిలో విలీనం చేయాలి. పెనుకొండ డివిజన్‌లో ఉన్న ఐదు మండలాలతో మడకశిర డివిజన్ ఏర్పాటు చేయాలి. ఇందులో మడకశిర, గుడిబండ, రొళ్ల, అమరాపురం, అగలి ఉన్నాయి. కర్నూలు జిల్లా పరిధిలోని ఆదోని మండలాన్ని విభజించి పెద్దహరివానం అనే కొత్త మండలం ఏర్పాటు చేయాలి.

మార్పులు పరిమితంగానే

చాలా పరిమితంగా జిల్లా, డివిజన్, మండలాల పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. ఇప్పటికే ఏపీకి అఖిల భారత సర్వీసు అధికారుల కొరత తీవ్రంగా ఉందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలని భావిస్తోంది. కొత్తగా రెండు జిల్లాలకే పరిమితం కావాలని, డివిజన్ల విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని మంత్రులు నిర్ణయించారు. జగన్ సర్కారు చేసిన తప్పిదాలకు పరిష్కారం చూపుతూనే, కొన్ని ప్రాంతాల ప్రజల చిరకాల డిమాండ్లను నెరవేర్చే దిశగా ప్రతిపాదనలు ఉండాలని మంత్రులు స్పష్టం చేసినట్లు తెలిసింది.

మరోసారి చర్చిస్తాం: మంత్రి అనగాని

ఉపసంఘం ముందుకు రెవెన్యూశాఖ తీసుకొచ్చిన అనేక ప్రతిపాదనలపై కీలక చర్చ జరిగింది. అయితే, డివిజన్లపై మరింత స్పష్టత తీసుకురావాలని మంత్రులు సూచించారు. ఈ నేపథ్యంలో మరోసారి సమావేశం కావాలని నిర్ణయించినట్లు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ విలేకరులతో చెప్పారు. వనరులను దృష్టిలోపెట్టుకొని, పరిమితంగానే పునర్వ్యవస్థీకరణ ఉంటుందని స్పష్టం చేశారు.

# పాపికొండల్లో వైల్డ్ డాగ్స్

బుట్టాయగూడెం: అరుదైన జంతు జాలానికి నిలయమైన పాపికొండల అభయారణ్యంలో క్రూర జంతువులైన అడవి కుక్కలు (వైల్డ్ డాగ్స్) గుంపులుగా సంచరిస్తున్నాయి. ఇవి అటవీ ప్రాంతంలోని అనేక జంతువులను వేటాడుతుంటాయి. పులిని సైతం అడవి కుక్కలు భయపెట్టగలవని చెబుతుంటారు. అడవి కుక్కలు సంచరించే ప్రదేశాల్లో పులులు కూడా సంచరించవని.. వాటి ఉనికిని కనిపెట్టి తప్పించుకుని తిరుగుతాయని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. పరిమాణంలో ఊరకుక్కల కంటే కొంచెం పెద్దవిగా ఉండే వైల్డ్‌డాగ్స్ వాటి కంటే బరువు, శక్తి కలిగిన పెద్ద పులులను సైతం సమూహ శక్తితో తరిమికొట్టగలవు. అడవిలో సంచరించే అడవి పందిని ఈ వైల్డ్‌డాగ్స్ చిటికెలో వేటాడి ఆహారంగా మార్చుకుంటాయి. వాటి బరువుతో పోల్చుకుంటే ఎన్నో రెట్లు పెద్దవైన కణితి(సాంబార్ డీర్), మనిమేగం లాంటి పెద్ద జింక జాతి జంతువులను కూడా ఈ అడవి కుక్కల సమూహం వెంటాడి వేటాడతాయి. ఈ వైల్డ్‌డాగ్ గుంపులు ఒకే ప్రదేశంలో స్థిరంగా ఉండకుండా నిరంతరం వేర్వేరు ప్రాంతాలకు తిరుగుతూనే ఉంటాయి. ఇవి ఊర కుక్కల కంటే కాస్త పెద్దవిగా ఉంటాయి. వీటి తోకకు వెంట్రుకలు కుచ్చుగా ఉంటాయి. ఇవి యూరప్ దేశాల్లో నల్ల మచ్చలతో కనిపిస్తాయి.

### అభయారణ్యాల్లో అధికంగా సంచారం

అభయారణ్యాలుగా ఉన్న పాపికొండలు, నాగార్జున సాగర్, శ్రీశైలం అభయారణ్యం, గుండ్ల బ్రహ్మేశ్వరం అభయారణ్యంలో అడవి కుక్కల సంచారం ఎక్కువగా ఉందని వైల్డ్‌లైఫ్ అధికారులు



చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో కూడా అడవి కుక్కల సంచారం అధికంగా ఉన్నట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. పాపికొండల అభయారణ్యంలో సుమారు 200 కుక్కలకు పైగా గుంపులుగా సంచరిస్తున్నట్లు గుర్తించామని ప్రస్తుతం వాటి జాడ అల్లూరి సీతారామరాజు అటవీ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో గోదావరి పరీవాహక ప్రాంతాల్లో గ్రామాలు ఖాళీ అవుతున్న నేపద్యంలో ఇవి స్వేచ్ఛగా సంచరించడానికి మరింత అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

### సమతుల్యతకు ప్రధాన భూమిక

వైల్డ్ డాగ్స్ జీవావరణ సమతుల్యతలో ప్రధాన భూమిక పోషిస్తుంటాయి. మాంసాహార జంతువులైన చిరుత పులి, పెద్దపులి, అడవి కుక్కల సంఖ్య తగ్గిపోతే వాటి ఆహార జంతువులైన వివిధ జంతువులు, జింకల సంఖ్య అమాంతంగా పెరిగి అడవిలోని వృక్షాలు తగ్గిపోతాయి. రైతులకు ఇబ్బంది కలిగించే అడవి పందులు, జింకల సంఖ్య పెరుగుదల ప్రమాదకరంగా మారకుండా నియంత్రణలో ఈ అడవి కుక్కలు ప్రధాన భూమిక పోషిస్తాయని అధికారులు అంటున్నారు.

# నీలి చీరలో మృణాల్ అందాల మాయ



'సీతారామం' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో 'సీత'గా సుస్థిర స్థానం సంపాదించుకుంది మృణాల్ ఠాగూర్.

తొలి సినిమాతోనే అద్భుతమైన నటన, సంప్రదాయమైన అందంతో అందరినీ ఆకట్టుకుని, టాలీవుడ్?లో గోల్డెన్ లెగ్?గా మారిపోయింది. అప్పటి నుంచి తెలుగులో వరుస అవకాశాలు అందుకుంటూ కెరీర్?లో దూసుకు పోతోంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్?గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా దీపావళి గ్లోతో మెరిసిపోతున్న ఫొటోలను షేర్ చేసింది. రాయల్ బ్లూ కలర్ శారీలో, దానికి మ్యాచింగ్?గా డిజైనర్ బ్లౌజ్ ధరించి ఎంతో హుందాగా, అందంగా కనిపిస్తోంది. "దివాలీ గ్లామ్ మోడ్ యాక్టివేటెడ్" అనే క్యాప్షన్?తో పండగ శోభను ముందే తీసుకొచ్చింది.

ఆమె లుక్?కి, స్టైల్?కి ఫ్యాన్స్ ముగ్ధులవుతున్నారు. మృణాల్ ఠాగూర్ కెరీర్ హిందీలో మొదట టెలివిజన్ సీరియల్స్?తో ప్రారంభమైంది. 'కుంకుమ్ భాగ్య' వంటి పాపులర్ సీరియల్స్?తో హిందీ ప్రేక్షకులకు దగ్గరైంది.

ఆ తర్వాత మరాఠీ, హిందీ సినిమాల్లో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అయితే, 'సీతారామం' ఆమె కెరీర్?ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఆ తర్వాత వచ్చిన 'హాయ్ నాన్న'తో మరో క్లాసిక్ హిట్?ను తన ఖాతాలో వేసుకుంది.

**ప్రస్తుతం మృణాల్ చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది.**

హిందీలో 'పూజా మేరీ జాన్', 'సన్ ఆఫ్ సర్దార్ 2' వంటి చిత్రాలతో పాటు, టాలీవుడ్?లోనూ క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తోంది. విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ నటిగా తనను తాను నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తోంది.

ఒకవైపు గ్లామరస్ పాత్రలతో, మరోవైపు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో మృణాల్ ఠాగూర్ తనకంటూ ఓ ప్రత్యేకమైన ఇమేజ్?ను క్రియేట్ చేసుకుంటోంది.

ఆమె అందం, అభినయం, సినిమా సెలక్షన్ చూస్తుంటే ఇండస్ట్రీలో లాంగ్? ఇన్నింగ్స్ ఆడటం ఖాయమనిపిస్తోంది.



# మత్తెక్కించే కళ్ళతో ఆకట్టుకుంటున్న ఐశ్వర్య మీనన్!



ఐశ్వర్య మీనన్..ఈ పేరు పెద్దగా తెలుగు వారికి తెలియకపోవచ్చు. ఎందుకంటే టాలీవుడ్ లో పేరున్న సినిమాలేవి ఈ హీరోయిన్ కి ఇంకా పడలేదు. టాలీవుడ్ లో గుర్తింపు కోసం పాకులాడుతూనే ఉంది. అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మ తాజాగా సోషల్ మీడియా ఖాతాలో పెట్టిన హాట్ ఫోటోలు కుర్రకారుకు మత్తెక్కిస్తున్నాయి. తాజాగా ఐశ్వర్య మీనన్ అద్దం ముందు నిల్చొని ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. ప్రస్తుతం ఐశ్వర్య మీనన్ తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన ఫోటోలు కుర్రకారుని మెస్మరైజ్ చేస్తున్నాయి. ఈ ఫోటోలలో అద్దం ముందు నిల్చున్న ఐశ్వర్య మీనన్ హాట్ ఫోజులు పెట్టి నడుము అందాలను హైలెట్ చేసింది.. పైన చిన్న టాప్ కింద జీన్స్ ప్యాంట్ తో ఫోటోలకు ఫోజులిచ్చిన ఐశ్వర్య మీనన్ అందాలకు చాలామంది నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఈ హీరోయిన్ హాట్ ఫోజులకు హాట్ హాట్ కామెంట్స్ కూడా పెడుతున్నారు. అలా సింపుల్ డ్రెస్ లో హెయిర్ లీవ్ చేసి సాదాసీదా లుక్ తోనే ఐశ్వర్య మీనన్ తన చూపులతో మత్తెక్కిస్తుంది. కిల్లింగ్ లుక్స్ తో ఈ హీరోయిన్ ఉన్న ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. అలాగే మిర్రర్ ఒక గొప్ప మిత్రుడు అలాగే విమర్శకుడు అన్నట్లుగా ఓ క్యాప్షన్ కూడా రాసుకొచ్చింది. ప్రస్తుతం ఐశ్వర్య మీనన్ ఫోటోలు నెట్టింట్లో వైరల్ గా మారడంతో ఈ ఫోటోస్ చూసిన నెటిజన్లు ఫైర్ ఎమోజీలను షేర్ చేస్తూ చాలా అందంగా ఉన్నావు అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఐశ్వర్య మీనన్ ఫోటోల గురించి పక్కన పెడితే..ఆమె తమిళ ఇండస్ట్రీ ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. అలా కాదలిల్ సోదుప్పువదు ఎప్పడి అనే సినిమాతో తమిళ్ ఇండస్ట్రీ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత తెలుగులో లవ్ ఫెయిల్యూర్ అనే సినిమా చేసినప్పటికీ ఈ మూవీ ఐశ్వర్య మీనన్ కి అంత గుర్తింపు తెచ్చిపెట్టలేదు. దాంతో తెలుగులో ఆఫర్స్ రాకపోవడంతో మళ్లీ తమిళ, కన్నడ,మలయాళ భాషల్లో వరుస సినిమాలు చేసింది. అలా చివరికి తెలుగులో మళ్లీ రవితేజ హీరోగా నటించిన ఖిలాడి మూవీ లో ఆఫర్ వచ్చింది. ఈ సినిమా తర్వాత నిఖిల్ హీరోగా చేసిన స్పై, ఆర్ఎక్స్ 100 ఫేమ్ కార్తికేయ హీరోగా చేసిన భజే వాయువేగం సినిమాలో నటించింది. కానీ ఐశ్వర్య మీనన్ ఇన్ని సినిమాలు చేసినా ఇప్పటివరకు అయితే హీరోయిన్ గా అంత గుర్తింపు అయితే రాలేదు. మరి ముందు ముందు ఈ హీరోయిన్ ఎంచుకునే సినిమాలైనా ఈమెకు పేరు తెచ్చి పెడతాయో లేదో చూడాలి. ఐశ్వర్య మీనన్ కేవలం సినిమాలు మాత్రమే కాకుండా సీరియల్స్, పలు వెబ్ సిరీస్ లలో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. ఇక ఈ హీరోయిన్ అప్ కమింగ్ సినిమాల విషయానికి వస్తే.. మలయాళం లో భజూకా అనే సినిమా తప్ప ఈ హీరోయిన్ చేతిలో వేరే సినిమాలు లేవని తెలుస్తోంది.అలా సినిమాల్లో ఆఫర్స్ కోసం సోషల్ మీడియాలో తన హాట్ ఫోటోలతో పిచ్చెక్కిస్తోంది.

## బర్త్ డే స్పెషల్.. ఆకట్టుకుంటున్న ప్రియా ప్రకాష్ వారియర్!







ప్రియా ప్రకాష్ వారియర్.. కన్నుగీటుతూ ఒక్క వీడియోతో దేశవ్యాప్తంగా భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. తన నటనతో.. అందంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈమె.. అతి తక్కువ సమయంలోనే భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ ప్రేక్షకులను అలరించే ఈమె.. అటు గ్లామర్ షో చేస్తూ యువతకు నిద్ర లేకుండా చేస్తున్న విషయం తెలిసిందే. ఇకపోతే నిన్న ప్రియా ప్రకాష్ వారియర్ పుట్టినరోజు.. ఈ సందర్భంగా ఆమె మిత్రుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలను చాలా ఘనంగా జరుపుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పింక్ కలర్ ఫ్రాక్ లో అందాలు ఆరబోస్తూ చాలా గ్రాండ్ గా పుట్టినరోజు వేడుకలను జరుపుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోతో పాటు ఫోటోలను కూడా ఇంస్టాగ్రామ్ వేదికగా తాజాగా పంచుకోవడంతో ఈ విషయం తెలిసి అభి మానులు, నెటిజన్లు ప్రియా ప్రకాష్ వారియర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం ప్రియా ప్రకాష్ వారియర్ కు సంబంధించిన ఈ పుట్టినరోజు వేడుకలకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ప్రియా ప్రకాష్ వారియర్ 'ఒరు ఆదర్ లవ్' సినిమాలో కన్ను గీటు వీడియోతో కొన్ని సెకన్ల వ్యవధిలోనే నెట్టింట సంచలనం సృష్టించింది. ఒక్క రాత్రిలోనే సెలబ్రిటీ హోదాను దక్కించుకున్న ఈమె అప్పట్లో వైరల్ అవ్వడమే కాకుండా కుర్రకారుకు ఫేవరెట్ హీరోయిన్గా కూడా మారిపోయింది. ఈ వీడియోతో ఈమెకు టాలీవుడ్ మొదలుకొని బాలీవుడ్ వరకు వరుసగా అవకాశాలు తలుపు తట్టాయి.. అయితే ఈమె మాత్రం ఏది పడితే అది చేయకుండా ఆచితూచి అడుగులు వేస్తూ కథలను ఎంపిక చేసుకుంటోంది. తొలిసారి నితిన్ హీరోగా వచ్చిన చెక్ అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ సినిమా తర్వాత మళ్లీ మలయాళంలో బిజీగా మారిపోయింది. తెలుగులో చాలాకాలం తర్వాత మెగా మల్టీస్టారర్ మూవీ 'బ్రో' సినిమాలో నటించినది. అయితే ఈ సినిమా కూడా డిజాస్టర్ గా నిలిచింది. ఇటీవల గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రంలో నటించింది. ఇందులో అజిత్ కుమార్ కూడా నటించారు. ఈ సినిమాలో కీలక పాత్ర పోషించిన ఈ ముద్దుగుమ్మ పరవాలేదు అనిపించుకుంది. అలాగే బాలీవుడ్లో త్రీ మంకీస్, లవ్ హ్యాకర్ వంటి చిత్రాలలో నటించిన ఈమె కన్నడ చిత్రం విష్ణు ప్రియ వంటి ప్రాజెక్టులో కూడా ప్రస్తుతం బిజీగా ఉంది. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అటు క్రేజీ ఫోటోషూట్స్ తో ఇటు డాన్స్ వీడియోలతో ఆకట్టుకునే ఈమె.. ఇటీవల ప్రదీప్ రంగనాథన్ నటించిన డ్యూడ్ సినిమాలో పాట పాడి తన గాత్రంతో అందరి దృష్టిని ఆకట్టుకుంది.

# రకుల్ రెడ్ హాట్ శారీ లుక్ వైరల్



: తనకంటే వయసులో చాలా సీనియర్ అయిన అజయ్ దేవగన్ సరసన నటిస్తోంది రకుల్ ప్రీత్ సింగ్. దేదే ప్యార్ దే సీక్వెల్ (దే దే ప్యార్ దే 2) ఇటీవల నిరంతరం చర్చల్లోకి వస్తోంది.

ఈ చిత్రంలోని మొదటి పాట జూమ్ పరాబి తాజాగా విడుదలైంది. ఇందులో అజయ్ దేవగన్, రకుల్ ప్రీత్ సింగ్, యో యో హనీ సింగ్ నటించారు. ఇది రొటీన్ సాంగ్.. కానీ దీనిలో హుక్ స్టెప్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ ట్రాక్ లో కవ్వాలి వైబ్స్ ఆకర్షించాయి. ఇక పాటలో నర్తించిన స్టార్లు పాదాలతో వైన్ గ్లాస్ ని ఒలికిపోకుండా కదిలించే సీన్ ఆకట్టుకుంది.

విడుదలకు ముందే అభిమానులు ఇలాంటి వాటిని ఆసక్తిగా చూస్తున్నారు. అయితే ఈ పాటలో రకల్, దేవగన్ ల హుక్ స్టెప్ లను మించి రకుల్ గ్లామర్ ఎలివేషన్ కేంద్రక ఆకర్షణగా మారింది.

ఎరుపు రంగు కోక రవికెలో రకుల్ ఎంతో అందంగా కవ్విస్తోంది. నాభి అందాలను, మెడ సొగసును ఆవిష్కరిస్తూ రకుల్ క్లాసీ స్టెప్పులతో అదరగొట్టేసింది. ప్రస్తుతం రకుల్ యూనిక్ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో సునామీలా దూసుకుపోతోంది. రకుల్ స్వతహాగా ఫిట్‌నెస్ ఫ్రీక్ గనుక, టోన్డ్ అందాలు గుబులు పుట్టిస్తున్నాయి.

జూమ్ షరాబి పాటను టి-సిరీస్ - లవ్ ఫిల్మ్స్ సంయుక్తంగా విడుదల చేశాయి. కొందరు మధ్య వయస్కులు నైట్ క్లబ్ లో చేరాక అక్కడ ఎలాంటి రచ్చ చేసారన్నదే ఈ పాట థీమ్.

అశ్విందర్ సింగ్- అజీజ్ నజాన్ రూపొందించిన %-%ఝూమ్ బరాబర్ ఝూమ్ షరాబి%-% అనే కవ్వాలి పాటలో హనీ సింగ్ ప్రదర్శన మరో ఆకర్షణ. %-%దే దే ప్యార్ దే 2%-% నవంబర్ 14న థియేటర్లలో విడుదల కానుంది.

# కొండ చిలువను ఆభరణంలా ధరించి పీసీ గట్స్





: ప్రియాంక చోప్రా సాహసం చూస్తుంటే కచ్చితంగా %-%డేరింగ్ క్వీన్%-% అని పొగిడేయకుండా ఉండలేరు. అంత పెద్ద కొండ చిలువను మెడలో ఆభరణంలా ధరించి హాయిగా నవ్వులు చిందిస్తూ కనిపించింది. అత్యంత భారీగా చూస్తుంటేనే భయపెడుతోంది ఆ కొండచిలువ. కానీ ప్రియాంక చోప్రా తన పెంపుడు పెట్ పైథాన్ తో వ్యవహరించినట్టు, సరదాగా దానితో ఆటలాడుకుంటోంది. నిక్ జోనాస్ కి పరిచయం చేస్తూ అతడిని కూడా ఆట పట్టించేస్తోంది. అంత పెద్ద మొగోడు నిక్ ఈ భారీ సరీసృపాన్ని చూసి భయపడిపోతున్నాడు. ఇక పబ్లిక్ లో ఈ భార్యా భర్తలిద్దరూ ఓ చోట చేరితే ఉండే రచ్చ అంతా ఇంతా కాదని మరోసారి నిరూపణ అయింది. ఆ ఇద్దరి మధ్యా ఫన్, హాస్యం, కెమిస్ట్రీ ఎప్పటిలానే అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రియాంక చోప్రా కొండ చిలువలతో ఆడుకోవడం ఇదే మొదటిసారి కాదు.. వాటితో తన చెలిమికి సంబంధించిన కొన్ని ఫోటోలను ఇన్ స్టాలో షేర్ చేసింది. అలాగే భారీ కొండ చిలువను మెడలో వేసుకుని చిద్విలాసంగా నవ్వులు చిందిస్తున్న వీడియోను కూడా షేర్ చేసింది. తన భర్త, గాయకుడు నిక్ జోనాస్ - కొత్త ఆభరణాలను ప్రేమిస్తున్నాను బేబ్! - అని వ్యాఖ్యానించగా, దానికి ప్రియాంక - ధన్యవాదాలు.. ఇది సర్పెంటైన్ - అని సమాధానం ఇచ్చారు. భార్యా భర్తల మధ్య ఛమత్కారం, సరసం కూడా ఆకట్టు కుంటున్నాయి.

ఇలా మెడలో కొండ చిలువను ధరించడం ఇప్పుడే మొదటిసారి కాదు. పీసీ గతంలోను ఇలాంటి సాహసాలతో అలరించింది. అందుకు సంబందించిన త్రోబ్యాక్ స్నాప్‌షాట్‌లను కూడా చూపించింది. ఓ సందర్భంలో మెడలో పసుపు రంగు కొండ చిలువను ధరించిన ఫోటోగ్రాఫ్, అలాగే నల్లటి భారీ పామును పట్టుకున్న ఫోటోగ్రాఫ్ కూడా ఈ ఆల్బమ్ లో కనిపించాయి. పీసీ చాలా ధైర్యంగా నాగుపామును కూడా పట్టుకుని కనిపించింది.

ఇలా పాములతో పీసీ సావాసం చేస్తూ, ధైర్యాన్ని ప్రదర్శిస్తున్న తీరుకు నెటిజనుల నుంచి ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రియాంక చోప్రా ప్రస్తుతం మహేష్ సరసన భారీ యాక్షన్-అడ్వెంచర్ లో నటిస్తోంది. ఇండియానా జోన్స్ ఫ్రాంచైజీ తరహాలో నవ్య పంథా కథనంతో ఫారెస్ట్ అడ్వెంచర్ ఆకట్టుకుంటుందని దర్శకుడు రాజమౌళి చెబుతున్నారు. ఈ చిత్రం 2027 లో విడుదల కానుంది. - జడ్జిమెంట్ డే - అనే కామెడీ చిత్రంలోను పీసీ నటిస్తోంది. ఇందులో జాక్ ఎఫ్రాన్, విల్ ఫెర్రెల్ ,రెజీనా హాల్ నటీనటులు. - ది బ్లఫ్ - అనే యాక్షన్ చిత్రంలో 19వ శతాబ్దపు మాజీ పైరేట్ గాను నటిస్తోంది.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\